కీర్తనలు

# సాయి ప్రసాదం పాటలు - భజనలు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని తెలుగు భక్తి వెబ్ సైట్ నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ ఫౌండేషన్ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) తెలుగు భక్తి వారి వెబ్ సైట్: www.telugubhakti.com
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో తెలుగు భక్తి వారి సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Helpline/WhatsApp: 9042020123


" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## తెలుగు భక్తి వారి వెబ్ సైట్:

## http://www.telugubhakti.com/



# అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖



మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# శ్రీ సాయి ప్రసాదం

## పాటలు - భజనలు

# 136. ద్వారకమెట్టు

ద్వారక మెట్టును మ్రొక్కి
కోరండి శ్రీసాయిని,
కోరిన కోర్కెలు తీర్చె
కరుణాకరుడే మా సాయి ॥ ద్వారక ॥

ఇది కైలాసం, ఇది వైకుంఠం
ఇదియే 'శ్రీనివాసము'
ఇది మా భాగ్యం, ఇది సౌభాగ్యం
అభాగ్యులకిదియే ఆశ్రమం ॥ ద్వారక ॥

ఇదియే ప్రయాగ, ఇది పరమయోగ
ఇదియే త్రిమూర్తి స్థానము
ఇది మా యోగం, ఇది మా గమ్యం
అందరికిదియే ఆధారం ॥ ద్వారక ॥

ఇది గురుద్వారము, ఇదియే మసీదు
ఇదియే దేవాలయం
ఇది మా స్వర్గం - ఇది మా సర్వం
సర్వజనులకిది ద్వారకమాయి





# 137. రంగసాయి (గురు ప్రేమ)

చవిచూపినావు గురుప్రేమ మాకు
అందించినావు సరిక్రొత్త జీవితం ॥ 2 ॥
సాయి ప్రేమానంద సహజయోగిరాజ ॥ 2 ॥
శ్రీరంగసాయి నీకు జోహారు - జోహారు ॥ చవి ॥

సాయి బాటలో నీవు నడిచినావు
నడిపించినావు మము నీ అడుగుజాడలో
భక్తి శిఖరమును నీవు చూపించినావు ॥ 2 ॥
శిఖరాగ్ర దర్శనము కలిగించినావు

సాయి ప్రేమానంద సహజయోగి రాజ
శ్రీరంగసాయి నీకు జోహారు - జోహారు ॥ చవి ॥

సాయి నామమే నీకు అన్నపానీయములయ్యె
పంచినావు మాకు సాయిప్రేమను నీవు
సస్యశ్యామలమైన భక్తి పంటనుయిచ్చి ॥ 2 ॥
ప్రేమ ఫలములను నీవు పండించినావు

సాయి ప్రేమానంద సహజయోగి రాజ
శ్రీరంగసాయి నీకు జోహారు - జోహారు ॥ చవి ॥

సాయి పాదములపైన పద్మమైనావా
సాయి హృదయము పైన దండవైనావా
శ్రీసాయి ముద్దుబిడ్డగ వెలిగినావయ్య ॥ 2 ॥
కురిపించినావు నీవు సాయి దీవెనలు మాకు

సాయి ప్రేమానంద సహజయోగి రాజ
శ్రీరంగసాయి నీకు జోహారు - జోహారు ॥ చవి ॥

## 138. మా ఇలవేలుపు

నీవులేని చోటేదయ్యా ఓ సాయి
ఎందున నిను వెతికెదనయ్యా
అణువణువు నిండిన పరమాత్మసాయి
మా ఇలవేలుపు నీవయ్యా ॥ 2 ॥

ఏ చోటనైన కనిపించేవు నీవు
అను నిత్యము మమ్ము కాపాడేది నీవు ॥ 2 ॥
మా పాలిట ఇలదైవం, నీవే కద సాయి
మా యింటి దీపం నీవే కద సాయి ॥ నీవు లేని ॥

ఏనాటి ఫలమో నీ పూజాఫలము
ఏ జన్మ ఋణమో నీ సేవాభాగ్యము ॥ 2 ॥
ఈనాడు మా యింట కొలువైన దేవా
మా యింట మహలక్ష్మి నీవే కద సాయి ॥ నీవులేని ॥





## 139. శిరిడీ సాయీశ!

మా బాధలు మారిచామయ్యా
నీ నామమే తలిచామయ్యా
శిరిడీ సాయీశా
మము కాపాడే ఓ దేవ ॥ మా బాధలు ॥

మమ్ము మురిపించే మహాదేవా
మైమరిచాము మా దారి
నీ తోడును కోరాము
మా చేరువ నుండయ్యా
ఓ షిరిడీ సాయీశ
మము కాపాడే ఓ దేవా ॥ మా బాధలు ॥

చిత్రి విచిత్రాలెన్నో చూపావు
ఊహకందని ఋజువులు చూపావు
నీ లీలలు ఎన్నెన్నో
మాకంతుపట్టనివయ్యా
ఓ షిరిడీ సాయీశ
మము కాపాడే ఓ దేవా ॥ మా బాధలు ॥

మాము పిలువయ్యా సాయి షిరిడికి
పలుకయ్యా మాతో ఓ సాయి
నీ సేవకై మా జీవనం
నీ విచ్చినదే యీ జీవితం
ఓ షిరిడీ సాయీశ
మము కాపాడే ఓ దేవా ॥ మా బాధలు ॥

# 140. సాయి పాదం

ఏది ఏది నీదు పాదం తనివితీరా తాకని
నీ పాదపూజ నోచుకునే భాగ్యము కలుగనీ
సాయినాథ, సాయినాథ,
సాయినాథ, సాయినాథ
సాయినాథ, సాయినాథ
సాయిదేవ, సాయిదేవ, సాయిదేవ, సాయిదేవ

రాతిని నాతిగా మార్చిన రామ పాదం నీదు పాదం
బ్రహ్మకడిగిన పాదమిదియే
నీదు పాదం దివ్య పాదం

సాయినాథ, సాయినాథ
సాయినాథ, సాయినాథ
సాయిదేవ సాయిదేవ, సాయిదేవ, సాయిదేవ ॥ ఏది ఏది ॥

గంగ యమునలు ప్రవహించే పాదం
నీదు పాదం దివ్య పాదం
నీదు పాదం తాకగానే.
పుణ్య తీర్థ స్నాన ఫలము

సాయినాథ, సాయినాథ
సాయినాథ, సాయినాథ
సాయిదేవ, సాయిదేవ, సాయిదేవ సాయిదేవ ॥ ఏది ఏది ॥

వేడు వేడు సాయి సాయి
శరణు వేడు సాయి పాదం
మోక్షానికిదియే సూక్ష్మమార్గం
సాయిపాదం దివ్యపాదం

సాయినాథ, సాయినాథ
సాయినాథ, సాయినాథ
సాయిదేవ, సాయిదేవ, సాయిదేవ సాయిదేవ ॥ ఏది ఏది ॥





# 141. అందరిలో సాయిమయం

సర్వం సాయిమయం
సద్గురు సాయిమయం
సకలం సాయిమయం
సచ్చితానంద సాయిమయం ॥ సర్వం ॥

అంతా సాయిమయం
అనంతం సాయిమయం
అడుగడుగున సాయిమయం
అందరిలో సాయిమయం ॥ అంతా ॥

మాయే సాయిమయం
జగమంతా సాయిమయం
మానవత్వమే సాయిమయం
దైవమే సాయిమయం ॥ మాయే ॥

నాదం సాయిమయం
ప్రణవనాదం సాయిమయం
వేదం సాయిమయం
వేదాంతం సాయిమయం ॥ నాదం ॥

ఆత్మ సాయిమయం
జీవాత్మసాయిమయం
పరమాత్మ సాయిమయం
పరబ్రహ్మం సాయిమయం ॥ ఆత్మే ॥

# 142. లెంటి తోట

బ్రహ్మానందం - పరమానందం
ఆనందం నీ బృందావనం ॥ 2 ॥
నందగోపాలుని బృందావనమే
సాయిదేవుని బృందావనం ॥ 2 ॥
॥ బ్రహ్మ ॥

పచ్చికుండలో నీళ్ళను మోసి
మొక్కను నాటే శ్రీసాయి ఇక్కడే ॥ 2 ॥
కళ కళలాడే పూదోటై
తోటమారె కదా లెంటితోటగా ॥ 2 ॥ ॥ బ్రహ్మ ॥

కనివిని ఎఱుగని ఫలములతోన
కంటికి ఇంపైన పూలతోన ॥ 2 ॥
తళ తళ మెరిసెను లెంటితోట
తోట మారె కదా బృందావనముగా ॥ 2 ॥ ॥ బ్రహ్మ ॥

వీచెగాలి పూచె పూవు
సాయిదేవుని దయతో ఇక్కడ ॥ 2 ॥
చక చక నడిచెను సాయి ఇక్కడే
తోటమారెను స్వర్గసీమగా ॥ బ్రహ్మ ॥





# 143. సంతృప్తి

ఎప్పుడెప్పుడు నీ దయ నా కెప్పుడు
కనులతో నిను నే చూసేదెప్పుడు
కనులు కాయలు కాసెను సాయి
కదలి రావా షిరిడీసాయి ॥ ఎప్పుడెప్పుడు ॥

అక్కడ ఇక్కడ ఎక్కడని
నిను వెతికెదనయ్య, ఓ స్వామి
అంతార్యామి - సర్వాంతర్యామి
కనిపించవయ్య షిరిడి సాయి ॥ ఎప్పుడెప్పుడు ॥

అందని ఇందని ఎందని
నీవు దాగి ఉన్నావయ్య ఓ స్వామి
అందరివాడివి - అందని వాడివి
కరుణించవయ్య షిరిడి సాయి ॥ ఎప్పుడెప్పుడు ॥

ఎప్పుడు ఎక్కడ ఇంకెపుడయ్య
కటాక్షించెదవు ఓ స్వామి
సద్గురునాథ - శ్రీసాయినాథ
వేచివున్నానయ్య షిరిడి సాయి ॥ ఎప్పుడెప్పుడు ॥

ఎప్పటికప్పుడు నిను నే తలచి
నీ మూర్తిని మదిలో చిత్రించి
తలచెదనయ్య - తరియించెదనయ్య
సంతృప్తి పొందెద షిరిడి సాయి ॥ ఎప్పుడెప్పుడు ॥

# 144. సుప్రభాతం

సుప్రభాతము సాయి
శుభోదయము సాయి
నవభక్తి పూలహారముతో నీకు

వందనము వందనము ఓ వాసుదేవా !
భక్తిశ్రద్ధతో నీకు పాదాభివందనము
తెలతెలవారే సాయి
చిమ్మచీకటిపోయి
నీ పూజకు వేళాయే ఓ షిరిడి సాయి

అలసినావా నీవు శేజ్‌హారతితోన
మేలుకొనవా దేవా ఓ షిరిడి సాయి

కాకడారతితోన స్వాగతము దేవా
కదలిరావయ్య ఓ షిరిడి సాయి

అలగినావా నీవు అలుకమానవా సాయి
ఆరగించవా సాయి పాలు, తేనెలు నీవు
అలమటించామయ్య
ఆలకించవా సాయి
మా కష్టాలను ఒడ్డు చేర్చవా సాయి

ఎళ్ళవేళలలో నీవె తోడుగా రావయ్య
ఎనాటికైనా నీవే మా దేవుడయ్య





# 145. భజన

గోపాల గోపాల నంద గోపాల ॥ 2 ॥
నవనీతచోరా నంద కిశోరా ॥ 2 ॥ ॥ గోపాల ॥

గోవింద గోవిందా శ్రీహరి గోవిందా ॥ 2 ॥
నారాయణ నారాయణ వాసుదేవ నారాయణ॥ 2 ॥ ॥ గోవింద ॥

శంభోనాథ, శంభోనాథ శ్రీనాథ శంకర ॥ 2 ॥
శంభో శంకర భోలానాథ శివ శంకర ॥ 2 ॥ ॥ శంభో ॥

శ్రీరామ శ్రీరామ రామచంద్రాయా ॥ 2 ॥
రఘుకులనాథ రామచంద్రాయా ॥ 2 ॥ ॥ శ్రీరామ ॥

గణేశ గణేశ శ్రీగణనాథ ॥ 2 ॥
సిద్ధివినాయక గౌరిపుత్ర ॥ 2 ॥ ॥ గణేశ ॥

మురుగా మురుగా షణ్ముఖనాథ మురుగా ॥ 2 ॥
సుబ్రహ్మణ్యం స్వామి శరణం స్వామి ॥ 2 ॥ ॥ మురుగా ॥

ఆంజనేయ ఆంజనేయ శ్రీఆంజనేయ
ప్రసన్నాంజనేయ వీరాధివీర ॥ 2 ॥ ॥ ఆంజనేయ ॥

ఓం సాయి శ్రీసాయి జయ జయ సాయి ॥ 2 ॥
యోగిరాజ పరబ్రహ్మ సద్గురుసాయి ॥ 2 ॥ ॥ ఓం సాయి ॥

# 146. నీ మాయ

భలె చిత్రమయా యీ మాయాజీవితం
నీ మాయతో నడిచే ఓ సాయి ॥ 2 ॥
అంతామాయ - జగమంతా మాయ
నీ మాయతో నడిచే ఓ సాయి ॥ 2 ॥ ॥ భలే ॥

జననం నీ మాయ
మరణం నీ మాయ
నడుమన నడిచేది నీ మాయ

సుఖము నీ మాయ
దుఃఖము నీ మాయ
యీ జీవిత సాగరం నీ మాయ ॥ భలే ॥

ప్రకృతి నీ మాయ
ఆనందం నీ మాయ
ప్రతిమార్పు నీ మాయ

ఆకృతి నీ మాయ
అందం నీ మాయ
ఇంతలో మాయం నీ మాయ ॥ భలే ॥

ఒకరితో ముడి నీ మాయ
భవబంధముల ముడి నీ మాయ
బంధము తెగుట నీ మాయ
వైరాగ్యం పొందుట నీ మాయ

భక్తిలో మునుగుట నీ మాయ
ముక్తిని కోరుట నీ మాయ
విడిచె ప్రతి ఆత్మ నీ మాయ
మరు జన్మను ఎత్తుట నీ మాయ ॥ భలే ॥





# 147. శ్రీసాయి పల్లకి

అదిగో అదిగో అదిగదిగో
శ్రీసాయి పల్లకి అదిగో ॥ 2 ॥
కదలివచ్చె మన ఇంటి ముంగిట
సద్గురు నాథుడు దయతో
ఇది అవకాశం సదవకాశం
సద్గురు దీవెన పొందుటకు ॥ 2 ॥ ॥ అదిగో ॥

మహారాజొచ్చెను మా ముంగిట
వరము నిచ్చుటకై మా సాయి ॥ 2 ॥
రండి రండి రారండి
సాయి దీవెనలు పొందండి ॥ 2 ॥ ॥ అదిగో ॥

హారతులిచ్చెదము రారండి
అర్చించెదము రారండి ॥ 2 ॥
పాట పాడెదము రారండీ
సాయిని వేడెదము రారండి
ఇది అవకాశం, సదావకాశము,
సద్గురు దీవెన పొందుటకు ॥ అదిగో ॥

దర్శించెదము రారండి
దక్షిణ యిచ్చెదము రారండి ॥ 2 ॥
సాయి కటాక్షం ఎవరిపైననో ॥ 2 ॥
వేచి చూచెదం రారండి
ఇది అవకాశం, సదావకాశం
సద్గురు దీవెన పొందుటకు ॥ 2 ॥ ॥ అదిగో ॥

# 148. నీ అభయ హస్తం

కోరితి నేను వరమొక్కటైనను
నీ కృప నాపై రెట్టింపు
నా అపచారములు ఎన్నెన్నో సాయి
నీ ఉపకారము నాపైనా
ఓ దయామయ
ఓ కరుణామయ ॥ 2 ॥
ఓ ప్రేమామయ
శ్రీ సాయినాథ ॥ 2 ॥ ॥ కోరితి ॥
కనులున్న కబోదిని నేను
నాపై నీ దృష్టి చిత్రమయ్యె
జ్ఞానములేని అజ్ఞానిని నేను
నీ కిరణములు నా పైన
ఓ దయామయ
ఓ కరుణామయ ॥ 2 ॥
ఓ ప్రేమామయ
శ్రీ సాయినాథ ॥ 2 ॥ ॥ కోరితి ॥
చిత్తశుద్ధిలేని మనసు నాది
నాపై నీ దయా ఓ సాయి
భక్తిలేని నా పూజయినను
నీ అభయహస్తము నాపైనా
ఓ దయామయ
ఓ కరుణామయ ॥ 2 ॥
ఓ ప్రేమామయ
శ్రీ సాయినాథ ॥ 2 ॥ ॥ కోరితి ॥
ఏ సేవ నీకు చేయనే లేదు
నీ సేవకుడిగా నాకు అర్హతనా
ఇంతటి యోగం నేనెరుగను దేవా
నీ ఋణము నేనెటులు తీర్చెదను
ఓ దయామయ
ఓ కరుణామయ । 2 ॥
ఓ ప్రేమామయ
శ్రీ సాయినాథ ॥ 2 ॥ ॥ కోరితి ॥





# 149. నీ మందిరం

నీ స్వరూప సుందరం - నా మదిలో నీ మందిరం
అనునిత్యం కొలువై - నిను దర్శించే మహాభాగ్యం ॥ 2 ॥

శ్రీసాయినాథ షిరిడి సాయినాథ
నీ నివాసమే మా ఆనందానికి మూలం ॥ 2 ॥ ॥ నీ స్వరూప ॥

మందిరం మందిరం - నా మదిలో నీ మందిరం
ఏ వేళనైననేమి - నిను దర్శించే మహాభాగ్యం

శ్రీసాయినాథ షిరిడి సాయినాథ
నీ నివాసమే మా ఆనందానికి మూలం ॥ 2 ॥ ॥ నీ స్వరూప ॥

మదిలో నా మదిలో నిండినది నీ రూపమే
నీ రూపమే నా కుండగ - ఇంకేమి భయం భయం

శ్రీసాయినాథ షిరిడి సాయినాథ
నీ నివాసమే మా ఆనందానికి మూలం ॥ 2 ॥ ॥ నీ స్వరూప ॥

నియమ నిష్ఠ లేదయ - నా మదిలోని సాయికి
భక్తి శ్రద్ధ చాలునయ - నా మదిలోని దేవుడికి

శ్రీసాయినాథ షిరిడి సాయినాథ
నీ నివాసమే మా ఆనందానికి మూలం ॥ 2 ॥ ॥ నీ స్వరూప ॥

పదే పదే నీ ధ్యానం - మదిలో స్మరియింతును
నీ దయతో నీపై గాన భజన చేసెదను

శ్రీసాయినాథ షిరిడీ సాయినాథ
నీ నివాసమే మా ఆనందానికి మూలం ॥ నీ స్వరూప ॥

నీ ప్రేమ పూరితం, నా మదిలోని ఆలయం
సుందరం సుమధురం నా ప్రేమాలయం
శ్రీసాయినాథ షిరిడి సాయినాథ
నీ నివాసమే మా ఆనందానికి మూలం ॥ 2 ॥ ॥ నీ స్వరూప ॥

# 150. శ్రీ

సాయిదేవా శరణు దేవ
కనులు తెరిచినామయ
నీవెంత మహిమాన్వితుడవో
తెలిసెనయ్య దేవ దేవ సాయిదేవ ॥ సాయిదేవ ॥

కంటిమి కనుగొంటిమి
నీ మహిమ ఎంత విచిత్రమో
వింటిమి తెల్లబోతిమి
నీ ప్రేమ ఎంతటి గొప్పదో శ్రీసాయిదేవ ॥ సాయిదేవ ॥

మానవత్వము చూపినావు
ధర్మమును పాటించినావు
సత్యమేవ జయతు అనే
సత్యమును చూపించినావు
శ్రీసాయిదేవా ॥ సాయిదేవ ॥

కలతచెదరి పోయెనయ్య
మా కథే మారి పోయెనయ్య
నీ చరిత పారాయణముతోనే
మా పాపములు నశించె దేవా
శ్రీ సాయి దేవా ॥ సాయిదేవ ॥

అంటిమి శరణంటిమి
నీ చరణు అంటి శరణంటిమి
మా తప్పులను మన్నించు నీవు
దయతో మము దీవించు దేవా
శ్రీ సాయిదేవా ॥ సాయిదేవ ॥





# 151. రంగసాయి (పాదం)

నా ఇంట నడిచింది నీ పాదం
ఇది ఏనాటి బంధమో గురుదేవ
శ్రీరంగసాయి - నా రంగసాయి ॥ 2 ॥ ॥ నా ఇంట ॥

ఎందరో పూజించే యీ పాదం
మహనీయులు తాకిన యీ పాదం
ఆ పాదం నడిచింది నా ఇంట
ఇది ఏనాటి పుణ్యమో గురుదేవా
శ్రీరంగసాయి - నా రంగసాయి ॥ 2 ॥ ॥ నా ఇంట ॥

ఈ పాదం తాకిన చాలుకద
సాయి పాదం తాకిన ఫలము కదా
అంతటి పాదంతో నా ఇంట
నడిచావా నాకోసం గురుదేవ
శ్రీరంగసాయి - నా రంగసాయి ॥ 2 ॥ ॥ నా ఇంట ॥

ఎందరికో చోటైంది యీ పాదం
ఎందరెందరికో కనువిప్పు యీ పాదం
ఆ పాదం నడిచింది నా యింట
ఇది ఏనాటి అనుబంధము గురుదేవ
శ్రీరంగసాయి - నా రంగసాయి ॥ 2 ॥ ॥ నా ఇంట ॥

నీ అడుగుజాడలో నే నడిచాను
నిలిచాను ఈనాడు నీ దయతో
నా ఏకైక గురువువి నీవయ్య
ఏ జన్మకైన నీవేనయ్య
శ్రీరంగసాయి - నా రంగసాయి ॥ 2 ॥ ॥ నా ఇంట ॥

## 152. దాత

భాగ్యవిధాతాగా - విద్యాదాతగ
శక్తిప్రధాతగా - అవతారం
అవతారం నీ అవతారం
సద్గురునాథా నీ అవతారం
అవతారం నీ అవతారం
శ్రీసాయినాథ నీ అవతారం ॥ భాగ్య ॥

తొలగించావు మా దారిద్ర్యమును
సిరిసంపదలతో తులతూగాము
భారము మోసి భాగ్యమును నిచ్చి ॥ 2 ॥
భాగ్యవిధాతుడై అవతరించిన
సద్గురునాథ అవతారం
శ్రీసాయినాథ అవతారం ॥ భాగ్య ॥

జ్ఞానప్రపూర్ణ జ్ఞానసాయివై
అక్షరభ్యాసము ఉపదేశించిన
బాధ్యత మోసి విద్యనందించి ॥ 2 ॥
విద్యాదాతడై అవతరించిన
సద్గురునాథ నీ అవతారం
శ్రీసాయినాథ నీ అవతారం ॥ భాగ్య ॥

నిజభక్తితో నిను తలచినవారికి
సకలకార్యములు సఫలీకృతమాయె
భక్తిని కోరావు శక్తిని యిచ్చావు ॥ 2 ॥
శక్తిప్రధాతుడై అవతరించిన
సద్గురునాథ నీ అవతారం
శ్రీసాయినాథ నీ అవతారం ॥ భాగ్య ॥





## 153. మేరా మాలిక్

ఉన్నది ఒకటే దైవం
జగమంతా నడిపే దైవం ॥ 2 ॥
సాయిదేవుడు ఒకడే
మాకున్న దైవము అతడే ॥ 2 ॥

సబ్‌కామాలిక్ ఏక్
మేర మాలిక్ సాయి ఏక్ ॥ 2 ॥

వెనువెంట నడిచేది మా సాయి
మా చెంత చెలిమి మా సాయి ॥ 2 ॥
మాలోని శక్తి మా సాయి
మా అందరిలోన మా సాయి ॥ 2 ॥

సబ్‌కామాలిక్ ఏక్
మేరా మాలిక్ సాయి ఏక్ ॥ 2 ॥

మము పలుకరించేది మాసాయి
మా వెన్ను తట్టేది మా సాయి ॥ 2 ॥
మాలోని ప్రోద్బలం మా సాయి
మా గెలుపుకి మూలం మా సాయి ॥ 2 ॥
సబ్‌కా మాలిక్ ఏక్
మేరా మాలిక్ సాయి ఏక్ ॥ 2 ॥

మా మార్గదర్శి మా సాయి
మా దారి మార్చేది మా సాయి ॥ 2 ॥
మా కంటి వెలుగు మా సాయి
మా కంటు మిగిలేది మా సాయి ॥ 2 ॥

సబ్‌కా మాలిక్ ఏక్
మేరా మాలిక్ సాయి ఏక్ ॥ 2 ॥

## 154. ప్రేమ సాయి

ప్రేమతో పలికినావు ఓ సాయి
మాపై నీదయ చూపినావు ఓ సాయి

మేమేమి ఇవ్వగలం - నీ కేమి ఇవ్వగలం ॥ 2 ॥
మేమెంత ఋణపడినామో ఓ సాయి ॥ ప్రేమతో ॥

మా ఎదుటనీవు నిలిచావయ్య ఓ సాయి
మాకు పూలతోట చూపావయ్య ఓ సాయి
మా చేయి పట్టావయ్య - మా చెంత నడిచావయ్య
మా చేదు చింతలను తోడేసినావు ॥ ప్రేమతో ॥

ముళ్ళు మారి పోయెనయ్య పూవులుగా
మా గాయంబు మిగిలెనయ్య అనుభూతిగా
మా రాత మార్చినావు మా గీత విప్పినావు ॥ 2 ॥
మాకున్న ముళ్ళను విప్పివేసినావు ॥ ప్రేమతో ॥

వెలకట్టలేనిది నీ ప్రేమ
వెతికినా దొరకనిది నీ ప్రేమ
నీ ప్రేమ చాలునయ ఇంకేమి వద్దుసాయి
మేమంత బానిసలం ఓ సాయి ॥ ప్రేమ ॥





## 155. ఏకాదశి

ఏకాదశి నేడే - గురువారం నేడే ॥ 2 ॥
ఏకాంత సేవ నీకు సద్గురుసాయి
సత్యవ్రతము నేడే శ్రీ సాయిపూజా నేడే ॥ 2 ॥
నీలమేఘశ్యాముడే సద్గురుసాయి ॥ ఏకాదశి ॥

పసుపుపచ్చ వస్త్రము ధరించినాడే సాయి
కెంపు వర్ణ తలపాగా కట్టినాడే సాయి ॥ 2 ॥
ముత్యాలహారముతో అగుపించాడే
శంఖుచక్రముతోన కనిపించాడే ॥ ఏకాదశి ॥

రత్నకిరీటముతో కనిపించినాడే సాయి
నవరత్న ఆభరణములతో ధరించినాడే సాయి ॥ 2 ॥
ఊయలలూగినాడే మా సాయి
ఊంజలసేవకై సిద్ధము ఆయె ॥ ఏకాదశి ॥

రథము సిద్ధమాయె సాయి నూరేగింప
రంగు రంగుల పూలతో అలంకరించినారే ॥ 2 ॥
వేదాలు చదివినవారే పండితులంత
బ్రహ్మోత్సవ వేడుకలు జరిపినారే ॥ ఏకాదశి ॥

నాల్గు దిక్కులు వినిపించె నారాయణ మంత్రం
సాయి సత్యవ్రతము జరిపించినది నేడే
శ్రీసాయి నారాయణుడు ఒక్కడే ఒక్కడే ॥ ఏకాదశి ॥

# 156. భజన

సాయిభజన, సాయిభజన, సాయిభజన ॥ 2 ॥
సాయినామ స్మరణతో యీ సాయిభజన ॥ 2 ॥

సాయిభజన, సాయిభజన, సాయిభజన ॥ 2 ॥
సాయినామ స్మరణతో యీ సాయిభజన ॥ 2 ॥

స్మరణు స్మరణు - స్మరణు స్మరణు
సాయినామం ॥ 2 ॥

విశ్వశాంతి కోసమే సాయినామ స్మరణం ॥ 2 ॥

స్మరణు స్మరణు స్మరణు స్మరణు సాయినామం ॥ 2 ॥
సుఖశాంతి కోసం సాయినామస్మరణం ॥ 2 ॥

సాయినామం సాయినామం సాయినామం ॥ 2 ॥
సర్వరోగ నివారణం సాయినామం ॥ 2 ॥

సాయినామం సాయినామం సాయినామం ॥ 2 ॥
సకల కార్యసిద్ధికి విజయనామం ॥ 2 ॥





సాయి భజన సాయి భజన సాయి భజన ॥ 2 ॥
సాయి పైన భక్తితో సాయిభజన ॥ 2 ॥

సాయిభజన సాయిభజన సాయిభజన ॥ 2 ॥
స్వచ్ఛమైన భక్తితో సాయి భజన ॥ 2 ॥

స్మరణు స్మరణు - స్మరణు స్మరణు సాయినామం ॥ 2 ॥
నిత్య సాయి స్మరణం సాయి కృపాప్రాప్తం ॥ 2 ॥

స్మరణు స్మరణు - స్మరణు స్మరణు సాయినామం ॥ 2 ॥
నిత్యసాయి స్మరణం సాయి రూప దర్శనం ॥ 2 ॥

సాయినామం సాయినామం సాయినామం ॥ 2 ॥
సాయినామ స్మరణయే శరణం శరణం ॥ 2 ॥
సాయినామం సాయినామం సాయినామం ॥ 2 ॥
విశ్వశాంతి కోసమే సాయినామ స్మరణం ॥ 2 ॥

## 157. సాయిప్రభు

హే సాయి ప్రభు - పరమేశావిభో
మా జీవము నీదే సాయిప్రభు ॥ 2 ॥

ఆసక్తికరం ఆశ్చర్యకరం
నీ రాక మాకు ఒక శ్రీకారం ॥ హే సాయి ॥

పరిపూర్ణ దయాళురూపుడవై
ఆశ్రితులకు ఆశ్రయంమిచ్చావు
సచ్చితానంద రూపములో నీవు
ఆనందమును అందించావు ॥ హే సాయి ॥

అఖిలాండ కోటి నాయకుడవై
అఖిలజీవులను రక్షించి
అతివీరశక్తి స్వరూపుడవై
భయభ్రాంతి వినాశనకారుడవై ॥ హే సాయి ॥

సంపూర్ణ దైవ రూపమున
మా క్షేమదాయకుడైనావు
అన్నవస్త్రలోటు లేకుండా
అను నిత్యము మము కాపాడావు ॥ హే సాయి ॥





## 158. సాయి దీవెన

సాయిదేవ కరుణను కలిగినామయ
సాయిదేవ ప్రేమను పొందినామయ ॥ 2 ॥
నీవింకా కోరేది ఏమున్నదయా ॥ సాయి ॥

సాయిని స్మరియించి తరించుమయ్య
సాయిని పూజించి జీవించుమయ్య ॥ 2 ॥
నీకేమి ఇవ్వాలో సాయికి తెలుసు ॥ సాయి ॥

నిరాశ నీకు ఎదురైనను కలత చెందకు
సాయి భక్తితో నీవు నిలబడి ఉండు ॥ 2 ॥
కడవరకు కాపాడేవాడు సాయి ఒక్కడే ॥ సాయి ॥

సాయిపైన భారమును మోపుమయ్య
దృఢమైన నమ్మకంతో వేచి చూడవయ్య ॥ 2 ॥
నీ చెంతనుండి రక్షించువాడు సాయి దేవుడే ॥ సాయి ॥

1

# 159. సాయినామ జపం

నామ జపముతో జయించు
సాయినామ జపముతో జయించు ॥ 2 ॥
ధ్యేయము నెఱవేరును నీ గమ్యమేదో తెలియును ॥ నామ ॥

అందమైన జీవితంలో ఆనందమైన అవకాశం
సాయినామజపముకన్న ఆనందమైనది
లేదుర మిన్నా
తెలుసుకో ఇదీ తెలుసుకో
నీ జీవితమును మార్చుకో ॥ 2 ॥ ॥ నామ ॥

అలసిపోకు పారిపోకు
నీ జీవితమును చూసి నీవు
అదరిపోకు బెదరిపోకు
ఆటుపోటుల అలలు చూచి
సాయినామస్మరణతో ఎదురుకో ఎదురుకో
తెలుసుకో ఇది తెలుసుకో
నీ జీవితమును మార్చుకో ॥ నామ ॥

ఏది నీది ఏది నాది
ఏమి తెచ్చితిమని ఈ బెట్టు
ఈ శరీరము సాయిదే
సాయి యిచ్చినదీ ఈ జన్మం
తెలుసుకో ఇది తెలుసుకో
నీ జీవితమును మార్చుకో ॥ నామ ॥





# 160. సాయి నౌక

సాయి పాట పాడుతు మనము సాగరం దాటేదాం
సాయి సాయి అంటూ మనము సాగరం దాటేదాం
సాయి ఉండగ భయము ఏలా ॥ 2 ॥
సాధ్యము కానిది లేదు కదరా ॥ సాయిపాట ॥

సాగిపోయె జీవితనౌక - సాయి చెంతన ఉండగా
తెర చాపలేని నౌక అయిన సాయి ఉండగ బెంగేల
సాయినామము పలుకుతూ మనము ॥ 2 ॥
దాటుదాము సాగరమును ॥ సాయిపాట ॥

ఓడ నీదే - తెడ్డు నీదే నౌక నడిపే భారము నీదే
చుక్కాని నీదే వెలుగు నీవే దారి చూపే వాడివి నీవే
సాయి శరణం బాబా శరణని ॥ 2 ॥
వేడుకుందాం - పాడుకుందాం ॥ సాయి ॥

గాలివాన వస్తే ఏమి, సుడిగుండాలైన వస్తేనేమి
కష్టము లెదురైన నేమి కన్నీళ్ళ ఉప్పెన పొంగిననేమి
సాయి నౌకను నడుపుచుండగా ॥ 2 ॥
బెదరకుండా ఎదురుకుందాం ॥ సాయి ॥

నమ్మినామో సాయి దేవుని గండములు గట్టెక్కును
మన జీవిత నౌక ఒడ్డు చేరి మన గమ్యమేమిటో తెలియును
ప్రేమసాయిని తలచినాము ॥ 2 ॥
మన జీవితమంతా ఆనందమయము ॥ సాయి ॥

# 161. కంటిలో సాయి

నాకంటి నిండ నిండియున్న దేవుడు నీవే
ఓ సాయి దేవా నా ఇష్టదైవమా
నా కనులు తెరచి మూసిన కనిపించే దేవుడా
ఓ సాయిదేవా నా ఇష్టదైవమా ॥ నా కంటి ॥

తొలిపొద్దుననే కనులు తెరచి చూచేది నిన్నె
ఓ సాయిదేవా నా ఇష్టదైవమా
నిదురించువేళ కనులు మూసే స్మరియించెద నిన్నె
ఓ సాయిదేవా నా ఇష్టదైవమా ॥ నా కంటి ॥

ఏ ఆటంకమే లేకుండా గడిచే ప్రతిక్షణం
ఓ సాయిదేవా నిను తలచుటచేత
నా అన్న వస్త్రములకు లోటురాక కాపాడిన దేవా
ఓ సాయి దేవా నా ఇష్టదైవమా ॥ నా కంటి ॥

ఆశించినదొకటైనను రెట్టింపు ఫలమునిచ్చిన
ఓ సాయిదేవ నా యిష్టదైవమా
నా పాలిట పరమేశుడవు నీవేసాయి
ఓ సాయిదేవా నా ఇష్టదైవమా ॥ నా కంటి ॥





# 162. మదత్ కరో

మదత్‌కరో సాయి ముఝే మాఫ్ కరో సాయి ॥ 2 ॥
హే అల్లా, హే ఈశ్వర్ ముఝే దేఖో సాయి ॥ 2 ॥
సాయిరామ్ బోలో - సద్గురునాథ్ బోలో ॥ 2 ॥
జై బోలో - జై బోలో బాబాకి జై బోలో ॥ 2 ॥

ఏక్ రూప్‌మే అనేక్ రూప్ తుమ్‌హో
ఏక్ నామ్‌మే అనేక్ నామ్ తుమ్‌హో ॥ 2 ॥
హే మౌలా సాయి - హే నానక్ సాయి ॥ 2 ॥
అల్లా సాయి
అల్లా సాయి - రామ్ సాయి
శ్యామ్ సాయికి జై బోలో ॥ 2 ॥ ॥ మదత్ ॥

మేరే మాలిక్ తుమ్ హో
సబ్‌కా మాలిక్ తుమ్ హో ॥ 2 ॥
మై సేవక్ తుమ్హారా
మై ఏక్ అనాథ
హే రహీమ్ సాయి - హే రంగసాయి
యా అల్లా
యా అల్లా మేరే అల్లా
సాయిబాబాకి జై బోలో ॥ 2 ॥ ॥ మదత్ ॥

తూనె రోటి దియా - తూనే పాలన్‌కియా ॥ 2 ॥
మేరే జీవన్ మే తూనే సబ్ కుచ్ దియా
మై బూల్‌గయా - మైనే పాప్‌కియా
క్షమాకరో ।

మదత్‌కరో సాయి ముఝే మాఫ్ కరో సాయి ॥ 2 ॥
హే అల్లా, హే ఈశ్వర్ ముఝే దేఖో సాయి ॥ 2 ॥
సాయిరామ్ బోలో - సద్గురునాథ్ బోలో ॥ 2 ॥
జై బోలో - జై బోలో బాబాకి జై బోలో ॥ 2 ॥ ॥ మదత్ ॥

## 352. ప్రవర్తన

ఇది ఏమి చిత్రం మానవ ప్రవర్తనం
కడు నీచ బుద్ధితో బ్రతుకు గడిపే జీవితం

ఇది ఏలా జీవితం కోర్కెలకా అర్పితం
విడలేని వాంఛలతో వంచించుటేనా జీవితం ॥ ఇది ॥

సృష్టినే సృష్టించిన వాడు మారలేదే
సృష్టి కర్తకే లేదుగా అహంకారమే ॥ 2 ॥
జీవరక్షకారికే లేని గర్వం ॥ 2 ॥
పిరిక మానవుని కెందుకు ఇంత అహంకారం ॥ ఇది ॥

ప్రాణము పోసినవాడే భగవానుడే
మానవ జన్మకే కారుడే ఆ దేవుడు ॥ 2 ॥

దైవానికి లేదుగా ఆడంబరములు ॥ 2 ॥
పనికిరాని మానవునికా ఈ హంగులు ॥ ఇది ॥

జగతినే నడుపువాడే సామాన్యుడననే
జనన మరణానికి అతీతుడే దేవుడనలేదే ॥ 2 ॥

పరమాత్మునికే లేదే ఈ దర్పం ॥ 2 ॥
నరుడేల పొంగిపోయెనుగా ఇది విచిత్రం ॥ ఇది ॥



## 353. గానుగాపురవాసి

ద్వారకా మాయిలో దేవుడు ఉన్నాడు
ద్వారములె తెరచి కూర్చున్నాడు
దయపంచేందుకే తానున్నానన్నాడు
గానుగాపురవాసి ఇతడు
శిరిడీలో షికారు చేసాడు
ఉషారుగా ఊరేగినాడు ॥ ద్వారకా॥

ప్రేమతో పలకరించేనుగా
ఊదితో దీవించేనుగా
ప్రేమచూపుతో అభయమిచ్చేనుగా
అందరి యజమాని అతడే ఇతడు
అతనికి సాటి ఎవరూ లేరు
అందరికి దేవుడితడు ॥ద్వారకా॥

చేతితో వీపును తట్టెనుగా
చిలిపిగా బుగ్గ గిల్లేనుగా
ప్రేమమాటలతో దరికి తీసేనుగా
ప్రశ్నకు బదులు చెప్పేవాడే ఇతడు
అతని మాటకి తిరుగే లేదు
అన్నమాట జరిగే తీరు ॥ ద్వారకా॥

దీనముగా చూసి నవ్వేనుగా
దిక్కులను చూస్తూ ఉండేనుగా
దీనులంటే ప్రేమించేనుగా
చూపుతో జవాబు నిచ్చేవాడు ఇతడు
అతని దయ తగ్గేదే లేదు
అందుకే అతడే కదా దేవుడు ॥ ద్వారకా ॥

## 354. నిలకడ

నా మనసునె నిలకడ చేసి
అటు ఇటు మలచకు ఓ సాయి
నీ సగుణస్వరూపమునె
నిలువని నా కనులలో ఓ సాయి
సాయి సాయి సాయి సాయి ॥నా మనసు॥

ప్రాణమె ఉన్నా జీవులలో
ప్రాణమె లేని నిర్జీవులలో
నీ వున్నావని తెలియాలి
సర్వాంతర్యామిగ చూడాలి
సాయి సాయి సాయి సాయి సాయి ॥ 2 ॥ ॥ నా మనసు ॥

ఆత్మయె నీవని ఎరగాలి
అంతరాత్మనె ఎప్పుడు కొలవాలి
నాలో ఉన్నది నీవేనని
అంతర్యామిగ నిన్నే చూడాలి
సాయి సాయి సాయి సాయి సాయి ॥ 2 ॥ ॥ నా మనసు ॥

నేను నాదని మరవాలి
ఇష్టా అయిష్టమె విడువాలి
కష్టమె అయినా నీదేనని
ఆనందముతో నిన్నె తలవాలి
సాయి సాయి సాయి సాయి సాయి ॥ నా మనసే ॥



## 355. చరణం శరణం

అనంతకోటి దేవా... ఆ... ఆ... ఆ...
ఆశీర్వదించ రావా ... ఆ... ఆ.. ఆ...

సద్గురువే నీవని
గురుపౌర్ణమి నేడని
ఆశీస్సులే కోరినాను దేవా
నీ చరణమె వేడినాను దేవా

సాయి చరణం బాబా చరణం శరణం శరణం
సాయి చరణం బాబా చరణం శరణం శరణం ॥ అనంత ॥

ఏడాదిగా ఒకసారి గురుపౌర్ణమె వచ్చెగ
ఏడేడో నుంచి జనులెందరో వచ్చెగ ॥ 2 ॥

వేడుకలె చూడాలని కోరేరుగా
వేయి కనులతో వేచి చూసేరుగా

సాయి చరణం బాబా చరణం శరణం శరణం ॥ 2 ॥
॥అనంత ॥

ఆశీస్సులనె ఇస్తున్నట్లు
అద్భుతాలే చూపేవట
ఎన్నెన్నో కోర్కెలతో ఎందరో వచ్చేరట ॥ 2 ॥

ఎవరిని కరుణిస్తావో ఓ దేవా
ఏ రూపన తిరుగుతావో ఓ దేవా
సాయి చరణం బాబా చరణం
శరణం శరణం ॥ 2 ॥
॥ అనంత ॥

చరణాలకె మొక్కాలని మక్కువతో వచ్చేరట
ఏవేవో ఆశలతో ఎదురు చూసేరట ॥ 2 ॥

ఎవరిపై నీ కృపనె ఉంచావో
ఎవరికి నీవు కనిపించావో

సాయి చరణం బాబా చరణం
శరణం శరణం ॥ 2 ॥
॥ అనంత ॥



## 356. ఆలన

ఎలాగైతే ఏమి సాయి
నన్ను ఆదరించావు
నీ ఆలనతోనా నన్ను మరిపించావు
ముద్దుగ నను చూసుకున్నావు
పొద్దున్నె కనిపిస్తావు
ముప్పొద్దులె నా తోడుంటూ
నన్ను చూసుకుంటావు ॥ ఎలా ॥

అలాగైతె ఎలా సాయీ
నిన్ను చూడకుంటె
నీ ప్రేమపాలనతో
నన్ను లాలించావు
హద్దంటూ లేదన్నావు
హత్తుకుని కాపాడావు
ఏ చోటనైనా నీవే
కాపాడుతు ఉన్నావు ॥ ఎలా ॥

అలాగ నీ ప్రేమతో సాయి
నేను బ్రతుకుతున్నాను
నీ ఆదరణేగా నాకు ఆధారము
అన్నిటికి నీవున్నావు
అందుకె నేనున్నాను

ఏ లోటు రాకుండా
నా పట్ల ఉన్నావు ॥ ఎలా ॥

ఇలాగే నాతో ఉంటే
నాకు భయమన్నది లేదు
నీ వున్నావనేగా
నా కింత ధైర్యం
అందుకు నీవున్నావు
గండాలకి సై అన్నాను
నిన్న తలచుకుంటాను
నేను ఎదురుకుంటాను ॥ ఎలా ॥

## 357. దేవుడే దిక్కు

సూక్ష్మమైన ప్రాణమునె సృష్టించిన
దేవుడు ఎంతటి దయామయుడోగా
అనంతమైన జ్ఞానాన్ని అందించిన
దేవుడు ఎంతటి మాయగాడోగా

అనంత కోటి నాయకుని ఆటలో
అంతులేని చిత్రము లెన్నెన్నో ॥ 2 ॥ ॥ సూక్ష్మ ॥

అణువైనను పరమాణువైనను
అది పరమాత్ముని సృష్టియెగ
అనంత శక్తి స్వరూపుడై నిండిన
దేవుడు ఎంతటి శక్తి స్వరూపుడో

అనంత కోటి నాయకుని ఆటలో
అంతులేని చిత్రము లెన్నెన్నో ॥ 2 ॥ ॥ సూక్ష్మ ॥



నింగిలో నిండా నేలపై అంతా
దేవుడె లేని చోటె లేదుగ
పశువులోన మానవుడిలోన
వెలిగే ఆత్మయె పరమాత్ముడెగా

అనంత కోటి నాయకుని ఆటలో
అంతులేని చిత్రము లెన్నెన్నో ॥ 2 ॥ ॥ సూక్ష్మ ॥
నిందితుడైన నిష్కామి పైన
దేవుడి  కరుణ ఒకటే యేగ
మనిషి మారినను దేవుడు మారడు
మారిన మనిషికి దేవుడె దిక్కుగ

అనంత కోటి నాయకుని ఆటలో
అంతులేని చిత్రము లెన్నెన్నో ॥ 2 ॥ ॥ సూక్ష్మ ॥

## 358. మేలుకో

మేలుకో మెల మెల్లగ సాయి
మేలు కొలుపునె అందుకో సాయి
మేలు చేసెవాడివి నీవే సాయి
మా మేలు కోరెవాడివి నీవేసాయి ॥మేలు॥

భక్తుల పాడిన పాటకె పరవసించినావ
ఆద మరచి హాయిగ నిదురించినావ
తెల్లవారెనుగ ఓ సాయి
మేలుకోవయ్య ఓ శిరిడి సాయి

తెరతీయగనె నీవు కనిపించవయ్య
చల్లని దీవెన లిస్తు కనిపించవయ్య ॥మేలు॥

కాకడ హారతి అంటె నీ కిష్టము కద దేవ
ఆనందముతో అందుకుంటావు కదదేవ
తొలిపొద్దు పొడిచెనుగ సాయి
మేలు కోవయ్య ఓ శిరిడి సాయి
తెల్లవారగనె నీవు కనిపించాలి
తొమ్మిది విధముల భక్తిని మాకు నీవు నేర్పాలి ॥మేలు॥

భక్తుల కోరిక వింటూ అలసి నిదురించినావ
శేజహారితీ వింటు పరవశించినావ
ప్రభాత సమయమిది దేవా
మేలు కోవయ్య ఓ శిరిడి సాయి

మెలుకువతోనె నిన్నె పూజించాలి
మామేలు కొలుపునె వినిపించుకోవయ్య ॥మేలు॥



## 359. భిక్ష

భిక్షమెయ్య మన్నాడు
రక్షిస్తా నన్నాడు ॥2॥
దక్షిణ ఇమన్నాడు ॥2॥

దయతో చూస్తా అన్నాడు
సాయిరాం సాయిరాం
భిక్షకుడె రక్షకుడుగా
మోక్షానికి అతడె దేవుడుగా

దేవుడే భిక్షను కోరేనుగా
లోకాలే నివ్వెర పోయెనుగా ॥భిక్ష॥
బాధలెన్నొ ఇమ్మన్నాడు
మింగేస్తా తానన్నాడు
రోగలనె చూపమన్నాడు
లాగేస్తా తానన్నాడు

వరములె ఇచ్చె ఆ దేవుడె
కరములె చాచి వేడెనుగ ॥భిక్ష॥

ఏమి కావాలి అన్నాడు
నీకేమి ఇవ్వాలొ ఎరిగాడు
పాపకర్మనె ఎరిగాడు
మాయం చేస్తా అన్నాడు

మాఫ్ కర్‌నె వాలే ఆ దేవుడు
బీక్ మాంగ్‌నేకూ జాతాహై ॥బిక్ష॥

ఇల్లు వాకిలి లేవన్నాడు
ఇంటింట ఎంగిలి అడిగాడు
దానమివ్వగనె దయనిచ్చాడు
దయాళుడని పించాడు
కరుణ చూపే ఆ దేవుడే ॥2॥
భిక్షాం దేహి అన్నాడు ॥బిక్ష॥

## 360. భోళాసాయి

ఒక్కసారి తలువగనె
మరొక్కసారి నిను తలువగనె ॥2॥
తలచి తలచి నిన్నె తలువగనె ॥2॥
నన్ను వదలి నీవు ఉండవులే

ఓ దేవా భోళాసాయి
నీకెంతో జాలి జాలీ ॥2॥ ॥ఒక్క॥

కొండల ఆవర నున్న
కోనలో దాగి వున్న ॥2॥
సప్త సముద్రాలె దాటి వున్నా ॥2॥
తలచిన వాడిని విడువవులే



ఓ దేవా భోళాసాయి
నీకెంతో జాలి జాలీ ॥2॥ ॥ఒక్క॥

తలుపుకె తాళం వున్న
తాళాలె నీకు లేకున్నా ॥2॥
వేల క్రోసులా దూరము నున్నా ॥2॥
పిలిచిన వాడిని వదలవులే

ఓ దేవా భోళాసాయి
నీకెంతో జాలి జాలీ ॥2॥ ॥ఒక్క॥
శిరిడికి రాలేక పోయిన
కళ్లారా చూడక పోయిన ॥2॥
అందనంత దూరములో వున్న ॥2॥
కొలిచిన వాడికి కనిపిస్తావులే

ఓ దేవా భోళాసాయి
నీకెంతో జాలి జాలీ ॥2॥ ॥ఒక్క॥

## 361. తల్లి తండ్రి

ఒకసారి సాయి అని పిలువూ
మరువు నీ బాధలె నీవు ॥2॥
లాలించె తల్లి శ్రీసాయీ
పాలించె తండ్రి శ్రీసాయి ॥2॥
మాతృత్వ ప్రేమనే చూడు
పితృ దేవుడనె చూడు ॥ఒక్కసారి॥

మనసార సాయినే తలువూ
తలచినది సాయికె విడువూ ॥2॥
వినిపించుకొనె వాడు శ్రీసాయె
కరుణించెవాడు శ్రీసాయె ॥ఒక్కసారి॥

కనులార సాయినే చూడు
కలలన్ని సాయకి తెలుపు ॥2॥
నెఱవేర్చువాడు శ్రీసాయె
నిలబెట్టెవాడు శ్రీసాయె ॥ఒక్కసారి॥
గాఢంగ సాయినె కొలువూ
గండాలె సాయికి విడువూ ॥2॥
విడిపించువాడు శ్రీసాయె
నడిపించు వాడు శ్రీసాయి ॥ఒక్కసారి॥



## 362. ఒకడున్నాడు

ఏ క్షణమైన నీది కాదుర
ఏ నాటికి నీ వొక బుడగవెరా ॥2॥
ఆడించే వాడు పై నొకడున్నాడు
ఆదేవుడినె నమ్మర ఓరన్నా
కష్టాలెన్నైన ఎదురుకొ ఓరన్నా
అడుగడుగున నీవు నమ్మర ఓరన్నా ॥ఏక్షణ॥

నీశక్తి సామర్ధ్యమె నీ సొత్తా
అరువిచ్చినవామె దేవుడుగా ॥2॥
నీకుగ రాదుగ ఏఆలోచన
ఆ దేవుడి దయ నమ్మర ఓరన్న
అణిగి మణిగి ఉండర ఓరన్నా
అడుగడుగున నీవు నమ్మర ఓరన్న ॥ఏక్షణ॥

నీ కీర్తి ప్రఖ్యాతలె శాశ్వతమ
యజమాని సొమ్ము అని మరువకుమా ॥2॥

పూచిక పుల్లైన నీది కాదురా
పరమాణువైన దేవుడిదేరన్నా
తెలిసి తెలివిగ మసలర ఓరన్నా
అడుగడుగున నీవు నమ్మర ఓరన్నా ॥ఏక్షణ॥

ఏరోజైన గడిచేన నీ వలన
నిమిత్తుడు నీవని మరువకురా ॥2॥

సాధించినదేది ఒకటి చూపరా
సర్వం సాయని ఎరుగర ఓరన్నా
దేవుడి కరుణనే మరువకు ఓరన్నా
అడుగడుగున నీవు నమ్మర ఓరన్నా ॥ఏక్షణ॥

## 363. మోక్షం

సాయి - సాయి - సాయి - సాయీ ॥2॥
సంతృప్తి నిచ్చేది ఒకటే
సంతోష పరిచేది ఒకటే
నీ నామ స్మరణమే ఓ సాయి
ఆ నామ జపమె కద ఓ సాయి

జన్మ తరించు - నిను స్మరించిన
మోక్షమె ఇది కద ఓ దేవ
నీ నామ స్మరణమె ఓ సాయి ॥సంతృప్తి॥

గురువారమెంతో బలమైనది
గురు దీవెనలతో వెలుగైనది
నీ పూజా పుణ్యమె ఓ దేవ
ఆ పూజా ఫలమెకద ఓ దేవ
జన్మ తరించు - నిను స్మరించిన
మోక్షమె ఇది కద ఓ దేవ
నీ నామ స్మరణమె ఓ సాయి ॥సంతృప్తి॥



గురుపారమింక ఘనమైనది
గురు దేవ దర్శన కలిగినది
నీ దర్శన భాగ్యమే ఓ దేవ
ఆ దర్శన ఫలితమె ఓ దేవ

జన్మ తరించు - నిను స్మరించిన
మోక్షమె ఇది కద ఓ దేవ
నీ నామ స్మరణమె ఓ సాయి ॥సంతృప్తి॥

గురు చరిత మెంతో విలువైనది
గురు గీతా సారముతొ నిండినది
నీ గీతా పారమె ఓ దేవ
ఆ గీతా మార్గమె ఓ దేవ

జన్మ తరించు - నిను స్మరించిన
మోక్షమె ఇది కద ఓ దేవ
నీ నామ స్మరణమె ఓ సాయి ॥సంతృప్తి॥

## 364. సాయం

సంభవించినది ఏదైన
అది సాయి నీ ఆజ్ఞ
నామేలు కొరకే
అది నా మేలు కొరకే ॥2॥
పట్టుదలతో నేనే ఉంటా
మనోబలముతోనే ఉంటా ॥2॥
సాయయె చేయుమ సాయిరాం
సమయానికి రావా సాయిరాం ॥2॥ ॥సంభ॥

అనుభవించినది ఏదైన
అది సాయినీ ఆట
నీ ఆటలేగా నాకు గుణపాఠమేగ ॥2॥
కష్టాలనె పడతానంటా
కష్టమున చెప్పుకోనంటా

సాయయె చేయుమ సాయిరాం
సమయానికి రావా సాయిరాం ॥2॥ ॥సంభ॥

ప్రతిపొందించునది ఏదైన
అది సాయీ నీ మాట
నీ మాటలేగా నాబాటమేగా ॥2॥
బాధలెనైన భరించుకుంటా
బాధ్యతనె మరచిపోనంటా
సాయయె చేయుమ సాయిరాం
సమయానికి రావా సాయిరాం ॥2॥ ॥సంభ॥



అనుకరించునది ఏదైన
అది సాయినీ ధ్యాస
నీధ్యాసయేగా - నాశ్వాసమేగా ॥2॥
నిబ్బరముగ నేనే ఉంటా
నిన్ను తలచి నేనే ఉంటా

సాయయె చేయుమ సాయిరాం
సమయానికి రావా సాయిరాం ॥2॥ ॥సంభ॥

## 365. అన్నాడు సాయి

కోరుకోమన్నావు ఏదైన కానీ ॥2॥
తీరుస్తనన్నావు తిరిగి చూడమన్నావు ॥2॥

అన్నాడు అన్నాడు సాయిదేవుడన్నాడు
భయమెందుకన్నాడు నేనున్న అన్నాడు ॥కోరు॥

వేడుకోమన్నాడు వేచి చూడమన్నాడు
వరము లిస్తనన్నాడు శరణుకోరమన్నాడు
నమ్ముకోమన్నాడు నీకు నేను అన్నాడు

అన్నాడు అన్నాడు సాయిదేవుడన్నాడు
భయమేందుకన్నాడు నేనున్న అన్నాడు ॥కోరు॥
తలచుకోమన్నాడు కళ్ళుతెరవమన్నాడు

కనిపిస్త నన్నాడు కనిపెట్టమన్నాడు
పిలిచావో ఒకసారి పలుకుతానన్నాడు

అన్నాడు అన్నాడు సాయిదేవుడన్నాడు
భయమేందుకన్నాడు నేనున్న అన్నాడు ॥కోరు॥

ఓర్చుకో మన్నావు ఒర్పు నెర్చ మన్నావు
మార్చేస్త నన్నావు మార్పు ఇస్తనన్నావు
కష్టాలే ఒర్చావో సుఖలె నీవన్నాడు

అన్నాడు అన్నాడు సాయిదేవుడన్నాడు
భయమేందుకన్నాడు నేనున్న అన్నాడు ॥కోరు॥

## 366. అదిగో చూడు

శిరిడీలోనె ఉన్నాడని
అనుకోకు సాయిని నీవు
కన్నులె తెరచిన కనిపించునురా
సాయి రూపమే నీకురా
దేవుడికా చిరునామ
మాయ ఫకీరుకా చిరునామా
ఊరు పేరు దేవుడికా
సర్వాంతర్యామి అల్లాయేగా ॥శిరిడీ॥
దేహీ అన్నవాడిలోను
దానమె చేసే వాడిలోనూ



దేవుడె వున్నాడదిగో చూడు
కంటికి కనపడినాడుగా
మంచి చేయమన్నాడు సాయి
ప్రతి మంచి తానె అన్నాడుగా
కంటికి కనపడే మంచి ఏదైన
సాయి రూపమే మనకి కదా ॥శిరిడీ॥

మూగజీవులా ఆకలి తీర్చె
మానవత్వ మనసులలోన
ప్రేమానురాగమేగా దేవుడు
అదిగో దేవుడె  కనపడెగా
ఆకలి తీర్చ మన్నాడుగ సాయి
ప్రతి సేవా తానన్నడుగా

కంటికి కనపడె ప్రాణి సేవయే
సాయి రూపమే మనకి కదా ॥శిరిడీ॥

ప్రాణానికి వాయువుగె దేవుడు
నిలువ నీడ నిచ్చు వృక్షమె దేవుడు
దాహమె తీర్చు నీరు దేవుడు
సందేహమె లేదు అదిగో దేవుడు
త్యాగమె చేయమన్నాడు సాయి
ప్రతి త్యాగి తానె అన్నాడుగా

కంటికి కనపడె సృష్టియెగ
సాయి రూపమే మనకి కదా ॥శిరిడీ॥

## 367. నన్నేమి చేయును

ఏ శక్తి ఎదురైన ఏమి చేయును
సాయి ఏమి చయును
నీ శక్తి నమ్ముకున్న ఏమి చేయును
సాయి ఏమి చేయును

ఏమి చేయును - సాయి ఏమి చేయును
ఏమి చేయును - సాయి నన్నేమి చేయును ॥2॥ ॥ఏ శక్తి॥

నీ నామం స్మరింయించే వాడిని నేను
నీవాడిని నేను
ఆ నామ రక్షనతో సాగినాను
ముందుకు సాగినాను
ఎదురొచ్చే ఏదైన ఏమి చేయును నన్నేమి చేయును

సాయీ నీ శక్తియెగ నన్ను చుట్టెను
సాయీ నన్ను చుట్టెను ॥ఏ శక్తి॥

నీ శక్తినె నమ్ముకున్న వాడిని నేను
కృపా రేణువు నేను
ఆ శక్తి బలముతో గెలిచినాను
ఓటమి మరచినాను
భమపెట్టె దేదైన ఏమి చేయును
నన్నేమి చేయును



సాయీ నీ శక్తియెగ నన్ను చుట్టెను
సాయీ నన్ను చుట్టెను ॥ఏ శక్తి॥
నీ పాదం పట్టుకున్న వాడిని నేను
పాద దాసుడ నేను
నీ పాద పూజతో ఎదిగినాను
ఎదురేగినాను
బాధించే దేదైన ఏమి చేయును
నన్నేమి చేయును

సాయీ నీ శక్తియెగ నన్ను చుట్టెను
సాయీ నన్ను చుట్టెను ॥ఏ శక్తి॥

## 368. నీముందు నేను

నిన్నెంతో కొలిచె వాడిని
ఆధార పడిన వాడిని
కోరికలె కోరెవాడిని
అనుక్షణము వేడెవాడిని

నేనేమి ఇవ్వను సాయి
నీకేమి ఇవ్వను సాయి
నేనెంత వాడిని సాయి
నీ ముందు నేను ఓ సాయి ॥నిన్నె॥

దేహి అని అన్నవాడిని
దేహమె నీ దన్న వాడిని

సందేహమె అడిగిన వాడిని
సంసారం నడుపన్నవాడిని
నేనేమి ఇవ్వను సాయి
నీకేమి ఇవ్వను సాయి
నేనెంత వాడిని సాయి
నీ ముందు నేను ఓ సాయి ॥నిన్నె॥

ఏది రాదన్న వాడిని
నీవున్నానను కున్న వాడిని
నీ కన్ని వదిలిన వాడిని
నిను నమ్ముకున్న వాడిని

నేనేమి ఇవ్వను సాయి
నీకేమి ఇవ్వను సాయి
నేనెంత వాడిని సాయి
నీ ముందు నేను ఓ సాయి । ॥నిన్నె॥

సాయి అని స్మరించువాడిని
నీ సాయమె కోరువాడిని
నీ వెంట పడిన వాడిని
నీ కరుణ కోరిన వాడిని

నేనేమి ఇవ్వను సాయి
నీకేమి ఇవ్వను సాయి
నేనెంత వాడిని సాయి
నీ ముందు నేను ఓ సాయి ॥నిన్నె॥



## 369. నీవు

విఘ్నాధిపతి శ్రీగణపతి నీవు
సిరులిచ్చె ఆ తల్లి మహలక్ష్మి నీవు
దుష్టుల పాలిట దుర్గవెనీవు
శిష్టరక్షకుడు సాయివె నీవు
సాయి నీవు సర్వం నీవు ॥విఘ్నా॥

వీరాధివీర శ్రీ హనుమాను నీవు
వరాలిచ్చె జగదంబ శ్రీగౌరి నీవు
భ్రష్టుల హతమార్చె సాంబవె నీవు
భక్తుల పాలిట సాయివె నీవు
సాయి నీవు సర్వం నీవు ॥విఘ్నా॥

మహాశక్తి కార శ్రీమహవిష్ణు నీవు
విద్యా ప్రధాత ప్రసూనాంబ నీవు
బాధిత బాంధవ రాముడె నీవు
బ్రహ్మాందానికె సాయివె నీవు
సాయి నీవు సర్వం నీవు ॥విఘ్నా॥

శ్రీ చక్రధారి శ్రీహరివె నీవు
ఆది పరాశక్తి గాయత్రి నీవు
అమ్మలగలన్న అమ్మవు నీవు
అందరి పరమాత్మ సాయివె నీవు
సాయి నీవు సర్వం నీవు ॥విఘ్నా॥

## 370. ఏ వేళ

ఏ వేళ ఓ సాయి అర్చించాలి
నీ కృపా కుసుమాలే నాకు దక్కాలి ॥2॥
ఈ వేళ కుదిరేన ఓసాయి దనేవ
తీరికయె దొరికేన ఈ పూట ఓదేవ ॥ఏ వేళ॥

కోట్లాది భక్తుల పిలుపులతో మునిగావు
నా కంటె ముందుగ నిను తలచి వేచారు ॥2॥
వారినే వదలి నను పిలిచెవా దేవ
నా పూజ పుష్పములె మెచ్చెవ ఓ దేవ ॥ఏ వేళ॥

వేలాది పువ్వులలో మునిగి తేలే నీకు
నాపూలె నచ్చేన అర్చనకె మెచ్చెవ ॥2॥
ఆ పూలనే విడచి ననుపిలిచెవా దేవ
నా పూల దండనే అడిగేవ ఓ దేవా ॥ఏ వేళ॥

దర్బారు జనులతో కలసి మెలిసే నీకు
నా యింటి తలుపునె తట్టెవ ఓ దేవ ॥2॥
ఆ జనులనె విడచి నను పిలిచెవా దేవ
నా వాకిటన నీవు నిలిచేవ ఓ దేవా ॥ఏ వేళ॥



## 371. సమాధి

నీ సమాధి నుండియే
నీ మానుషా శరీరమే
మాట్లాడే నిజ భక్తులతో
పరిష్కారాలే తీర్చె దయతో ॥2॥
సమాధియే జవాబు నిచ్చె
నిన్ను శరణు వేడగనే
భారములే తగ్గిపోయె
తాకగనే సమాధినే ॥నీ సమాధి॥

నీ సమాధి మొక్కిన
నీ ఎముకలె చలించెలె
ఆశీసులె ఇచ్చెవులే
ఐశ్వర్యములె ఇస్తావులే
సమాధియె క్షమించెగా
నిన్ను శరను వేడగనె
పాపములె తొలగిపోయె
మొక్కగానె సమాధినె ॥నీ సమాధి॥

నీ సమాధి తాకిన
నీ దేహమె స్పందించెలె
నా దేహమె నీదనేవులే

నా భరములె మోసేవులే
సమాధియె రక్షించెగ
నిన్ను శరణు వేడగనె
వ్యాదులె నివారెనుగా
తాకగనె సమాధినె ॥నీ సమాధి॥

నీ సమాధి చూసిన
నీ కనులె నన్ను చూసెలె
నా బాదలె కనుగొనేనులే
నీ కరుణా ఉప్పొంగెనులే

సమాధిమె ప్రశాంతి నిచ్చె
నిన్ను శరణు వేడగనె
అశాంతియే కరిగిపోయె
చూడగనే సమాధినె ॥నీ సమాధి॥



## 372. ఓంకారములో సాయి

ఓం సాయి శ్రీసాయి
అనుకున్న చాలు
సాయి దీవెనె దక్కు
అనుకున్న నీకు ॥ఓం సాయి ॥

కనులలో సాయి నిలిపి
కను బొమ్మలే మూసి
తలిచావో శ్రీ సాయి నీ
పిలిచావో శ్రీ సాయ నీ ॥2॥
కనిపించు ఒం కారములో సాయి ॥ఓం సాయి ॥

స్మరణతో సాయి తలచి
స్వరమునే పలికి
పలికావో సాయి అనీ
తెరిచావో నీ కళ్ళని
కనిపించు ఓంకారములో సాయి ॥ఓం సాయి ॥

మదిలోన సాయినుంచి
మనసునే శుద్ధించి
కొలిచావో శ్రీ సాయినీ
మరిచావో నేనేమని ॥2॥
కనిపించు ఓంకారములో సాయి । ।ఓం సాయి ॥

## 373. శ్రీ సాయి - శ్రీసాయి

ఏది నీ దయ సాయ - శ్రీసాయి శ్రీసాయి
చూపు మరి ఒకసారి - శ్రీసాయి శ్రీసాయి
నాడు చూపిన నీ మాయ ॥2॥
చూపవా నీ లీలనె దేవా ॥ఏది॥

రోగినే తాకావుగా శ్రీసాయి శ్రీసాయి
ప్రేమతో తడిమావుగా శ్రీసాయి శ్రీసాయి
మందులేని మాయ రోగమునే ॥2॥
నీ చేయి చూపినమాయ చేసిన ॥ఏది॥

పేదనే అడిగావుగా శ్రీసాయి శ్రీసాయి
కరుణతో కనుగొన్నావుగా శ్రీసాయి శ్రీసాయి
దిక్కుతోచని దీనులెందరికో ॥2॥
నీ కనుల జ్యోతితో వెలుగు చూపిన ॥ఏది॥

పక్షులతో పలికావుగా శ్రీసాయి శ్రీసాయి
ఆకలినె ఎరిగావుగా శ్రీసాయి శ్రీసాయి
అలమటించే ప్రాణులన్నింటికి
నీ చూపుతోనే శరణు ఇచ్చిన



## 374. శ్రీరంగ సాయి (పరమాత్మ)

మహాను భావ మహాను భావ
మహాను భావ మహాను భావ

శ్రీరంగనాధుని వరమే నీవా
శ్రీదత్తసాయికి మరో రూపమ
ఆ పరమాత్ముని ప్రతిరూపమా
ఆ బ్రహ్మ దేవుని బంధువెనీవా

ఓ మహాత్మ ఓ పరమాత్మ
శ్రీరంగ సాయి నమో నమః ॥2॥ ॥మహాను॥

జన్మించి నావా పిఠాపురమున
శ్రీపాద వల్లభ సేవకె నీవా
సాధించినావు సాయి తత్వమునె
ప్రచారణకె అంకితుడైనావు

ఓ మహాత్మ ఓ పరమాత్మ
శ్రీరంగ సాయి నమో నమః ॥2॥ ॥మహాను॥

శిరిడీ నివాసునె వశపరచినావే
శ్రీసాయినే నీవు బంధించినావే
ఆధ్యాత్మికమునె పండించినావే
ప్రతి జీవికి ప్రభోదించినావే

ఓ మహాత్మ ఓ పరమాత్మ
శ్రీరంగ సాయి నమో నమః ॥2॥ ॥మహా॥

పూజించినావు పూజ్యగురువులనె
శ్రీగురువులనె మెప్పించినావు
గురుమార్గమై నీవు వర్ధిల్లి నావే
గురు పరంపరలో ఒకరైనావే

ఓ మహాత్మ ఓ పరమాత్మ
శ్రీరంగ సాయి నమో నమః ॥2॥ ॥మహా॥

## 375. తీరెన

క్షణికమగు సాయి క్షణికమగు
క్షణికమగు దర్శనం కోరెగా
చిరకాల వాంఛతో వేచితిగా। ॥2॥
తీరెనా - నెరవేరేనా
తీరెనా నా కలలే ఓ సాయి
నెవవేరెనా నా కోరిక ఓ సాయి ॥క్షణి॥

చిటికెడంత ఊదినే ఆశించా
పిడికెడంత గుండెలో దాచుంచా ॥2॥
దాచినా - దయ చూపెనా
దాచిన నా ఆశయె తీరెనా
దయ చూపెనా నా హృదయమునె ఓసాయి ॥క్షణి॥



చినుకంత కరుణనే కనిపెట్ట
చిరకాలం ఋణపడినేనుంటా ॥2॥
కురిసెనా - ఋణమె తీరెనా
కురిసెనా నీ కరుణయె ఓ సాయి
ఋణమె తీరెనా నీ మేలు ఓ సాయి ॥క్షణి॥

అణువంత శక్తి నైన శరణంటి
కలకాలం నిన్ను తలచుకుంటా ॥2॥
పొందెనా - గెలు పొందెనా
పొందెనా నీ శక్తియె ఓ సాయి
గెలుపొందెనా నా కొరిక ఓ సాయి ॥క్షణి॥

## 376. పరంధామ

ఓ దేవా నీ దయ పెరిగేదే
తరగని కరుణతో కనిపించే
కరుణామూర్తి - దయామూర్తి ॥2॥
శ్రీ సచ్చితానందా శ్రీ సాయి

ఏ దీనుడనైనను ప్రేమించే
కనిపించె దైవమె నీవేలే
ప్రేమానంద - దైవాధీనా ॥2॥
రాజాధి రాజా ఓ సాయి ॥ఓ దేవా॥

కడుసామాన్యుడివలె కనిపించి
జోళినె భుజమున తగించింలించి
నిరాడంబర - నిరుపమానుడ ॥2॥
సమర్థ సద్గురు నాథా ॥ఓ దేవా॥

ధుని మంట ముంగిట ముడుచుకొని
ముల్లోకాలనె నడిపించిన
పరాత్పరుడ - పరంధామ ॥2॥
అనంత కోటి శ్రీసాయి ॥ఓ దేవా॥

నలుదిక్కులతో నీవె మాట్లాడుకొని
నాల్గు మూలలనె కనిపెట్టెవు
యోగీవర - జ్ఞానేశ్వర ॥2॥
బ్రహ్మాండ నాయక శ్రీ సాయి ॥ఓ దేవా॥

## 377. నీ పాట ఆట

చూడగనె నిను చూడగనె
నీ పాట పాడాలనున్నది
పాడుతునె నే పాడుతునె
నే ఆట ఆడాలనున్నది
ఆడుతు పాడే నీ పాటతో
నిను పరవసింపచేయలి
నా ఆట పాటనె మెచ్చి నీవు
నీ కేమి కావాల నడగాలి



సాయి దేవా - సాయి దేవా
సాయీ దేవ దేవ ॥2॥ ॥చూడగ॥

చుట్టిముట్టిన ప్రపంచాన్ని
నే మరచి తన్మయం పొందాలి
నాకన్నులు మాత్రం నీ చుట్టు
తిరుగతు పాడుతు ఉండాలి
చూస్తూనే నిను చూస్తూనే
నన్ను నేను మరవాలి
నా భక్తి శ్రద్ధలనె మెచ్చి నీవు
నీ కేమి కావాలనడగాలి

సాయి దేవా - సాయి దేవా
సాయీ దేవ దేవ ॥2॥ ॥చూడగ॥

ఓర్వలేని కష్టాలనె మరచి
చిందులేస్తునే ఆడాలి
మనసునె మరిపించే నీ గానం
మనసారా నే పాడాలి
చూస్తూనే నీవు చూస్తూనే
నన్ను నీవు దీవించాలి
నా నిండు మనసునే మెచ్చి నీవు
నీ కేమి కావాలనడగాలి
సాయి దేవా - సాయి దేవా
సాయీ దేవ దేవ ॥2॥ ॥చూడగ॥

ఏకగ్రతతో నిన్ను తలచుకొని
తనివి తీరగ పాడెదగ
ఏకనామమే సాయినామమని
ఏక్ మాలిక్‌గ కొలిచెదగా
చూస్తూనే నిను చూస్తూనే
నే పాట పాడుతునె ఉండాలి.
నా ఆట పాటనే మెచ్చినీవు
నీకేమి కావాలనడగాలి

## 378. నీవున్నావు

నాలోనా నీవున్నావు
నాతోడే నీవన్నావు
నా నీడల వెంటున్నావు
నా కంటె ముందున్నావు

ఓ దేవా నాలో ఉన్నా నా ప్రాణమా
నీ ఊరు నీ పేరు శిరిడీ సాయేనా ॥నాలోన॥

నాబాధ నీదన్నావు
నా దెబ్బ ఒర్వలేనన్నావు
నా వారినె మరిపించావు
నాలో సగమె నీవన్నావు
ఓ దేవా నాలో ఉన్నా నా ప్రాణమా
నీ ఊరు నీ పేరు శిరిడీ సాయేనా ॥నాలోన॥



నాయిల్లె నీదన్నావు
ఇంటిల్లి పాలన నీదన్నావు
నావారినె ప్రేమించావు
నాకోసం మన్నించావు
ఓ దేవా నా ముందున్న నా దైవమా
నీ ఊరునీ పేరు శిరిడి సాయేనా ॥నాలోన॥

నాప్రశ్న నీ దన్నావు
నాకు జవాబునె చూపావు
నావైపు చూసావు
నన్ను చూసి నవ్వావు
ఓ దేవా నను కనుగొన్న
నా సర్వమా
నీ ఊరు నీ పేరు శిరిడీ సాయేనా ॥నాలోన॥

## 379. శ్రీరంగసాయి (పిలిస్తె పలుకుతా)

పిలువగనె పలికేదె గురువని
తెలిపినావు ఓ ప్రేమానంద
దొరుకున నీవంటి గురుదేవర
తలువగనె కనిపించె గురువని
చూపినావు శ్రీరంగసాయి
దొరకున నీవంటి గురుదేవర

శ్రీరంగసాయి జయరంగసాయి
జయహో జయహో మా రంగసాయి ॥ 2 ॥ ॥ పిలువగనె॥

గురు ఆశ్రమమే కోరినవారికి
గురుదైవమని చూపినదేవ
సద్గురుమార్గమె నేర్పిన దేవ
గురువాక్యమునె వమ్ముచేయని
నమ్మినవారిని మెచ్చె దేవ
తోడుగ నీడగ నిలిచె గురువా

శ్రీరంగసాయి జయరంగసాయి
జయహో జయహో మా రంగసాయి ॥ 2 ॥ ॥ పిలువగనె॥

గురేగేసిన గీతనె దాటని
శిష్యుడిగా తీర్చిన గురుదేవ
గురుదక్షిణనె కోరని దేవ



గురుపాలనలో ప్రేమనె తెలిపి
శక్తివంతుడిగ మార్చిన దేవ
భక్తిరసమునె త్రాగించిన గురువా

శ్రీరంగసాయి జయరంగసాయి
జయహో జయహో మా రంగసాయి ॥ 2 ॥ ॥ పిలువగనె॥

సాయితత్వమునె లొంగినవారికి
సద్గురు లీలలె చూపిన దేవా
గురువై దారిగ మారిన దేవా
గురుమార్గమునె నెంచినవారికి
గురుదీవెనలె చూపిన దేవా
మహాశక్తివై తిరిగే దేవా

శ్రీరంగసాయి జయరంగసాయి
జయహో జయహో మా రంగసాయి ॥ 2 ॥ ॥ పిలువగనె॥

## 380. స్మరణం శరణం

సాయి నీ ధ్యానమునె నేర్చి
నీ నామస్మరణతో సాగని

పగలు రేయి సాయి అంటు
స్మరణతో శరణమె వేడాలి ॥ సాయి ॥

మాలోని లోపాలనె మరచి
మా స్వామివి నీవై వెలగాలి
నీ పైన ధ్యానానినె నిలిపి
ధ్యానముతోనే గెలవాలి ॥ 2 ॥

పగలు రేయి సాయి అంటు
స్మరణతో శరణమె వేడాలి ॥ సాయి ॥

ఒకటే మాట ఒక బాణమని
అన్నరాముడే నీవేగ
రామబంటులా నీ భక్తులుగా
నిలవాలి నీ స్మరణముతోన ॥ 2 ॥

పగలు రేయి సాయి అంటు
స్మరణతో శరణమె వేడాలి ॥ సాయి ॥

మా ఆరాధన మూర్తిగ నిలచి



మా పరమాత్మగ నిండాలి
మా ధ్యేయానిక ధైర్యమె నీవై
విజయానికి సారథి నీవై

పగలు రేయి సాయి అంటు
స్మరణతో శరణమె వేడాలి ॥ సాయి ॥

## 381. ద్వారక ద్వారం

ఎంతొ ఆశగా నీ ఎదుట
నీ ద్వారక మెట్లనె మ్రొక్కా ॥ 2 ॥

ఏ మడిగిన ఇచ్చే సాయీ ॥ 2 ॥
నీవే నన్ను దీవించాలి
నా కోరిక మన్నించాలి

ఓ మాత ద్వారక మాత
నీ ద్వారమె తెరచవ ఓ మాత ॥ 2 ॥ ॥ఎంతొ॥

ఇంతకంతగా ఎదగాలి
నీపైన భక్తితొ పెరగాలి

ఏ జీవి చూడని బాబా ॥ 2 ॥
నీ రూపాన్ని ఆరాధించని
ఓం సాయి అని స్మరించని

ఓ మాత ద్వారక మాత
నీ ద్వారమె తెరచవ ఓ మాత ॥ 2 ॥ ॥ఎంతొ॥

ఇంక నేనింక తలచాలి
నీ నామస్మరణతో వెలగాలి

ఏ నామము విన్నను సాయి ॥ 2 ॥
నీ నామమె వినిపించని
నా సాధన యె ఫలించని

ఓ మాత ద్వారక మాత
నీ ద్వారమె తెరచవ ఓ మాత ॥ 2 ॥ ॥ఎంతొ॥

అంత నిన్నంత చూడాలి
నీ భక్తి మహిమింక తెలవాలి

ఏ మూర్తి చూసినా దేవా ॥ 2 ॥

నీవే నాకు కనిపించుమ
ఈ ఉపకారమె చేయుమ

ఓ మాత ద్వారక మాత
నీ ద్వారమె తెరచవ ఓ మాత ॥ 2 ॥ ॥ఎంతొ॥



## 382. నా దేవుడు

ఉన్నాడు నాకున్నాడు
నాకొక దేవుడు ఉన్నాడు ॥ 2 ॥
నన్ను చూసుకుంటారని
ఏ లోటు లేక కాపాడుతాడు
దేవుడు అంటె అతడేలే
దయగల దేవుడు అతడేలే
సమయానికి రక్షించుములే
అతడే సద్గురు సాయిలే ॥ ఉన్నాడు ॥

కాలుపైన కాలేసుకుని
రాయిపైన కూర్చుంటాడు
సాయిశరణం అన్నావో
అభయం ఇదిగో అంటాడు
ఒక్క కోరికనె కొరగనె
ఇంకేం కావాలన్నాడు ॥ ఉన్నాడు ॥

తలకె పాగా కడతాడు
మాసిన బట్టతొ కనబడతాడు
దుస్తులె మలినం అయితెనెం
మా దేవుడు మనసు ఎంతొ తెల్లన ॥ 2 ॥
బాబా కష్టం అన్నావో
నా కష్టమె తన కిమ్మన్నాడు ॥ ఉన్నాడు ॥

ద్వారకమాయిలొ ఉంటాడు
దయనె దానం చేస్తాడు
సాయి రక్ష అన్నావో
ఇదిగో ఉన్నానంటాడు ॥ 2 ॥

ఒక్కసారి నమ్మగనె
నన్ను వెంబడించాడు ॥ ఉన్నాడు ॥

## 383. అల్లా అచ్చాకరేగా

అల్లా అచ్చాకరేగా
మేరే అల్లా అచ్చా కరేగా ॥ 2 ॥
మేరే మాలిక్ దిల్‌తో బహుత్ బఢా హై ॥ 2 ॥
సబ్‌కో దేఖ్‌నే వాలా హై
సాయి దయా కరేగ
మేరె బాబా దయా కరేగ ॥ అల్లా ॥

దయాళుడే మా దేవుడు
నీవు కోరితె కరిగిపోవును ॥ 2 ॥
నీ కోసమె కన్నీరు కార్చును ॥ 2 ॥
నీ కంటి నీరునె చూడలేడు

సాయి దయా కరేగ
మేరె బాబా దయా కరేగ ॥ అల్లా ॥



మనసున్న మా దేవుడు
నీ మనసునె గ్రహించు దేవుడు
నీ కోసమె వచ్చిన దేవుడు
నీ మూగ మనసుని కనుగొనె దేవుడు

సాయి దయా కరేగ
మేరె బాబా దయా కరేగ ॥ అల్లా ॥

కల్లాకపటంలేని దేవుడు
కలకాలం కాపాడె దేవుడు
నీ కష్టం తీర్చె దేవుడు ॥ 2 ॥
నీ విష్టపడితె నిన్నొదలని దేవుడు

సాయి దయా కరేగ
మేరె బాబా దయా కరేగ ॥ అల్లా ॥

## 384. కలలో సాయి

కల కలలాగె మిగిలేనా
కల నిజమే కానేకాదా ॥ 2 ॥

కనిపిస్తావు కలలోనా
కనిపించావు నిజముగ దేవా
సాయి కనులారా కనిపించు
కనుమూసెలోగ కనిపించు ॥ 2 ॥ ॥ కల ॥

అనుకున్నవి జరిగే తీరునా
అనుకోనవి ఆపగలమా ॥ 2 ॥
ఆడిస్తావు ఒక ఆట
గెలుపోటమి నీ చేతిలోగా

సాయి నీ తోనా పోటీ
కలనైన జరగదు సాయి ॥ 2 ॥ ॥ కల ॥

ఎవరేమిటో నీకే తెలుసుగ
నీ వేమిటో మాకె తెలుసుగ

అనిపిస్తావు నీ వెక్కడని
చూపిస్తావు నీ వంతటని

సాయి నీపై అన్వేషణ
తగున నా తరమ స్వామి ॥ 2 ॥ ॥ కల ॥

మెరుపల్లె కలలో కనిపించి
మెలుకువతో ఝల్లు మనిపించి
కలలోనె మార్గము చూపి
కల కల కాదు నిజమేనని
సాయి నీ మాయ తెలవనిది
నీ మహిమయె మాకు తెలిసినది ॥ 2 ॥ ॥ కల ॥



## 385. శాపమా

ఎందుకు ఈ శిక్ష లేదా నీ రక్ష ॥ 2 ॥
జన్మంత శాపమా నా జన్మయె ఒక పాపమా
పరిహారమే లేదా సాయి ॥ ఎందుకు ॥

పాపం పుణ్యం తెలియని నాటి
పాపలనె మన్నించవ సాయి
తప్పులనె తప్పించె తప్పులె
ఒకసారికి మన్నించవ సాయి

జీవితమంతా నరకమా
నా జీవితమె కర్మమా
రహదారియె లేదా సాయి ॥ ఎందుకు ॥

ద్వేషం ద్రోహం మరిగిననాటి
స్వార్థమునె క్షమించవ సాయి
మంచిని మరచి వంచన నేర్చిన
అపరాధమునె మరువుమ దేవా

చేసిన తప్పుకి శిక్షయెనా
నా తప్పులె మరవలేనివా
పరిష్కారమే లేదా ॥ ఎందుకు ॥

న్యాయం ధర్మం మరచిననాటి
అన్యాయమునె మరవవ సాయి
నాస్తికుడై భక్తులనె మరచిన
పొరపాట్లనె మన్నించవ సాయి
ప్రాధేయమే నేరమా
నాకు ప్రాయశ్చిత్తమె లేదా
సాయి నీ దయ లేదా ॥ ఎందుకు ॥

## 386. రామ్ రెహమాన్

శ్రీసాయి ఒకడే శరణమిచ్చువాడే
సాయియే శరణమని తలచిన వారందరికి
హరిహరుడు అతడే ముక్తినొసగెవాడే
సాయినామమునె తలచి కొలిచిన వారందరికి ॥ శ్రీ సాయి ॥

పరమాత్మ ఒక్కడే పలికేది అతడే
కులమతమే లేనివాడు రామ్ రెహమానుడే ॥ శ్రీ సాయి ॥

జీవాత్మ అతడే నడిపేది అతడే
నాటి శ్రీకృష్ణుడతడే నేటి నారాయణుడే ॥ శ్రీ సాయి ॥

సద్గురువు అతడే
సరళ హృదయుడు అతడే
ఏ వేళలోనైన తలువగ కనిపించునులే ॥ శ్రీ సాయి ॥



## 387. రంగసాయి (పాదం)

అదే పాదం అదే పాదం ॥ 2 ॥

నే నమ్మినపాదం గురుపాదం
నా గుండెలో దాగిన అదే పాదం

కనిపించెనుగ కరుణించెనుగా ॥ 2 ॥

నా కన్నుల ముంగిట నిలిచెనుగ
గురుపాదమె నడచి వచ్చెనుగ

రంగ రంగ శ్రీ రంగ సాయి
సాష్టాంగ దండాలు రంగసాయి ॥ అదే పాదం ॥

అదేపాదం అదే పాదం ॥ 2 ॥
నాకు ఆశ్రయమిచ్చిన అదే పాదం
నను ఆదరించిన అదే పాదం
పూజించెదగ ప్రేమించెదగ ॥ 2 ॥

నా ప్రాణముకన్న మిన్న కద
ప్రాణానికి ప్రాణం పాదమెగ

రంగ రంగ శ్రీ రంగ సాయి
సాష్టాంగ దండాలు రంగసాయి ॥ అదే పాదం ॥

అదే పాదం అదే పాదం ॥ 2 ॥

నను నిలబెట్టినదె అదె పాదం
నాకు నడకనె నేర్పిన అదె పాదం
మరువనిది కదా మరచిపోనిదిగా ॥ 2 ॥
నా నడతకె మూలం అదె పాదం
నా దారినె మార్చిన అదె పాదం

రంగ రంగ శ్రీ రంగ సాయి
సాష్టాంగ దండాలు రంగసాయి ॥ అదే పాదం ॥

అదే పాదం అదే పాదం ॥ 2 ॥
నను పెంచిన పాదం అదె పాదం
దీవించిన పాదం అదే పాదం
నెర్పించెనుగ నన్నె మార్చెనుగ ॥ 2 ॥

సాయి పూజనె నాకు నేర్పెనుగ
సాయి భక్తుడిగ నను తీర్చెనుగ ॥ 2 ॥

రంగ రంగ శ్రీ రంగ సాయి
సాష్టాంగ దండాలు రంగసాయి ॥ అదే పాదం ॥



## 388. అనుకొంటిని

బాబా బాబా సాయి బాబా ॥ 2 ॥
నిన్నంటిని శరణమెనంటిని
అనుకొంటిని అండ నీవేనని ॥ 2 ॥

ప్రయత్నించెద సాయి నాకార్యములనె
భారమె నీపై మోపెద ఓ సాయి

బాబా బాబా సాయి బాబా ॥ 2 ॥ ॥ నిన్న ॥

మేల్కొంటిని నిన్నె స్మరియిస్తూనే
మేలు పొందాలని వేడుకుంటూనే ॥ 2 ॥

ఏ సమస్యైన ఎదురుకొంటి నిను తలచుకొని
కొలిచె సద్గురువే కాపాడునకుంటిని

బాబా బాబా సాయిబాబా ॥ 2 ॥ ॥ నిన్న ॥

అనుకొంటిని సాయని స్మరియించితిని
నామస్మరణమే రక్షని నమ్ముకొంటిని ॥ 2 ॥

స్మరిస్తునే నా బాధ్యత గుర్తించితిని
గురుపాదములె నమ్మి నే నెరవేర్చితిని

బాబా బాబా సాయి బాబా ॥ 2 ॥ ॥ నిన్న ॥

శరణంటిని నీవే దిక్కంటిని
కీడు కనిపించగనే నీవే రక్షంటిని ॥ 2 ॥

ఏది తలపెట్టినను నిన్నె నమ్ముకుంటిని
నమ్ముకున్న శ్రీసాయే మ్రొక్కితీర్చెనని

బాబా బాబా సాయి బాబా ॥ 2 ॥ ॥ నిన్న ॥

## 389. సాధువు

కాషాయం కట్టనే లేదు
కమండలమే పట్టలేదు ॥ 2 ॥
జపమాల తిప్పనే లేదు ॥ 2 ॥

సహజమైన సాధువె అతడు

అతడేగా సద్గురు సాయి
యోగీరాజె అతడేగా ॥ 2 ॥

సా యీ రామ్
సా యీ రామ్ ॥ కాషాయం ॥

నడకెంతొ వేగమోగ
మాటంత సౌమ్యమేగా ॥ 2 ॥



ఆజానుబాహుడు అతడేగా ॥ 2 ॥
ఆ చంద్రుడంత చల్లనివాడెగ

అతడేగ సద్గురు సాయి
యోగిరాజె అతడేగా ॥ 2 ॥

సా యీ రామ్
సా యీ రామ్ ॥ కాషాయం ॥

చూపెంత శక్తిదోగా
రూపంత శాంతమోగా ॥ 2 ॥

మెడలోన హారములె లేవు ॥ 2 ॥
గోళీల ఆటలాడినాడె

అతడేగా సద్గురు సాయి
యోగిరాజె అతడేగా ॥ 2 ॥

సా యీ రామ్
సా యీ రామ్ ॥ కాషాయం ॥

నరనాళమంత అల్లా స్మరణతొ
స్వరరాగమంత రామస్మరణతో ॥ 2 ॥

మదిలోనె ధ్యానమే చేస్తూ ॥ 2 ॥
మణికాంతి కన్న వెలుగే అతడు

అతడేగా సద్గురు సాయి
యోగిరాజె అతడేగా ॥ 2 ॥

సా యీ రామ్
సా యీ రామ్ ॥ కాషాయం ॥

## 390. కారుణ్యమయి

నవవిధ భక్తి నీ వేదమె నీకు
నవ నాణెములె దక్షిణ నీకు
నవ వత్తులతో హారతి నీకు
నవ రత్నాలు హారమె నీకు

కరుణాలోల శ్రితజనపాలా
కారుణ్యామయి ద్వారకమాయి
మహనీయుడవై మహిపై నీవే
మహిమనె చూపిన మహానుభావ ॥ నవ ॥

ఏక స్వరముతో హారతి నీకు
ఏక్ మాలిక్ నీవే నంటూ
ఏకాగ్రతతో సాయి అంటూ
ఏకాంతముగా నిన్నె చూస్తూ



కరుణాలోల శ్రితజనపాలా
కారుణ్యామయి ద్వారకమాయి
మహనీయుడవై మహిపై నీవే
మహిమనె చూపిన మహానుభావ ॥ నవ ॥

పంచామృతముతో తీర్థమెనీకు
పంచేంద్రియములే అర్పణం నీకు
పంచ భూతాలకే చక్రివి నీవు
పంచ ప్రాణానికి రక్షయె నీవు

కరుణాలోల శ్రితజనపాలా
కారూణ్యమయి ద్వారకమాయి
మహనీయుడవై మహిపై నీవే
మహిమనె చూపిన మహానుభావ ॥ నవ ॥

సప్తఋషులతో వేదమె నీకు
సప్తస్వరముతో గానమె నీకు
సప్తాహముతో స్వాగతమె నీకు
సప్త ప్రమిదలా జ్యోతులె నీకు

కరుణాలోల శ్రితజనపాలా
కారుణ్యమయి ద్వారకమాయి
మహనీయుడవై మహిపై నీవే
మహిమనె చూపిన మహానుభావ ॥ నవ ॥

## 391. అనంత సాయి

ఇంతయె అంతై అంత అనంతమై
వెలిగే పరమాత్మ సాయి
అణువే నీవై అంతటా నీవై
బ్రహ్మాండమే నీవైన సాయి

సద్గురు సాయి శిరిడీ సాయి
సాయీపరమాత్మ సాయి ॥ 2 ॥ ॥ ఇంత ॥

అంతర్యామివై ఆత్మయె నీవై
జ్ఞానమె వెలిగించిన సాయి

బుద్ధివి నీవై సద్గతికి తోడై
గుణమునె వికసింపే సాయి

సద్గురు సాయి శిరిడీ సాయి
సాయీపరమాత్మ సాయి ॥ 2 ॥ ॥ ఇంత ॥

అడుగే నీవై అఖిలమే నీదై
మర్గానికి దర్శివే నీవై సాయి
వృత్తివె నీవై అభివృద్ధికె తోడై
సుఖశాంతినె ఇచ్చె సాయి



సద్గురు సాయి శిరిడీ సాయి
సాయీపరమాత్మ సాయి ॥ 2 ॥ ॥ ఇంత ॥

ముక్తివె నీవై మోక్షానికి తోడై
భక్తిని గుర్తించె సాయి

అభయప్రదాతవై ప్రాణప్రదాతవై
మరుజన్మలో మరల రక్షించె

సద్గురు సాయి శిరిడీ సాయి
సాయీపరమాత్మ సాయి ॥ 2 ॥ ॥ ఇంత ॥

## 392. అనరో వినరో

అనగా అనగా సాయి అని
ఆనందమెగా భక్తులకి ॥ 2 ॥

వినగా వినగా ఆ నామమె
భాగ్యమెగ మన అందరికి ॥ 2 ॥

అనరో ఓం సాయి అంటు
వినరో సాయి నామమునె ॥ 2 ॥ ॥ అనగ ॥

ప్రతి పూట ఒక మారైన సాయిరామ్ అనుకుంటె ॥ 2 ॥
ఆ పూట గడిచేనుగ సాయి చూపె దయతోనె ॥ 2 ॥

అనుకుంటేనే జరిగాయెన్నొ
పూజిస్తే మరి జరిగేవెన్నొ ॥ అనగా ॥

గురువారం సాయిదని సాయి హారతులే వింటే
వారమంత శుభవార్తలతో సాయియిచ్చె దీవెనలతో

వింటుంటేనే నామమె రుచిగ
అంటుంటే మరెంతో రుచియెగ ॥ అనగ ॥

పగలు రేయి సాయి అంటుసాయిని పట్టుకొనుంటే
రేయి పగలు శ్రీ సాయి ప్రక్కన తిరిగేనంట
మరి సాయి అంటే మహిమలె ఎన్నొ ॥ అనగ ॥
వింటుంటేనె నామం ఎంత గొప్పదో
మరి సాయి అంటే మహిమలె ఎన్నొ ॥ అనగ ॥

## 393. శిరిడిలో సాయి

ఏ రోజు కారోజు కొత్త అనిపిస్తావు
నీ రూపురేఖలతో వింత అనిపిస్తావు ॥ 2 ॥

వర్ణాతీతముగా వర్ణింపలేముగా ॥ 2 ॥
నీ మూలవిరాఠ్‌ని శిరిడిపురిలోన ॥ ఏ రోజు ॥



పాలరాతి శిల్పమా ? జీవమున్న మూర్తిగా
మూర్తిభవించెగ త్రిమూర్తియై ఇక్కడ
రెండు కళ్ళు చాలున వేయి కళ్ళు చాలవు ॥ 2 ॥

అందమంటె నీవెగ ఘణశ్యామసుందరా ॥ ఏ రోజు ॥

చంద్రబింబ నుదుటిపై ఓంకార సింధూరం
కమలదళాక్షుడికి కాటుకె అడ్డుగా
ముక్కోపి కాదుగ ముక్కంటి ఇతడేగా ॥ 2 ॥
కంటిలో చక్రాలే కాంచె లోకమంతా ॥ ఏ రోజు ॥

చిరునవ్వు విరబూసె చెక్కిళ్ళ మెరుపుతో
చిరకాల బాధలె మరిపించె ఆ నవ్వు

చిన్ని గంధపు చుక్క చిన్ని గడ్డముపైన ॥ 2 ॥
చందమామకి మచ్చ చంద్రశేఖరుడికి ॥ ఏ రోజు ॥

పసిడి మనసె కనిపించె ఆ మేను కాంచగనే
మెత్తనైన మనసంతా వసంతమెగా
మెడనిండ దండలతో ఒడిలోని పూలతో ॥ 2 ॥

సింహాసనముపైన ఆశీనమయ్యెగా ॥ ఏ రోజు ॥
కాలుపై కాలేసి రాజాధిరాజుగా
ఎడమచేతితో పట్టె కుడిపాదముగా
చూపు వేలు చూపె సాయి నీ పాదములె ॥ 2 ॥
శరణు కోరమన్నావు కరుణించెదన్నావు ॥ ఏ రోజు ॥

## 394. అదిగో శిరిడి సాయి

దీపాలలోన నీళ్ళను పోసి వత్తినె వెలిగించాడు
దివ్యకాంతిని చూపాడు
దినమంత దిక్కులె చూసి మాయతొ తప్పించాడు
తానేమిటో దాచాడు

దాచాలన్న దాగలె మహిమలె
మహిపై దేవుడె దిగినాడదిగో
అదిగో శిరిడి సాయి ॥ దీపాలు ॥

ధునిమంటనే ముందుంచుకుని
నిప్పునె వెలిగించాడు
గంగ జలమునె తెప్పించాడు

పొద్దంతా పూలతోటలో తిరిగి
నీళ్ళనే మోసేవాడు
నిజమేమిటో దాచాడు

దాచాలన్న దాగలె మహిమలె
మహిపై దేవుడె దిగినాడదిగో
అదిగో శిరిడి సాయి ॥ దీపాలు ॥



గోరంత ఊదినీళ్ళలో కలిపి
రోగులకు త్రాగించాడు
కష్టరోగములనె కరిగించాడు

రాత్రంతా జాగరమే చేసి
కనుతెరచి నిదురించాడు
అసాధ్యము దాచాడు

దాచాలన్న దాగలె మహిమలె
మహిపై దేవుడె దిగినాడిదిగో
అదిగో శిరిడి సాయి ॥ దీపాలు ॥

దేహాన్ని వదలి తప్పించుకుని
మరణాన్ని ఎదిరించాడు
ప్రాణాన్ని తిరిగి రప్పించాడు

దినమంత దీర్ఘఆలోచనతో
జరిగేవి ఎరిగి తిరిగినాడు
తెలిసినవి ఎన్నో దాచాడు

దాచాలన్న దాగలె మహిమలె
మహిపై దేవుడె దిగినాడదిగో
అదిగో శిరిడి సాయి ॥ దీపాలు ॥

## 395. సంశయం

ఏ పూజనీ చేయను నీకే దండనీ తేవను ॥ 2 ॥
నీ నిలువెత్తు మూర్తివె నీ చూసినాక
నను నేను మరిచాను ఓ దేవ దేవ ॥ ఏ పూజ ॥

ఏ నామమని తలువను నిన్నె పేరున పిలువన ం ॥ 2 ॥
రామ్ రామంటె రాముడిలా కనిపించె దేవ
శ్యామ్ శ్యామంటె కన్నయ్యవేగా ॥ ఏ నామ ॥

ఏ హారతినివ్వను నీకే పాటనే పాడను
జై జగదీశ్వరంటేనే నీవేగ సాయి
పరమేశ్వరీ అంటేనే నీవేగ సాయి ॥ ఏ హారతి ॥

ఏ చోటనీ చూడను నిన్నెరూపుగ చూడను ॥ 2 ॥

పరమాత్ముడిక ఒక రూపం ఒక చోటనా
ఏ రూపులో నీవు లేవు ఓ సాయి దేవా ॥ ఏ చోట ॥



## 396. అభయుడు

జాలిగ చూస్తావు నీ చేయి చూపేవు
కాచుకొని ఉంటావు కాపాడుతు వుంటావు

సాయి నీ దయ ఎంతదోగా ॥ 2 ॥ ॥ జాలిగ ॥

అభయహస్తముతోన కనిపెట్టుకుంటావు
కనురెప్ప అయినను మూయక తెరిచివుంటావు ॥ 2 ॥

రేయిపగలు మేలుకుని మావంకనే చూస్తావు
నెలవంక నీపై వెన్నెల కురిపిస్తావు
సాయి నీ దయ ఎంతదోగా ॥ 2 ॥ ॥ జాలిగ ॥

నమ్ముకున్న వారింట కాపుకాస్తనంటావు
కంటిపై నిద్రనె భంగపరచనంటావు ॥ 2 ॥

నమ్మినోళ్ళంటే నీకు పంచప్రాణమంటావు
ప్రాణమే నీవై వెలుగుతునె ఉంటావు

సాయి నీ దయ ఎంతదోగా ॥ 2 ॥ ॥ జాలిగ ॥

పట్టుకుంటె వదలక కట్టుబడిననంటావు
ప్రేమబంధములోన ముడి వేస్తానంటావు ॥ 2 ॥

మాకు అండ నీవేనంటు మాతోనె ఉంటావు
మా కష్టాలలో పాలుపంచుకుంటావు

సాయి నీ దయ ఎంతదోగా ॥ 2 ॥ ॥ జాలి ॥

## 397. నేను నువ్వు

దేవా దేవా సాయిదేవ ॥ 2 ॥

ఓ దీన బాంధవా నా ఆత్మబంధువ
నా జీవమె నీవిగ నా ప్రాణబంధువ
ఏనాటిదో ఈ బంధమెగా ॥ దేవా ॥

అనుమానమె నేనైతె
నిదర్శనమె నీవెగ
అంధుడను నేనైతె
కనువిప్పు నీవెగ
అధైర్యమె నేనైతె
సాహసమె నీవెగ
ఊహయె నేనైతె
నిర్ణయమె నీవెగ
ఏనాటిదో ఈ బంధమెగా ॥ దేవా ॥

నిస్పృహాయి నేనైతె
ఆప్తుడవు నీవెగ



నిట్టూర్పు నేనైతె
ఓదార్పె నీవెగ
అపజయుడను నేనైతె
ప్రోద్బలమె నీవెగ
అపరాధమె నేనైతె
క్షమాపనె నీవెగ

ఏనాటిదో ఈ బంధమొగా ॥ దేవా ॥

బాధితుడను నేనైతె
బంధువువె నీవెగ
అధముడను నేనైతె
బోధకుడె నీవుగ
అనర్హుడను నేనైతె
అధికారివి నీవుగ
అసూయనె నేనైతె
ఆశీస్సుయె నీవెగ
ఏనాటిదో ఈ బంధమెగా ॥ దేవా ॥

## 398. నా ప్రాప్తం

పువ్వు పువ్వు ఏరి
పూలు ఎన్నో తెచ్చి
పూలదండ గుచ్చి
సాయి నిన్నె తలచి
తలచి తలచి
నీ గుడికొచ్చి
గుడిలో దేవుని
చూడాలనుకొని

సాయి సాయి అంటు
సాయి నిన్నె తలచి
సాయి నీ నామం
స్మరణమె చేసి ॥ 2 ॥ ॥ పువ్వు ॥

గుత్తిపూలలోని గులాబి ముళ్ళు
గుచ్చుకున్న నేమి నొప్పి పుట్టెనేమి ॥ 2 ॥

నా దేవుడికై ఏ బాధైన
భరియించేనుగా భక్తిగ నమ్మి

సాయి సాయి అంటు
సాయి నిన్నె తలచి
సాయి నీ నామం
స్మరణమె చేసి ॥ 2 ॥ ॥ పువ్వు ॥



కాలినడకైన గాలివాననైన
కంటిలోనే రాయి కళుక్కుమన్నా ॥ 2 ॥

నా ఆయసమె నీ కొరకేగా
పరుగున వచ్చితి నీవె చూడాలని

సాయి సాయి అంటు
సాయి నిన్నె తలచి
సాయి నీ నామం
స్మరణమె చేసి ॥ 2 ॥ ॥ పువ్వు ॥

కిటకిట తలపులెనా కనురెప్పలు
తెరచితి నీకై నినుకాంచుటకై ॥ 2 ॥

కంటిలో నీళ్ళ నిండెనుగా
కనిపించవుగ ఇదేనా ప్రాప్తమా

సాయి సాయి అంటు
సాయి నిన్నె తలచి
సాయి నీ నామం
స్మరణమె చేసి ॥ 2 ॥ ॥ పువ్వు ॥

## 399. సాయి నీ రక్ష

నీవు లేక నేను లేను సాయి నీవె తోడుగా ॥ 2 ॥
నిన్ను నమ్మినందుకేగా నాకు ఈ రక్ష ॥ 2 ॥
సాయి నీ రక్ష ॥ 2 ॥ ॥ నీవు లేక ॥

కాలమై కలిసొచ్చినావు
మార్గమేదో చూపించినావు
దారి నీవై నడిపినావు
దేవుడై దీవించినావు

నీవు చూపిన దారియేగా నాకు ఈ రక్ష ॥ 2 ॥
సాయి నీ రక్ష ॥ 2 ॥ ॥ నీవు లేక ॥

మార్గదర్శిగ నీవున్నావు
తప్పులెన్నో దిద్దావు
ఓటమినె ఓడించినావు
ఒంటరి కాదనిపించావు

నీవు చూపిన ఈ దయేగా నాకు ఈ రక్ష ॥ 2 ॥
సాయి నీ రక్ష ॥ 2 ॥ ॥ నీవు లేక ॥

అంతులేని అనంతుడవై
అంత నీవే వ్యాపించావు



అందరి అనుమానమె నెరిగి
సర్వజ్ఞుడనిపించావు

నిన్ను కొలవగా కరుణయేగా నాకు ఈ రక్ష ॥ 2 ॥
సాయి నీ రక్ష ॥ 2 ॥ ॥ నీవు లేక ॥

## 400. గానుగాపురవాసి

గానుగాపురవాసి ॥ 2 ॥
ఓ శిరిడీనివాసీ ॥ 2 ॥
మంగళరూప ఆనందమాయ ॥ 2 ॥
ఓ ద్వారకమాయి ॥ 2 ॥ ॥ గానుగా ॥

నిత్యాగ్నిహోత్రిని వెలిగించె దేవా
నిత్యానందుడిగ మురిసే దేవా ॥ 2 ॥
అను నిత్యహారతులే నీ కివ్వనా దేవా
అనుదినము నిన్ను పూజించనా దేవా ॥ 2 ॥

మంగల రూప ఆనందమాయి ॥ 2 ॥
ఓ ద్వారకమాయి ॥ 2 ॥ ॥ గానుగా ॥

నిశ్చలరూప నిరాడంబరి
నిత్యధ్యాన నిమగ్న యోగివర ॥ 2 ॥
అనుక్షణము నిన్నె తలిచెద ఓ దేవా

నీ నామ స్మరణతొ వేడెద ఓ దేవా ॥ 2 ॥

మంగల రూప ఆనందమాయి ॥ 2 ॥
ఓ ద్వారకమాయి ॥ 2 ॥ ॥ గానుగా ॥

దాన ధర్మ దయాక్షమశీలి
దీనబంధు కరుణాకరమూర్తి ॥ 2 ॥

ఏ పేరని నిన్ను పిలువను ఓ దేవా
పిలిచిన పలికే పరమాత్ముడేగా ॥ 2 ॥

మంగల రూప ఆనందమాయి ॥ 2 ॥
ఓ ద్వారకమాయి ॥ 2 ॥ ॥ గానుగా ॥

## 401. రెండు కాసులు

మా సాయి అడిగేను రెండు కాసులనె
కానుకగ కోరేను కరుణామయుడే ॥ 2 ॥

అర్పిస్తె కరుణిస్త అన్నాడు దేవుడు ॥ 2 ॥
అది శ్రద్ధ సాబురి అని తెలుసుకో
శ్రద్ధా సాబురినె నేర్చుకుందామా
శ్రీసాయి కరుణనే సాధించుకుందామా ॥ 2 ॥ ॥ మా సాయి ॥

ఏ కాని ఎరుగని ఏక్ మాలిక్ అతడే



ఏ కాటికి కాపాడే ఆపద్బాంధవుడె ॥ 2 ॥
పిలిస్తే పలుకుత అన్నాడు దేవుడు ॥ 2 ॥
నీ శ్రద్ధ సాబూరి మెచ్చాడొదేవుడు

శ్రద్ధా సాబూరినే నెర్చుకుందామా
శ్రీసాయి ˊరుణనె సాధించుకుందాము ॥ 2 ॥ ॥ మా సాయి ॥
ఏపూట కాపూట భిక్షత్తినాడే
ఏ చింతనైనను చెరిపేసినాడే ॥ 2 ॥

తలిచావో కనిపిస్త అన్నాడే దేవుడు ॥ 2 ॥

నీ దాన ధర్మాన్ని మెచ్చాడొ దేవుడు

శ్రద్ధా సాబూరిని నేర్చుకుందాము
శ్రీసాయి కరుణనె సాధించుకుందాము ॥ 2 ॥ ॥ మా సాయి ॥

ఏ తోడు లేకుంటె నేనున్న అన్నాడు
ఏనాటికైనను నేనుంట నన్నాడు ॥ 2 ॥

విలపిస్తే మురిపిస్త అన్నాడె దేవుడు ॥ 2 ॥

శ్రద్ధా సాబూరినే నెర్చుకుందామా
శ్రీసాయి ˊరుణనె సాధించుకుందాము ॥ 2 ॥ ॥ మా సాయి ॥

## 402. నీ పాదదాసుడను

మదిలోన నామం పలుకని
నీ నామ స్మరణతొ నిండని ॥ 2 ॥

ఓం సాయని శ్రీ సాయని ॥ 2 ॥
అనునిత్యము సేవించని
నీ సేవకై జీవించని ॥ మదిలోన ॥

నీ కాలగోటినై అణగని
ఆ కాలిపాదమె కొలవని ॥ 2 ॥

కోదండరాముని పాదమె
గోవర్థనగిరి ధారివే
నీ చరణ కమలమైవాలని
నీ పాదములనె నంటని ॥ మదిలోన ॥

నీ పూజలో ఒక పువ్వునై
పూదండలో ఆధారమై ॥ 2 ॥

కోనేటి రాయుడె నీవని
కేదారినాథుడె నీవని
నీ పాద తీర్థమై తడవని
ఆ పాదములనే తడపని ॥ మదిలోన ॥



నీ శరణమె నే వేడితి
ఆ శరణకరమునె నమ్మితి ॥ 2 ॥

శరణాగతివి నీవేనని
కరుణించె దేవుడె నీవని
నీ పాదమె ఆశించితి
నీ పాదదాసుడ నంటిని ॥ మదిలోన ॥

## 403. నీవెగ

ఈ జన్మ నీవెగా దేవా ॥ 2 ॥
మరెన్ని జన్మలనైనా నీవేగ
రక్షించె భగవానుడు నీవెగ
శిక్ష తప్పించె భగవానుడె నీవేగ

సాయి సాయంటు స్మరియిస్తె చాలట
సర్వ కార్యములనె నెరవేరుస్తావట
సాయి నీ దయ పొగడలేనిదయ
సాయి నిను ఏమని పొగడమయ ॥ ఈ జన్మ ॥

ఒకే ఒక్కసారి నీవు కాపాడుమంటె
జన్మంతతోడుగా నీవె ఉంటావట

సాయి నీదె భారం అనుకున్నామంటె
పెనుభారమె నాకిమ్మని అడిగెవంట

సాయి నీదయ పొగడలేనిదయ
సాయి నిను ఏమని పొగడమయ ॥ ఈ జన్మ ॥

ఒకే ఒక్క రూపాయి ముడుపిచ్చినామె
పదిరెట్ల ఫలమునె మాకిస్తావంటా

సాయి నీవున్నావని అనుకున్నామంటే
అనుకున్నవన్ని నీవు తీరుస్తావంట

సాయి నీదయ పొగడలేనిదయ
సాయి నిను ఏమని పొగడమయ ॥ ఈ జన్మ ॥

ఏ చోటనైన నీవు ఉండాలనుకుంటే
మా కంటె ముందుగా నీవె ఉంటావట
ఏ కష్టమైన గట్టెక్కాలన్నా
సాయి నిన్ను మొక్కిన గట్టెక్కెనంటా

సాయి నీదయ పొగడలేనిదయ
సాయి నిను ఏమని పొగడమయ ॥ ఈ జన్మ ॥



## 404. నేనెక్కడ

నీవు చెంతనుండినా చెయ్యి పట్టుకుంటె
నే నడవుగలను నే నడవుగలను
నీ నామమె తలచి తలువగనె
మాట్లాడగలను నే పలుకగలను

నన్ను వదలి నీవుపోతే
నేనెక్కడొ కద ఓ దేవా
నీ దయలేని ఏనాడైన
నే నుండగలన ఓ సాయి

రాజాధిరాజా యోగి రాజ
శ్రీ సద్గురురాజ సాయిరాజా ॥ 2 ॥ ॥ నీవు ॥

నీ అందమైన రూపం చూసినాకనె
నే చూడగలను కళ్ళు తెరువగలను

సాయి అన్న మాట నా చెవి పడగనె
నీ వినగలను వినిపించగలను

నన్ను వదలి నీవుపోతే
నేనెక్కడొ కద ఓ దేవా
నీ దయలేని ఏనాడైన
నే నుండగలన ఓ సాయి

రాజాధిరాజా యోగి రాజ
శ్రీ సద్గురురాజ సాయిరాజా ॥ 2 ॥ ॥ నీవు ॥

నా చేతులెత్తి నిన్నె మొక్కగనె
నే నిలవుగలను ఎదురేగ గలను
నీ నిజపాదములనె కొలవగనె
నే గెలువగలను జీవించగలను

నన్ను వదలి నీవుపోతే
నేనెక్కడొ కద ఓ దేవా
నీ దయలేని ఏనాడైన
నే నుండగలన ఓ సాయి

రాజాధిరాజా యోగి రాజ
శ్రీ సద్గురురాజ సాయిరాజా ॥ 2 ॥ ॥ నీవు ॥

నిను పూజించినాకే నా ప్రాణం
తట్టుకున్నదిగ కొట్టుకుంటున్నదిగ
నాప్రాణానికి ప్రాణమె నీవు
నిను వదిలేనా నే బ్రతికేనా

నన్ను వదలి నీవుపోతే
నేనెక్కడొ కద ఓ దేవా
నీ దయలేని ఏనాడైన



నే నుండగలన ఓ సాయి

రాజాధిరాజా యోగి రాజ
శ్రీ సద్గురురాజ సాయిరాజా ॥ 2 ॥ ॥ నీవు ॥

## 405 విడువలేము

ద్వారకమాయిలో తెర తీయగనె సాయి దీవెన కనిపించె ॥2॥
ధునివెలిగిస్తు కరుణ చూపుతొ కొలువైనాడే శ్రీసాయె ॥2॥

శరణం -శరణం సాయి శరణం
అన్నావో సాయి కరుణ
స్మరణం స్మరణం సాయి నామం
స్మరియించావో సాయి కరుణ ॥ద్వారక॥

సటాక పట్టె సాయ వచ్చె
ధుని ముంగిట నిలుచున్నాడే ॥2॥
వేల జనులలో దాగిన దేదో
సాయి ఇట్టె కనిపెట్టె

శరణం - శరణం సాయి శరణం
అన్నావో సాయి కరుణ
స్మరణం స్మరణం సాయినామం
స్మరియించావో సాయి కరుణ ॥ద్వారక॥

సాయిని నమ్మిన వారందరికి
చూపించెనుగ సాయి కరుణ ॥2॥
ఏమి ఎరుగని వారందరికి
చూపించెనుగ సాయి మహిమ

శరణం - శరణం సాయి శరణం
అన్నావో సాయి కరుణ
స్మరణం స్మరణం సాయినామం
స్మరియించావో సాయి కరుణ ॥ద్వారక॥

చూసినవారికి చూడముచ్చటగ
కూర్చున్నాడే సాయి అక్కడ ॥2॥
అడిగిన వారిక కోరినట్లుగ
అభయమునిచ్చెనె సాయిదేవుడు

శరణం - శరణం సాయి శరణం
అన్నావో సాయి కరుణ
స్మరణం స్మరణం సాయినామం
స్మరియించావో సాయి కరుణ ॥ద్వారక॥

దీవెనె పొందిన వారందరు
తిరిగి వెళ్ళ లేకున్నారట
ద్వారక మాయిని విడువలేమని
దండాలెట్టి వేడేరట



శరణం - శరణం సాయి శరణం
అన్నావో సాయి కరుణ
స్మరణం స్మరణం సాయినామం
స్మరియించావో సాయి కరుణ ॥ద్వారక॥

15వ భాగం సమాప్తం

16వ భాగం ప్రారంభం

## 406 నీపూజ

నవమి పంచమి దశమీ ఏకాదశి నేడే
అయినా కానీ ॥ 2 ॥
నిను పూజించె ప్రతిదినమేగా ॥ 2 ॥
శుభమేగా ఆ దినమేగా

సద్గురు సాయి నిను పూజించిన
ప్రతిరోజు ఒక పండుగయేగా ॥ 2 ॥ ॥నవమి॥

ఆది సోమ మంగళ వారం
ఏరోజైన నేడే కానీ ॥ 2 ॥
వారం వజ్యం నీకా దేవా ॥ 2 ॥
ఏరోజైనను మంగళమేగా

సద్గురు సాయి నిను పూజించిన
ప్రతిరోజు ఒక పండగయేగా ॥ 2 ॥॥నవమి॥
గ్రహనక్షత్రమే అనుకూలముగా
ఉన్నా లేదా అయినా కానీ ॥2॥
అదిపతికా అడ్డులె దేవా ॥2॥
నిను పూజించిన దినమె జయముగా

సద్గురు సాయి నిను పూజించిన
ప్రతిరోజు ఒక పండుగమేగా ॥2॥ ॥నవమి॥



అమృత గడియెలే లేకున్నా
నిను పూజించే గడియేగ అమృతం ॥2॥
ప్రతి నామమేగ సుమధురమేగ ॥2॥
నిను పూజించిన దినమే మధురం

సద్గురు సాయి నిను పూజించిన
ప్రతి రోజు ఒక పండగమేగా ॥2॥ ॥నవమి॥

## 407 సాయినౌక

హైలెస్స - హైలొ - హైలెస్స ॥2॥

నావసాగి ముందుకు పోతున్నది
సంసార నౌక సాగి పోతున్నది ॥2॥
సాయి నామ స్మరణతో దాటుతున్నది సాయి కరుణ తెరచాపై కాపాడుతున్నది

సాయిని నమ్మి భారమే మోపి
సాయినామ స్మరణతో శక్తి చూపి
సాగిపోదాం -మనం సాగి పోదాం ॥2॥ ॥హైలెస్స॥

కొండ కోన ముందర అడ్డొచ్చిన
సాయి అండ నిండుగ ఉండగ భయమేలరా ॥2॥
ఎదురొచ్చె దేదైన ఏమి చేయులె
నౌక నడిపేవాడి సాయె పక్కనుంటె

సాయిని నమ్మి భరమె మోపి
సాయి నామ స్మరణతో శక్తి చూపి
సాగి పోదాం - మనం సాగి పోదాం ॥2॥ ॥హైలెస్స॥

చిమ్మ చీకటె అంతట చుట్టిన
సాయి నడిపె దారేగా చక్కానిగా ॥2॥
కరుణమయి సాయి అంత కనిపెట్టునులె
కనిపించని ఒడ్డునే చూపించునులె

సాయిని నమ్మి భారమె మోపి
సాయి నామ స్మరణతో శక్తి చూపి ॥2॥
సాగిపోదాం - మనం సాగీ పోదాం ॥2॥ ॥హైలెస్స॥

గాలివాన ముంచుకు వచ్చిన
గారడీల సాయె అడ్డుకుంటాడులె ॥2॥

సుడిగుండాలైన మమ్ము చుట్టలెవులే
సుడినె తిప్పెసాయి ఉన్నాడులే

సాయిని నమ్మి భరమే మోపి
సాయినామ స్మరణతో శక్తి చూపి ॥2॥
సాగి పోదాం - మనం సాగిపోదాం ॥2॥ ॥హైలెస్స॥



## 408 రేపు నీదెగ

నేటి పూజ నీదని - ఏనాటికీ నీవేనని ॥2॥
నిన్ను తలిచే వారిక ఏకాటికి నీకరుణెగా

గడిచెగా ఈ నాడెగ నిన్ను తలిచాననెగా ॥2॥
రెపు అన్నది నీదెగా
నీ చేతిలోన కరుణెగ

సాయిదేవ - సాయిదేవ
సాయిదేవ - సాయిదేవ ॥2॥ ॥నేటి॥

నిన్ను చూసీనాకనె
కనిపించెగా నాకనులెగా
సాయి అని పలికాననని
నాప్రాణమై నిలిచావుగా

నాటికి నానాటికి నన్నెంత ప్రేమగ చూసినావు
రేపు అన్నది నీదెగ
నీ చేతిలోన కరుణెగ

సాయిదే సాయిదేవ - సాయిదేవ సాయిదేవ ॥నేటి॥

నిన్ను కొలిచీనాననె
కృశించిన విశ్వాసమె

ధైర్యముగ నిలబడెనుగ
సాయి నిన్నె నమ్మెగా

అడుగున అడుగడుగునా
నన్ను కాపాడావుగా
రేపు అన్నది నీదేగ
నీ చేతిలోన కరుణెగ

సాయిదేవ సాయిదేవ - సాయిదేవ సాయిదేవ ॥నేటి॥

నిన్ను నమ్మినాకనె
మార్పులె కనిపించెగ
తీరిపోని ఆశలె
తీర్చినావు నివెగా

వేడగ నిను వేడినాని
వెంట తిరిగి నావుగా
రెపు అన్నది నీదేగ
నీచేతిలోన కరుణెగా

సాయిదేవ సాయిదేవ - సాయిదేవ సాయిదేవ ॥నేటి॥



## 409. సమాధి పువ్వులు

ఎంతొ ఎంతొ విలువైనవిగా
నీ సమాధిపై పువ్వులేగా
దక్కినోళ్ళు ధన్యులేగా ॥ 2 ॥
నీ దయనే చేజిక్కినోళ్ళుగా

జయ జయ శ్రీసద్గురుదేవా
జయగురు శ్రీసాయినాథాయ ॥ ఎంతొ ॥

అందుకున్న పువ్వులే కదా
ఆనందానికి దోహదమేగా ॥ 2 ॥

దోసిటలో పువ్వులే కదా ॥ 2 ॥
తీరని కోర్కె తీర్చెనుగా

జయ జయ శ్రీసద్గురుదేవా
జయగురు శ్రీ సాయినాథాయ ॥ ఎంతొ ॥

దాచుకున్న పువ్వలేగ
భరించలేని బాధతీర్చెగ ॥ 2 ॥

నీ సమాధి పువ్వులేగా ॥ 2 ॥
సమాధానమై సమస్య తీర్చెగా

జయ జయ శ్రీసద్గురుదేవా
జయగురు శ్రీ సాయినాథాయ ॥ ఎంతొ ॥

ప్రాప్తమైన పువ్వులేగా
ప్రారబ్ధాన్ని మార్చెనుగా ॥ 2 ॥

పవిత్రమైన నీ పువ్వులేగా ॥ 2 ॥
సాయి నీవిచ్చిన ఆశీస్సులేగా

జయ జయ శ్రీసద్గురుదేవా
జయగురు శ్రీ సాయినాథాయ ॥ ఎంతొ ॥

## 410. తమాషా

తాకితే తమాషయేగా
మారోగ నివారణమేగా ॥2॥

చూసిన చిత్రమేగా
నీశక్తి ఎంతదోగా

జయ జయ శ్రీసాయిదేవ
జయ మంగళ దాయకరూప ॥2॥

ఓశక్తి రూపా దేవా
నీ శక్తి ఎంతదోగా ॥తాకితే॥



మరణాన్ని తప్పించేవు
మరు జన్మసృష్టించేవు ॥2॥

తలిచావో పోయిన ప్రాణం
బ్రతికించె శక్తివి నీవెగ

జయ జయ శ్రీ సాయిదేవ
జయ మంగళ దాయక రూప ॥2॥ ॥తాకితే॥

కష్టాలను తరిమేసేవు
సుఖశాంతిని రప్పించేవు ॥2॥

అనుకుంటె గరళమె అయినా
అణిచేసె శక్తివి నీవు

జయ జయ శ్రీసాయిదేవ
జయ మంగళ దాయక రూప ॥తాకితే॥

గ్రహములనె మార్చేసేవు
అనుగ్రహించి చూసేవు ॥2॥

తలచుకుంటె ప్రళయమె అయినా
ఒడించె శక్తివి నీవు

జయ జయ శ్రీసాయిదేవా
జయ మంగళ దాయక రూప ॥తాకితే॥

## 411. అనుకుంటేనే కాదుకదా

ఒకసారి నిన్ను చూసాక
మరొకసారి నిన్నె చూడాలంటే

అనుకుంటెనే కాదు కదా..... ॥2॥
నీ అనుగ్రహమే కావాలి కదా ॥ఒక॥

శిరిడీకి మేము రావాలన్న
మా మొక్కు మేము తీర్చాలన్న ॥2॥

మొక్కితి మేమని కాదు కదా..... ॥2॥
నీ అనుగ్రహమే కావాలి కదా ॥ఒక॥

ధనముంటె నేమి నీ దయలేని
బలముంటె నేమి దైవబలం లేని ॥2॥

మా చేతిలోద ఓసాయీ..... ॥2॥
నీ అనుగ్రహమే కావాలి కదా ॥ఒక॥

పదవి ఉంటెనేమి నీ పిలుపురాని
పలుకుబడి ఏల నిను చూడలేక ॥2॥

శాశ్వతమేది కాదు కదా..... ॥2॥
నీ అనుగ్రహమే కావాలి కదా ॥ఒక॥



## 412. నిజం

నిజమె ప్రతిక్షణమె మము కాపాడెగా నీకరుణే ॥2॥
హే దీన బాంధవా... హే సాయినాధ ॥2॥ ॥నిజమె॥

సమస్యలె ఎదురైన ఆలోచన ఇస్తావు
అనుకున్నది ఆచరిస్తె అండగ నీవుంటావు । ।2॥

కనిపించె ప్రతిఘటనె
నీవు రాసిన రీతిగా గడిచే

హే దీన బాంధవా... హే సాయినాధ ॥2॥ ॥నిజమె॥
కష్టలెన్నొ పొడిచిన ధైర్యాన్ని ఇస్తావు
నిబ్బరముగ నిలబడితె నీడగ నీవుంటావు ॥2॥

ఎదురుకునె ప్రతి అడుగె
నీవు కురిపించె కరుణతో నడిచే

హే దీన బాంధవా ... హేసాయినాధ ॥2॥ ॥నిజమె॥

బాధ ఎంత బాధించిన ఓర్పునే ఇస్తావు
ఓర్చుకొని ఊరుకుంటె మాతోనె ఉంటావు ॥2॥

మరిపించె ప్రతి గడియే
నీవు మార్చిన విధముగా గడిచే

హే దీన బాంధవా... హే సాయినాధ ॥2॥ ॥నిజమె॥

## 413. శక్తి చక్రం

పట్టినావో..... వో......వో

పట్టినావో సాయి చరణములే
నీవు పట్టినావో సాయి చరణములే

చుట్టు కొనెనుగా సాయి శక్తియే నీ చుట్టు ॥2॥
చక్రమై తిరిగేనుగా నీ చుట్టు
సాయి రక్షయేగా నీకు ఎల్లప్పుడు ॥2॥ ॥పట్టి॥

వెంటాడె సాయి శక్తి నీవెంట
నీవు ఎక్కడుంటె సాయి శక్తి నీవెంట

చుట్టుచేరి నిను కప్పి కాపాడేనంట ॥2॥
చక్రమై తిరిగేనుగా నీ చుట్టు
సాయి రక్షయేగా నీకు ఎల్లప్పుడు ॥2॥ ॥పట్టి॥

పట్టుకున్న ఏలనాటి శని సైతం
నిన్ను వదిలించుకొని పోయేనంటా
చుట్టుకున్న పాపాలె తెగిపోయెనంటా ॥2॥

చక్రమై తిరిగేనుగా నీ చుట్టు
సాయి రక్షయేగా నీకు ఎల్లప్పుడు ॥2॥ ॥పట్టి॥



నమ్మినావో చరణములె శరణమెగా
సాయిశక్తియే నీకింక కవచమెగా ॥2॥
జరిగేది ఏదైన నీ మంచి కంటా ॥2॥

చక్రమై తిరిగేనుగా నీ చుట్టు
సాయి రక్షయేగా నీకు ఎల్లప్పుడు ॥2॥ ॥పట్టి॥

## 414. తెలియదు

నను కాపాడవ ఓదేవా
నీదయ చూపవ నాపైన ॥2॥
నిను నమ్మి ఉన్నాను కదా
నా కింకేమి తెలియదుగా ॥2॥

ఓసాయీ నీవె దిక్కు కదా
ఏ దిక్కులేని వాడినిగ ॥2॥ ॥నను॥

నీ నామమె నే నెరుగునుగా
నీ రూపమె నే నెరుగెనుగా
నీవె తప్ప ఎరుగను ఏమి
నాకింకెవ్వరు లేరు కదా

ఓసాయీ నీవె దిక్కు కదా
ఏ దిక్కులేని వాడినిగ ॥2॥ ॥నను॥

ఇది తప్పు ఒప్పని తెలియదుగా
నా తప్పులె దిద్దె వాడివిగా

బాధ్యత ఎంతటి బరువైన
నాభారమె నీదిగ ఓదేవ

ఓసాయీ నీవె దిక్కు కదా
ఏ దిక్కులేని వాడినిగ ॥2॥ ॥నను॥

నా కళ్ళనె తెరిపించవ దేవ
నా ధైర్యమె నీవై రావా

నిన్నె తలిచెద అన్ని మరిచెద

స్మరణం ఒకటే మార్గముగా
నీ స్మరణమె నాకు మార్గముగా

ఓసాయీ నీవె దిక్కు కదా
ఏ దిక్కులేని వాడినిగ ॥2॥ ॥నను॥



## 415. పూజకు రండి

రండి రండి పూజకు రండి
సాయిపాద పూజకుఏ రండి ॥2॥
పాదాలనె మొక్కుకు పొండి
పుణ్యమంత కట్టుకు పోండి

సాయి పాదం శరణమె నండి
మొక్కుకుంటె మోక్షమెనండి ॥రండి॥

సాయీ అని స్మరించుకొండి
పాపాలనె కడిగేయండి ॥2॥
సాయిపాదం తాకగ రండి
తాకి దీవెన లందుకొండి

సాయి పాదం శరణమె నండి
మొక్కుకుంటె మోక్షమెనండి ॥రండి॥

మహల్సాపతి వత్తిన పాదం
దాసగణు పట్టిన పాదం ॥2॥
నమ్మిన వారెందరోనండి
నమ్మి ధన్యులైనారండి

సాయి పాదం శరణమె నండి
మొక్కుకుంటె మోక్షమెనండి ॥రండి॥

దేవదేవుని పాదమెనండి
దయనిండుగ కప్పెకదండి ॥2॥
తలనాంచి మొక్కగరండి
తలచినవి తీరేనండి

సాయి పాదం శరణమె నండి
మొక్కుకుంటె మోక్షమెనండి ॥రండి॥

## 416. తెరవాలి

ఓ....... ఓ..... ఓ.... వో

కనులె తెరవాలి నీకై ఓసాయి
చూపె చూడాలి నిన్నె ఓసాయి
మనసె నిలవాలి నిలకడగ ఓ సాయి
నిలిచి తలవాలి నిన్నె ఓ సాయి

దేవా - ఓ దీనభాంధవ నాబాగ్యమ
సాయీ హే కరుణాకర నాప్రాణమా ॥కనులె॥

కన్నీళ్ళ ఇంకేన ఓదేవ



కనులారా చూసేన ఓసాయి ॥2॥
కంటిపాప చూసేన ఓ దేవా
కంటి నిండ నిండేనా ఓసాయి

దేవా - ఓ దీనభాంధవ నాబాగ్యమ
సాయీ హే కరుణాకర నాప్రాణమా ॥కనులె॥

రెప్పపాటి కునుకే మరువాలి
రెప్ప మూయక నిన్నె చూడాలి ॥2॥

మనసె నామాట వినునా ఓదేవ
మనసె నీవైపె మార్చవ ఓసాయి

దేవా - ఓ దీనభాంధవ నాబాగ్యమ
సాయీ హే కరుణాకర నాప్రాణమా ॥కనులె॥

మళ్ళించె మనసునె మార్చెయన
మరిపించె నీ స్మరణమె కరుణించవ ॥2॥
మాటరాని నామౌనమె పలికేన
సాయి నీ నామ మింకా పలికేన

దేవా - ఓ దీనభాంధవ నాబాగ్యమ
సాయీ హే కరుణాకర నాప్రాణమా ॥కనులె॥

## 417. జగమేసాయి

ఒకనామమా ఒక రూపమా

ఏ నామమె అయినా నీవేగ
ఏ రూపమె అయినా నీవేగ

నడిచే ఈ జగమేగా
ఈ జగ మే నీదిగ సాయి

గడిచెగ స్మరణముతోన
నీ నామ స్మరణముతోన

నడినేవాడివి నీవేగ
నడిపించె వాడివి నీవేగ ॥ఒక నామ॥

హరినీవే అనుకుంటే
శ్రీహరి నామమె అనుకుంటే
నారాయణుడివై కనిపించి
నారాయణ మంత్రమే నీవని ॥2॥

కనులె తెరిపించేవుగా
కనిపించేవు దేవుడిగా ॥ఒక నామ॥



అంతర్యామివి అనుకుంటే
సర్వాంతర్యామివి అనుకుంటే
లోపల నీవె కనిపించెదవు
వెలుపల వెలుగై వెలిగేవు ॥2॥

అంతయు నీవనిపించేవు
జగమంతయు నీవే కనిపించేవు ॥ఒక నామ॥

ఆపద్బాంధవ అనగనె
ఆపదలో అనుకుంటె
దేవుడిగ కనిపిస్తావు
దీనులనె రక్షించేవు
తలచిన పలికే నన్నావు
నీవున్నావని చూపేవు ॥ఒకనామ॥

## 418. అలంకరణ

ముచ్చటగ నిను అలంకరించుట
ఆనందమెగ ఓ సాయి
ఆందమైన నీ రూపం చూసిన ॥ 2 ॥
ఆనందమెగ ఓ సాయి

అనంతకోటి బ్రహ్మాండానికి
అనంతపద్మనాభుడివే ॥ 2 ॥
వేయిపడగల ఆదిశేషుని
పడగతొ కప్పెద ఓ సాయి ॥ ముచ్చట ॥

నవరత్నాలే తలంబ్రాలుగ
తలారా పోసెద ఓ సాయి
తురాయి తెచ్చి తలపై పెట్టి
తరించిపోయెద ఓ సాయి

అనంతకోటి బ్రహ్మాండానికి
అనంతపద్మనాభుడివే ॥2॥
వేయిపడగల ఆదిశేషుని
పడగతో కప్పెద ఓ సాయి ॥ముచ్చట॥

రంగురంగుల పల్లకితెచ్చి
పట్టు కంబళితో కప్పెద దేవ
పల్లకినిండా పులతో కప్పి
ఆహ్వానించెద ఓ సాయి

అనంతకోటి బ్రహ్మాండానికి
అనంతపద్మనాభుడివే ॥2॥
వేయిపడగల ఆదిశేషుని
పడగతో కప్పెద ఓ సాయి ॥ముచ్చట॥

పల్లకి చుట్టు ప్రదక్షిణ చేసి
దండాలెట్టెద ఓ సాయి
కట్టిన పూలు తెచ్చిన పల్లకి
తుంచివేయకు ఓ సాయి



అనంతకోటి బ్రహ్మాండానికి
అనంతపద్మనాభుడివే ॥2॥
వేయిపడగల ఆదిశేషుని
పడగతో కప్పెద ఓ సాయి ॥ముచ్చట॥

## 419. ధన్యుణ్ణి

ఎలాగొ ఎలాగొ
నను మెచ్చినావు
నా పూజ మెచ్చినావు

నే పెట్టిన దండం
నీవందుకున్నావు
నే తెచ్చిన దండ
నీవు వేసుకున్నావు

నను దీవించినావు
నన్ను ధన్యుణ్ణి చేసావు ॥ఎలాగొ॥

ఏ నాటినుండొ నే కాచుకున్నాను
నీ మెప్పుకోసం నే వేచివున్నాను ॥2॥
వేయి కన్నులతో ఎదురుచూసాను ॥2॥
రేయి పగలు మరచి నిన్నె కొలిచాను

నన్ను ధన్యుణ్ణిచేసావు ॥ఎలాగో॥

ఈనాటి కోసం ఇనాళ్ళు చూసాను
నా పూజఫలం నే నోచుకున్నాను ॥2॥

నోచుకున్న పూజ నివు మెచ్చగానే ॥2॥
సాయి అంతా నీవే కనిపిస్తున్నావు
నన్ను ధన్యుణ్ణి చేసావు ॥ఎలాగో॥

ఏ పూట కాపూట కాపాడే నీ పూజ
నీ పూజయేగా నాకీ అర్హత ॥2॥

సాయి నీ సన్నిధికి నను ఈడ్చినావు ॥2॥
నీ దరిలో నాకెన్నొ లీల్లన్ని చూపావు

నన్ను ధన్యుణ్ణి చేసావు ॥ఎలాగో॥



## 420. స్థితప్రజ్ఞుడు

నడయాడే దైవం భూవిపై
అదిగో అదిగో అదిగో ॥2॥

గోదావరి నాది దాటగనదిగో ॥2॥
శిరిడీపురములో అదిగో ॥నడయాడే॥

రండీ సాయని పిలిచారంటా
భక్తుల పిలుపుతో సాయిగ మారెగ

మారెగ మనిషిగ మమాత్ముడేగా ॥2॥
మాణిక్యముగా వెలిగెనుగా ॥నడయాడే॥

అనంతమైన భూమండలమె
ఆతని చేతిలో అణువేనంటా ॥2॥
తిరిగే మనిషిగ పరమాత్ముడిగా ॥2॥
స్థితప్రజ్ఞుడిగ వెలిగెనుగా ॥నడయాడే॥

చూడగ సాయిని తెలిసేనంటా
భక్తుల కోసమె దేవుడె దిగెనని ॥2॥

తీర్చిగ మనిషిగ భగవానుడెగా ॥2॥
ఆరని జ్యోతిగ వెలిగెనంటా ॥నడయాడే॥

## 421. ఒక పువ్వు

ఒక పువ్వు చాలున దేవా
నీ పాద పద్మములకు
బ్రహ్మవిష్ణు శివ పాదానికి
పుష్పమె తగునా సాయి

పూలమాల చాలున దేవ
దయనిండిన నీ హృదయానికి
ముక్కోటి దేవతలె ఒక్కటై
మూర్తీభవించిగ సాయిగ ॥ఒక పువ్వు॥

ఏ జన్మ పుణ్యమోగా
నీ పాదం తాకితిగా
ఏనాటి నీ దాసేడనొ
నన్ను హత్తుకున్నావే

ఈ చోట చాలు కదా
చాలనంత తృప్తియెగా
సాయి నీ పాదం వద్ద
నేనే ఒక పుష్పముగా ॥ఒక॥

కోరికలై కోరనీకుమా
నీ పాదం విడువనీకుమా
ఏ నాటికి నీ పాదంపై
వాడిపోని పువ్వునె కాని



ఈ చోటు చాలు కదా
చాలినంత తృప్తియెగా
సాయి నీ పాదం వద్ద
నేనే ఒక పుష్పముగాని ॥ఒక॥

ఏ నాటికి మరువకు నన్ను
నిను కొలిచే వారిలో ఒకడను
నా స్థానమునె మార్చకు
రాలిపోని నీ పాదములపై

ఈ చోటు చాలు కదా
చాలినంత తృప్తియెగా
సాయి నీ పాదం వద్ద
నేనే ఒక పుష్పముగా

## 422. ఎందరో

అబ్బా నా బాధ ఇది అనేవారు ఎందరో
బాబా నా కోర్కె ఇది కోరేవారు ఎందరో
విలపించేవారు ఎందరో
నిన్ను విసిగించెవారు ఎందరో ॥2॥ ॥అబ్బా॥

దయామయివి నీవని దరిచేరె ఎందరో
అడిగిన కాదనవని నీ దరి చేరె ఎందరో
విన్నపాలె వినిపించె రెందరో
వినుకోమని వేడెరెందరో ॥2॥ ॥అబ్బా॥

కంటి నిండ నీళ్ళతొ వచ్చెవారెందరొ
కనీళ్ళు కార్చి నిన్ను కరిగించె ఎందరొ
కరుణపొందె వారు ఎందరొ
కలతలె మరచినారు ఎందరొ ॥2॥ ॥అబ్బా॥

విరామమె లేక నిన్ను వేదించె రెందరొ
స్వలాభం కోసమే వచ్చెవారు కొందరు
కోరికలతోనె వచ్చెవాళ్ళు ఎందరో
కోరికోరిబాధించె వారెందరొ ॥2॥ ॥అబ్బా॥

## 423. ఉండలేనుగ

క్షణమైన సాయి నన్ను వదలి ఉండకు
క్షణకాలమె గగనముగా గడిచెగ దేవా ॥2॥

సాయి నిను చూడక నే నుండలేనుగా
సాయి నీ తోడులేక నే నుండలేనుగా
ఉండలేనుగా ఉండలేనుగా ॥2॥ ॥క్షణ॥

ఏ కాకిని నేనేమి చేయలేనుగా
ఒంటరిగా వుండాలంటే భయమేనుగా ॥2॥
సాయి నీవు రాకపోతె నాకు దిక్కు ఎవరుగా
సాయి నీవు లేకపోతె నేను బ్రతకలేనుగా
దిక్కు ఎవరుగా నే బ్రతకలేనుగా ॥2॥ ॥క్షణ॥



ఏ జ్ఞానము లేని అజ్ఞానుడను
లోకమంటెనె ఎరుగని అమాయకుడను ॥2॥
సాయి నీవు చూడపోతె నాకేమి తెలియదు
ఏమి తెలియదు నాకేమి తెలియదు ॥క్షణ॥

ఈనాడు నీవులేని లోటు తెలిసేను
ఏ నాటికి నీవే నా పాట్లు తీర్చేవుగ
సాయి నీవులేనిలోటు నన్ను ఏడిపించెగ
సాయి ఈ బాధ నేనింక ఓర్వలేనుగా
ఏడిపించెగా నే ఓర్వలేనింకా ॥2॥

## 424. ఇదేనా

ప్రారబ్ధమె ఇదెనా దేవా
వెంటాడెన నను ఓ దేవా
విడిపించుకోలేన దేవా
జన్మంత ఇంతేన దేవా

ఇది కర్మఫలితమా దేవా
ఇక లేదా నివారణ దేవా ॥2॥
చూస్తూనె ఉండేవా దేవా
సాయి రక్ష ఇదేనా దేవా ॥ప్రార॥

ఏ తప్పు నేర్వక పోయిన
మన్నించె మనసునె నేర్చిన ॥2॥
నలిగేనా జీవితమంతా
నలుదిక్కు బాధలతోనా

ఇది కర్మ ఫలితమా దేవా
ఇక లేద నివారణ దేవా ॥2॥
చూస్తూనే ఉండెవ దేవా
సాయిరక్ష ఇదేనా దేవా ॥ప్రార॥

ఈ జన్మలొ చేసిన పుణ్యం
గత జన్మ పాపమునె చెరపద
గతించినను విడులేనిద
విడిపోని బంధములేన

ఇది కర్మఫలితమా దేవా
ఇక లేద నివారణ దేవా
చూస్తూనె ఉండెవ దేవా
సాయి రక్ష ఇదేనా దేవా ॥ప్రార॥

నా కర్మయె పంజరమాయెన

నను బంధిగ బంధించేనా
అజ్ఞాతవాసమె ఇదియెనా
నే ఎగురలేని పక్షియెనా
ఇది కర్మ ఫలితమా దేవా



ఇక లేదా నివారణ దేవా
చూస్తూనే ఉండెవ దేవా
సాయిరక్ష ఇదేనా దేవా ॥ప్రార॥

## 425. చిన్నిమాట

ఓ చిన్ని మాటలోన పరమార్థం మున్నదోరన్న
భావాన్ని తెలుసుకోవాలన్నా
గురుపాదమే శరణము రన్నా

గురులేని మార్గం శూన్యమెరన్నా ॥2॥
ఆ శూన్యమేగ అజ్ఞానమురా
గురువెంచుకోర ఓరన్నా
గురుపాదమె శరణమెరన్నా ॥2॥ ॥ఓ చిన్ని॥

ఏ కొద్దిసేవలోనైన
కొండంత పుణ్యమున్నది రన్నా
పుణ్యాన్ని పొందాలన్నా
గురుపాద సేవ కోరుకోరన్నా

గురుసేవలేని శరీరమెందుకు ॥2॥
ప్రాణమున్న నిర్జీవమె అదేరా

గురువెంచుకోర ఓ రన్నా
గురుపాదమె శరణమె రన్నా ॥2॥ ॥ఓ చిన్ని॥

ఏ శాస్త్ర విద్యలోనైన
సంస్కారమున్నదో రన్నా
అభ్యాసం అవ్వాలన్నా
గురుబోధయె కావాలన్నా

గురువే బ్రహ్మం కదరా ఓరన్నా ॥2॥
గురులేని విద్య అబ్బున ఓరన్నా

గురువెంచుకోర ఓ రన్నా
గురుబోధ వినర ఓరన్నా ॥2॥ ॥ఓ చిన్ని॥

ఏ చిన్ని ప్రాణిలోనైన
పరమాత్మ ఉన్నదోరన్నా

పరిజ్ఞానివికావాలన్నా
గురుదారిలోన నడవాలన్నా

గురుచెప్పె మాట వేదమేరన్నా ॥2॥
గురులేని బ్రతుకు బ్రతికిన ఓరన్నా

గురువెంచుకోర ఓరన్నా
జ్ఞానిగ మారర ఓరన్నా ॥2॥ ॥ఓ చిన్ని॥



## 426. రంగసాయి (పావనం)

రావోయి రావోయి రంగసాయి
మా రంగసాయి
మా ఇంటినే పావనం చేయవోయి ॥2॥

ఆనాడు నడిచావు మా ఇంటినా
మా కంటి ముందట
ఈనాడు వేచాను నీరాకకై
మా ఇంటి ముంగట ॥రావోయి॥

కాకడారతిచ్చాము శ్రీసాయికి
శ్రీశిరిడిసాయికి
హారతినె అందుకో గురుదేవరా
సద్గురుదేవరా

ఆనాడు అద్దినావు హారతినీవు
మా కళ్ళకు నీవు
ఈనాడు తెరిచాము మా కళ్ళనె
నీ దీవెనలకే ॥రావోయి॥

పిడికిట అక్షింతలె పట్టినామయ
చేపట్టినామయ
ఆశీర్వదించరావ ప్రేమానంద
సాయి ప్రేమానంద

ఆనాడు పెట్టినావు ఊదిని నీవు
మా నుదటనె నీవు
ఈనాడు నెగ్గినాము భారములనె
నీ అభయము వలనే ॥రావోయి॥

సాయిపూజ చేసినాము, భక్తిశ్రద్ధలతో
సాయి దయాశక్తితో
సాయినే చూడరావ యోగిరాజా
సహజయోగి రాజా

ఆనాడు ఇచ్చినావు సాయితీర్థం
పంచామృత తీర్థం
ఈనాడు చూసినాము మహిమలెన్నో
నీ కృపాకరుణతో ॥రావోయి॥

## 427. తలచిన జరిగే ఈనాడే

ఓం సాయి సాయని తలచిన
తలచేవి ఏవి అయినా
జరిగేగా ఈనాడెగ

అనుక్షణమే నామస్మరణతో
అనుకున్నది అన్ని తీరెనుగ
అనుకోనివె అయినా తీరెనుగా



శ్రీసాయి నామం, రక్షయెగా
శరణాగతుడేగా సాయిగా ॥2॥ ॥ఓం॥

అపరాధం ఎంతగ చేసిన
మన్నించేవాడే సాయిగ
శ్రీసాయినాథు శరణమెగ

అను నిత్యం నామ స్మరణతో
గడచిన పాపం పోయెనుగ
గతజన్మ పాపం వీడెనుగ

శ్రీసాయి నామం రక్షయెగా
శరణాగతుడేగా సాయిగా ॥2॥ ॥ఓం॥

ఉపకారం ఎంతగ చేసిన
ప్రేమించేవాడి సాయెగా
శ్రీసాయి కరుణయె దక్కెనుగ
జరిగేను ఇంకా మంచియెన
ఇక జన్మంత పుణ్యముయేగ

శ్రీసాయి నామం రక్షయెగా
శరణాగతుడేగా సాయిగా ॥2॥ ॥ఓం॥

ఆరాధనె ఎంతగ చేసినా
అనుగ్రహమన్నది సాయిదెగా
శ్రీసాయిని నమ్మిన వారికిగా
అనుదినము స్మరణమె చేయగ
మరణమె అయినా తప్పెనుగ
అమరజీవిగ వెలిగెనుగా

శ్రీసాయినామం రక్షయెగా
శరణాగతుడేగా సాయిగా ॥2॥ ॥ఓం॥

## 428. అనుకో సాయి

ఫకీరు ఉన్నాడు దారి చూపుతనన్నాడు
నేనుండగ భయమెందుకన్నాడు
అనుకో సాయి నీ ముందర నేనన్నాడు
అన్నమాట నిలబెట్టెదన్నాడు
అనుకున్నవి తీర్చేస్తానన్నానడు ॥2॥ ॥ఫకీరు॥

ఫకీరు ఉన్నాడు బాధ చెప్పుకోమన్నాడు
నన్ను నమ్మినోళ్ళ బాధ నాదన్నాడు
నమ్మవా నన్ను నీతో డన్నాడు
నముకున్నవారికి కనిపిస్తానన్నాడు
కనిపెట్టి నీ ఇంట నేనున్నానన్నాడు ॥2॥ ॥ఫకీరు॥



ఫకీరు ఉన్నాడు మాట్లాడెదనన్నాడు
నన్ను శరణువేడిన వింటానన్నాడు
వినుకోమంటు జవాబునె పలికేను
కాచుకున్నవారికి పలికెదనన్నాడు
ఆపదలొ ఉన్నవార్ని పలకరిస్తనన్నాడు ॥2॥ ॥ఫకీరు॥

ఫకీరు ఉన్నాడు భయపడకుమన్నాడు
నన్ను కొలిచెవారిపై నా దృష్టి అన్నాడు
చూసావొ నావైపు నే చూస్తానన్నాడు
కనురెప్పనైన మూయనన్నాడు
కలకాలం కాపాడుతానన్నాడు ॥2॥ ॥ఫకీరు॥

## 429. అనుమతి

రావాలన్నా పోవాలన్నా
శిరిడిలో నిన్నె చూడాలన్నా
విడువాలన్నా వదలాలన్న
శిరిడిలో నిన్నె వదలాలన్న

ఆనతి నీదెగ సాయి ప్రభు
అనుమతి నీదెగ సాయిప్రభు

ప్రభూ... పాహిమాం ప్రభు
పాహిమాం ప్రభు ... పాహిమాం ప్రభు ॥రావా॥

చూడనివారె చూడాలన్నా
చూసినవారికి తృప్తికావాలన్న
వచ్చేవారికి పోయెవారికి
అనుకున్నవి నెరవేరాలన్న

ఆనతి నీదెగ సాయి ప్రభు
అనుమతి నీవేగ సాయి ప్రభు

ప్రభు ... పాహిమాం ప్రభు
పాహిమాం ప్రభు ... పాహిమాం ప్రభు ॥రావాలన్న॥

అడగాలని అడుగెట్టినవాళ్ళకి
అడుగడుగున ఆశించెవారికి
అడిగినవారికి కోరినవారికి
అడిగినవి నెరవేరాలన్నా

ఆనతి నీదిగ సాయి ప్రభు
అనుమతి నీదెగ సాయి ప్రభు

ప్రభు ... పాహిమాం ప్రభు
పాహిమాం ప్రభు ... పాహిమాం ప్రభు ॥రావా॥

దరిచేరకనె నీ దయ పొందిరి
దరిచేరినను నీ దయకై వేచె



తలచినవారికి వచ్చినవారికి
దయతో వారినె కరుణించాలన్నా

ఆనతి నీదెగ సాయి ప్రభు
అనుమతి నీదెగ సాయి ప్రభు

ప్రభూ... పాహిమాం ప్రభు
పాహిమాం ప్రభు ... పాహిమాం ప్రభు ॥రావా॥

## 430. బొమ్మ

నిమిత్తుడను నీ చేతిలో బొమ్మను
ప్రాణం పోసి వదిలావు
ఆడించావు ఒక ఆటని నీవు

అలసితిగ ఈ ఆటలో నేను
ఆడలేనుగా ఓ దేవా
నన్ ఆడించగ రాలేవా సాయి ॥నిమి॥

సజీవుడను నీ చేతిలోరాతను
నా తలరాతనె రాసీనావు
జరిగేది నీకె తెలుసునుగా

ఓడితిగా ఈ ఆటలా నేను
ఓర్వలేనుగా ఓ దేవా

నన్ ఓదార్చగ రాలేవ సాయి ॥నిమి॥
అశక్తుడను నీ శక్తిలో అణువును
రూపం దిద్ది విసిరావు
అందాన్నె తుడిచేవాడివి నీవు

తెలిసేగా శాశ్వతమేది కాదు
నిలువలేనుగా ఓ దావా
నన్ నడిపించగ రాలేవా సాయి ॥నిమి॥

అభాగ్యుడను నీ ఆటలో పాత్రను
వేషం వేసి పంపావు
నటించావు ఒక పాత్రనె నీవు
వేయలేను ఈ వేషమో నేను
నటనరాదుగ ఓ దేవా
నన్ గెలిపించగ రాలేవా సాయి ॥నిమి॥

## 431. ధనమా ? దైవమా ?

ఏమది మరి నామది
పరిపరి విధముల పరుగిడినదీ
అపవ నను మార్చావా
మళ్ళించవ శ్రీసాయి దేవా

ధనమే మూలం కాదుకదా
దైవం ఎంత గొప్పదిగా



అవునని నిజమేనని
నిరూపించిన నా కను తెరిపించని ॥2॥ ॥ఏమది॥

ఏదిగ విలువైనదిగ
వెలకట్టలేనిది కనిపెట్టిగా
నీవెగ నిలిచేవుగా
నిజమేమిటో నాకే తెలియని

ధనముతో దొరకనిదే దైవం
ఆ దైవం ఎంతో గొప్పదని

అవునని నిజమేనని
నిరుపించని నా కను తెరిపించని ॥2॥ ॥ఏమది॥

లేదుగ చూపించరుగా
శక్తికి మించినదే దైవముగా
నీవెగ మహాశక్తివిగా
నీ శక్తితో జరగనిదేది

ధనమే కాదుగ జీవితమని
జీవితమంటె దైవమని

అవునని నిజమేనని
నిరూపించని నా కనుతెరిపించని ॥2॥ ॥ఏమది॥
రారుగ తోడెవ్వరుగా

ధనమంత కరిగేని తెలిసాక
నీవెగ కనిపెట్టేవుగా
ఆపదలె అడ్డుకొనేవుగా
ధనమే సర్వం కాదుకద
సర్వేశ్వరుడే శరణమని

అవునని నిజమేనని
నిరూపించని నాకను తెరిపించని ॥2॥ ॥ఏమది॥

## 432. ఆశాజీవులం

అనుకుంటేనే చాలునా
అనుకున్నవి నెరవేరేనా
అనుగ్రహమే కావాలిగా ॥2॥

ఎంతెంతో ... దయామయి
మనసాయి ఉన్నాడు
వేడుకునేవి తీర్చేందుకె
తానున్నా నన్నాడు ॥2॥
॥అనుకుంటేనే॥

ఆశాజీవులం మనమేగా
ఆశతో బ్రతికే వాళ్ళమెగా ॥2॥
ఆశ నిరాశగ మారొదన్న ॥2॥
ఆశయాలె నెరవేరాలన్నా
ఎంతెంతో ... దయామయి
మనసాయి ఉన్నాడు
వేడుకునేవి తీర్చేందుకె



తానున్నా నన్నాడు ॥2॥
॥అనుకుంటేనే॥

సామాన్యమైన వాళ్ళమెగ
సామాన్య బ్రతుకులె మనవిగా ॥2॥

అసాధ్యం సాధ్యం కావాలన్నా ॥2॥
సాధించనవి పొందాలన్నా

ఎంతెంతో ... దయామయి
మనసాయి ఉన్నాడు
వేడుకునేవి తీర్చేందుకె
తానున్నా నన్నాడు ॥2॥
॥అనుకుంటేనే॥

ప్రాణమున్న జీవులమెగా
ప్రాణతీపితో బ్రతికెముగా ॥2॥

అపాయము మాయం అవాలన్నా ॥2॥
మృత్యువునె తప్పించాలన్నా

ఎంతెంతో ... దయామయి
మనసాయి ఉన్నాడు
వేడుకునేవి తీర్చేందుకె
తానున్నా నన్నాడు ॥2॥
॥అనుకుంటేనే॥

*16వ భాగం సమాప్తం*

17వ భాగం

# 433. శుభమే

నిదురలేచి లేవగానే నా కనులే తెరువగనే ॥ 2 ॥
నా ఎదుటన నీవె కనిపించగనె
నా చేతులె జోడించి నిను మొక్కగనె
నేడే నాకిక శుభమే శుభమే

సాయి నిను చూడగనె శుభమె శుభమె
నిను తలచిన శుభమె శుభమె ॥ నిదుర ॥

నుదుట ఊదినె దిద్ది గంధము నద్ది
తిలకమెపెట్టి స్మరణమె చేసి
నా కనులే నే మూసి
నిను నిండుగ నే తలచి
తలచిన హృదయమె తెరిచిచూడగ ॥ 2 ॥
కనిపించేది శుభమే శుభమే

సాయి నిను చూడగనె శుభమె శుభమె
నిను తలచిన శుభమె శుభమె ॥ నిదుర ॥



ఎదుట నిను చూస్తూ ధ్యానమె చేస్తు
పూజించె పుష్పములే వేస్తూ
నామాటే నీ వైతే
నిను నిండుగ నే పిలచీ
పిలిచిన స్వరమే తెరచి వినగనె ॥ 2 ॥
వినిపించేది శుభమే శుభమే

సాయి నిను చూడగనె శుభమె శుభమె
నిను తలచిన శుభమె శుభమె ॥ నిదుర ॥

జరిగే ఈ రోజే నీదని తలచి
జరగాలి అంతా మంచిగ అనుకొని
నే ప్రార్థించని నిన్నె
నిను నిండుగ నే కొలచి
తలచిన ప్రార్థన విన్నవించగనె
జరిగేదంతా శుభమే శుభమే

సాయి నిను చూడగనె శుభమె శుభమె
నిను తలచిన శుభమె శుభమె ॥ నిదుర ॥

# 434.ఇంటిలో ఇలవేల్పు

శిరిడిలోన కొలువైన ఓ సాయి
మా ఇంటిలోన ఇలవేలుపు నీవేగా ॥ 2 ॥

ఉన్నావుగా కనుగొన్నావుగా
గడపదాటనన్నావుగ
కరుణ చూపుతున్నావుగ ॥ 2 ॥ ॥ శిరిడి ॥

అందనంత దూరంలో ఉన్నావనుకోముగ
అందినంత చేరువలో నీవె ఉన్నావుగ ॥ 2 ॥

ఉన్నావుగ వెలుగైనావుగ
మాలోన నిండి ఉండి
నటన ఆడుతున్నావుగా ॥ శిరిడి ॥

అనుకున్నావు తీరవని సందేహం పడముగ
అనుకున్నవి తీర్చేందుకు నీవు ఉన్నావుగా ॥ 2 ॥

ఉన్నావుగా వినుకున్నావుగా
మాతోనె తిరుగుతునె
మాలోన ఉన్నావుగా ॥ శిరిడి ॥



పొందినవెన్నొ మరువని నీ జ్ఞాపకాలెగ
పొందుతున్న వెన్నొన్నొ ఋణమెతీర్చలేనివిగ ॥ 2 ॥
ఉన్నావుగ అనుకున్నావుగా
మా భారమే నీదనుకొని
మమ్ము చూస్తున్నావుగా

# 435. నీ లీలలు

ఏ గుడిలోనైన నీవుండి
ఏ మూర్తి చూడ నీవనుకొని
కనిపించె ప్రతిమూర్తి... నీలాగా

నిలువెల్ల తెల్లబోతి నినుచూడ

ఓ సాయి లీలలెన్నొ
నీ లీలలింక ఎన్నెన్నొ ॥ 2 ॥ ॥ ఏ గుడి ॥

గుడిలోన దీపం వెలిగించి
గుడిగంటనె మ్రోగించి ॥ 2 ॥

వినిపించె ప్రతిధ్వనియే నీ నామం

ఒళ్ళంతా పులకరించె నే వినగ

ఓ సాయి లీలలెన్నొ
నీ లీలలింక ఎన్నెన్నొ ॥ 2 ॥ ॥ ఏ గుడి ॥

నిలువెత్తు మూర్తి చూడగనె
నిలకడతో నే చూడగనె ॥ 2 ॥

కదిలేగా నీ దృష్టి నా పైనా
కనులేమో మైకం పొందె
నినుచూడ

ఓ సాయి లీలలెన్నొ
నీలీలలింక ఎన్నెన్నొ ॥ 2 ॥ ॥ ఏ గుడి ॥

కనువిందు కలిగె నీ అందం
ఆనందంతో చూడగనె ॥ 2 ॥

సుగంధ పరిమళ సువాసనలె వెదజల్లు
ఒళ్ళంతా తుళ్ళి పడెనె నినుచూడ

ఓ సాయి లీలలెన్నొ
నీ లీలలింక ఎన్నెన్నొ ॥ 2 ॥ ॥ ఏ గుడి ॥



# 436. తీరం

నీ ప్రేమసాగర తీరమున
నడిచాగా నీ దయతో దేవా
సాయి సాయీ అని స్మరియిస్తూ
గడిపాగా కాలమె ఓ దేవా ॥ నీ ప్రేమ ॥

నను ఎంచుకున్నావుగ ఓ దేవా
కరుణించినావుగ ఓ దేవా ॥ 2 ॥

నీవిచ్చిన స్థానం నిలబెట్టి
నిలబడత సాయి నిను నమ్మి ॥ నీ ప్రేమ ॥

నీ సన్నిధియే నా పెన్నిదని
దయచూపేవాడివి నీవని ॥ 2 ॥
నీ తొటలో పెరిగిన పువ్వులలో
ఒక పువ్వుగ పూసి పెంచితివి ॥ నీ ప్రేమ ॥

ఏ దారి ఎటు మరలి పోవునో
నే దారినె తప్పిపోయెనో ॥ 2 ॥
నీ వే నాతోడుగ కనిపెట్టి
సద్గురువై దారిని చూపాలి ॥ నీ ప్రేమ ॥

# 437. అదిగో

హే దీనదయాళూ – హే కరుణాలోల
ఆశ్రితరక్ష – శిరిడీనివాసా ॥ 2 ॥

అదిగో అల్లదిగో కనిపించె పురము
శ్రీసాయినాధుని శిరిడీపురము

శ్రీ పాండురంగడి పండరిపురము
పండరినాధుని కొలువైనపురము

హే పాండురంగ హే సాయిరంగ
శ్రీరంగనాథ శ్రీసాయినాథ ॥ హే దేవ ॥

గోదావరి నది దాటగనదిగో
గోవింద సాయి గోపురం అదిగో
శ్రీమన్నారాయుని వైకుంఠంపురమె
శ్రీసాయినాధుని ద్వారకామాయి

హే సత్యనారాయణ హే వాసుదేవ
శ్రీవేంకటసాయిశ్రీసాయినాథ ॥ హే దీన ॥



ఎగిసే పతాకమె మసీదుపైన
నిత్యాగ్ని హోమం వెలిగే మసీదున

శ్రీపార్థసారథి బృందావనమె
శ్రీసాయినాథుని లెండీవనమె

హేకృష్ణసాయి హే మరళీధారి
శ్రీద్వారకమాయి శ్రీసాయినాథ ॥ హే దీన ॥

## 438. ఎన్నాళ్ళు

ఎన్నాళ్ళు ఎన్నాళ్ళు ఇంకెన్నినాళ్ళు
ఎన్నినాళ్ళని వేచేను
ఇంకెంత కాలమని ఆగెను
ఓర్పునే కోలిపోయెను ॥ 2 ॥
ఓర్వలేక నిన్నె అడిగాను ॥ ఎన్నాళ్ళు ॥

గురువారాలెన్నొ వేచాను
గురుసాయి కోసం చూసాను
వారాలు తిరిగి పోయినను
వారం, వారం నే చూసాను
ఓర్పునే కోలిపోయాను ॥ 2 ॥
ఓర్వలేక నిన్నె అడిగాను ॥ ఎన్నాళ్ళు ॥

అదిగో సాయిని పిలిచానంటే
ఇదిగో సాయి వచ్చెనంటారు
తలచిన పలుకక పోయినను
తలచి తలచి నే చూసాను
ఓర్పునే కోలిపోయాను ॥ 2 ॥
ఓర్వలేక నిన్నె అడిగాను ॥ ఎన్నాళ్ళు ॥

హారతి పాటలు పాడినామంటే
హారతి అందుకుంటావట



పాడిన పాటలు వినమన్నాను
పాడి పాడి నే చూసాను
ఓర్పునే కోలిపోయాను ॥ 2 ॥
F~Þ.Bh x<ß J _ Qê# ° II Z<ŒE Ã¤ II

## 439. నీ మాట

అన్న నీ మాట నిజమాయెగా
అన్నవన్ని ఋజువాయేగా ॥ 2 ॥

సాయీ నీవెంత మహనీయుడవో
నీ మహిమేగా మహనీయముగా ॥ అన్న ॥
ఆనాడు అన్నావు నీ భక్తులతోన
నా భక్తులకెపుడు లోటుండదని

ఈనాడు చూసాము నిను నమ్మిన ఇంట ॥ 2 ॥
పాడచూపుదుగా లేమి అనుమాట ॥ అన్న ॥

అన్నావుగా సాయి నీ వందరితోన
నాయందు ఎవరి దృష్టి కలదో తెలుసని

ఈనాడు చూసాము నిను కొలచిన ఇంట ॥ 2 ॥
వినిపించరుగా కరువన్నమాట ॥ అన్న ॥
ఆనాటి నీ మాట నీవన్న మాట
నన్ను శరణ అన్నవారికి నా రక్ష అన్నావు

ఈనాడు చూసాము నిను తలచిన ఇంట ॥ 2 ॥
అనిపించదుగా భయమన్నదిక ॥ అన్న ॥

## 440.దాత

యాచకులు మేమేగా
యాచించాము ఎల్లపుడేగా ॥ 2 ॥

దాతవు నీవేగా ॥ 2 ॥
దానము చేసెవాడివిగా

యోగం ధ్యానం జ్ఞానం
విజ్ఞానం దానం నీదిగ ॥ 2 ॥

సద్గురు సాయీ నీవేగ
సర్వేశ్వరుడు నీవేగ ॥ 2 ॥ ॥ యోగ ॥

ఆశ్రితులం మేమేగా
ఆశించేము ఎల్లప్పుడేగా ॥ 2 ॥

రాజువూ నీవేగా
రారాజువు నీవేగా
కటాక్షం కురిపించేవుగా



ధనం ధాన్యం భాగ్యం
అభాగ్యుల రక్షణ నీవేగా
సద్గురుసాయి నీవేగా
సర్వేశ్వరుడు నీవేగా ॥ 2 ॥ ॥ యాచ ॥

అర్చకులు మేమేగా
నిర్భయమునె వేడే వాళ్ళమేగా ॥ 2 ॥

మహాబలి నీవేగ ॥ 2 ॥
రక్షణ కలిపించేవుగా

ధైర్యం సాహసం జయం
విజయానికి మూలం నీవేగ

సద్గురుసాయి నీవేగ
సర్వేశ్వరుడు నీవేగ ॥ 2 ॥ ॥ యాచ ॥

శ్రామికులు మేమెగ
శరణం కోరేవాళ్ళమేగా ॥ 2 ॥

యజమానివి నీవేగా ॥ 2 ॥
కరుణించెది నీవేగా
శ్రద్ధా భక్తి శక్తి
ఆసక్తి నిచ్చేది నీవేగా ॥ 2 ॥

సద్గురుసాయి నీవేగా
సర్వేశ్వరుడు నీవేగ ॥ 2 ॥ ॥ యాచ ॥

## 441. దేవుడున్నాడు

ఇందుగలననుకోనా దేవా
నీవు ఎందులేవయ్య సాయిదేవా ॥ 2 ॥
ఎక్కడని వెతికేది ఎంతగని చూసేది
సర్వాంతర్యామియు తెలిసి
నీవు సర్వాంతర్యామివని ఎరిగి

ఏమూల నీవు లేవు దేవా
నీవు లేనె లేవన్న మాట తప్పుగా ॥ 2 ॥
నీవులేని నిముషమైనా
కదలదు ముందుకు

జగమెరిగిన సత్యమేగా
సత్యం శివం సాయి యేగా ॥ ఇందు ॥

భక్తిలేనివాడి కళ్ళు చూసేనా
నిన్నే కంటితోన కనిపెట్టి కొలిచేనా ॥ 2 ॥



నమ్మికొలవనివాడు
కళ్ళున్న కబోదిగా
కనిపించెదంత అంధకారమెగా ॥ 2 ॥ ॥ ఇందు ॥

రాని ఆపద నెంచి భయపడెవాడికి
లేడు దేవుడన్న ధైర్యం ఎక్కడిదో ॥ 2 ॥

కళ్లు తెరువనివాడు
ఏళ్ళు గడచినగాని
కనిపించెదంత అంధకారమేగా ॥ 2 ॥ ॥ ఇందు ॥

శ్రద్ధలేనివాడి మనసు ఎరిగెనా
నిన్నె నిండు మనసుతోన తలిచెనా

సాయి తలువనివాడి
జన్మసార్థకమగునా
కనిపించెదంత అంధకారమేగా ॥ 2 ॥ ॥ ఇందు ॥

# 442. శ్రద్ధా భక్తి క్ష సాయి

మెప్పించూ సాయినే నీ శ్రద్ధతోన
రప్పించూ నీ యింటనే భక్తితోన ॥ 2 ॥

నెగ్గావనిపించు సాయి శ్రద్ధాభక్తిపరీక్షన
అనిపించు సాయికి నిజభక్తుడు నీవిక ॥ మెప్పించు ॥

శ్రద్ధతో సాధన నేర్చినారు ఎందరో
భక్తితోన దైవాన్నె చూసినారు ఎందరో ॥ 2 ॥

సాయి నమ్ముకున్నవాళ్ళు
నేర్చినారు ఎన్నెన్నో
భక్తి శ్రద్ధలే నేర్చి సుఖించినారు ఎందరో ॥ మెప్పించు॥

శ్రద్ధభక్తినేర్చినావొ సాయి నీ వాడెగ
సాయి నీ ఇంటిలోన కొలువై ఉండేనుగ ॥ 2 ॥

సాయి నమ్ముకున్నవాళ్ళు
సాయినె చూసేరుగ
భక్తి శ్రద్ధలతోన
సాయినె కొలిచారుగా ॥ మెప్పించు ॥



# 443. అనుకోని

ఇంకా ఇంకా స్మరించనీ ॥ 2 ॥
నీ నామం స్మరించని
అనుకోని సాయి అని
అనుదినము గడువని

నీ నామం స్మరించనీ ...
నిన్నె ... నమ్ముకొని ॥ ఇంకా ॥

నిదురలోనైన నే మెలుకువలోనైన
మనసులోనైన మాట విప్పిపలుకైనా
అనుకోని సాయి అని నీ నామం తలువని ॥ 2 ॥

నీ నామం స్మరించనీ...
నీవే నా దేవుడని ॥ ఇంకా ॥

ఒకరి మెప్పుకోసమా ? నా గొప్పుకోసమో
కాదుగ ఈ స్మరణం నీ శరణమే కోసం ॥ 2 ॥

నీ నామం శరణమని...
నీ చరణమె నమ్మని ॥ ఇంకా ॥

కష్టాలలోనైన కన్నీరు కారుతున్న
సంతోషమైన సంబరాలె ఎన్నైనా ॥ 2 ॥

అనుకోని సాయి అని నీ నామం రక్ష అని ॥ 2 ॥
నీ నామం స్మరించని...
స్మరిస్తేనే శాంతి అని ॥ ఇంకా ॥

## 444. కలియుగదైవం

ద్వారకమందిర సాయీశ్వరా
సుందర శ్రీధర శిరిడీవాస
శిరిడీపురి జగన్నాధీశ్వర
సర్వేశ్వర సాయీ ఈశ్వరా ॥ ద్వారక ॥

ద్వారకమాయి నీ ఒడి చేరి
శరణమె వేడేది ఎందరో ॥ 2 ॥

ఏ దీనుడను కాదనవూ అని
కరుణించేవని ఎందరో
నిన్నె స్మరియిస్తూ నీదరి చేరగ
ఆదరించిన శ్రీమహాదేవ ॥ ద్వారక ॥

కలియుగ దైవమె నీవే అనిరి
కరుణామయుడే నీవని ఎరిగి ॥ 2 ॥
భక్తులె ప్రేమను ముడుపుగ గట్టి



నీ గుడి చేరిరి ఎందరో
నిను పూజించె
నీ భక్తులను
ప్రేమించిన శ్రీసాయీరామ ॥ ద్వారక ॥

సద్గురు సాయి నీ దయకోరి
దర్శించిరి నలుదిక్కులు నుండి ॥ 2 ॥

భూమండలముకె భూపతినీవని
అధిపతి నీవని నినుచేరి

నిను సేవించే
నీ సేవకులకు
సద్గురువైన సాయిబాబా ॥ ద్వారక ॥

## 445. జైజైలు

ఓం సాయి శ్రీసాయి జై జై జై జై శ్రీసాయి ॥ 2 ॥

జై కొట్టి నామయ్య శ్రీసాయి
నీకు జై జై లె అన్నాము శ్రీసాయి ॥ 2 ॥
జాగారం చేసాను శ్రీసాయీ

నీ నామమె తలిచాము శ్రీసాయి

ఓం సాయి శ్రీసాయి జై జై జై జై శ్రీసాయి ॥ 2 ॥

సబ్‌కా మాలిక్ ఏక్ హై
ఓ మాలిక్ మేరా సాయీ హై ॥ 2 ॥

నింగిలోని చందమామె మాకు సాక్ష్యం
ఆ నింగిలోని తారలన్ని మాకు సాక్ష్యం ॥ 2 ॥

రేయంత నిన్నె తలిచాము
ఓం సాయి అంటూ పలికాము ॥ 2 ॥

కునుకే తీయక పిలిచాము

ఓం సాయి శ్రీ సాయి జై జై జై జై శ్రీసాయి

సబ్‌కా మాలిక్ ఏక్ హై
ఓ మాలిక్ మేరా సాయి హై ॥ 2 ॥ ॥ జైకొట్టి ॥

చిమ్మచీకటంతా మమ్మ చూసే
ఆ చల్లనైన గాలి కూడా మమ్మచూసే ॥ 2 ॥



తెల్లవారు నిన్నె కొలిచాము
శ్రీసాయి అంటు స్మరించాము ॥ 2 ॥
నిదురే మరచి పిలిచాము

ఓం సాయి శ్రీ సాయి జై జై జై జై శ్రీసాయి

సబ్‌కా మాలిక్ ఏక్ హై
ఓ మాలిక్ మేరా సాయి హై ॥ 2 ॥ ॥ జైకొట్టి ॥

ఉదయించిన ఆ సూర్యుడె సాక్షి
నింగిలొ ఎగిసే పక్షులే సాక్షి ॥ 2 ॥

రేయి పగలు నిన్నె తలచి
శ్రీసాయి జై జై అన్నాము ॥ 2 ॥

విరామమె లేక పిలిచాము
ఓం సాయి శ్రీసాయి జై జై జై జై శ్రీసాయి

సబ్‌కా మాలిక్ ఏక్ హై
ఓ మాలిక్ మేర సాయిహై

# 446. సాయిరామ్ అల్లా రహీమ్

సాయిదేవ సాయిదేవ
సాయిదేవ సాయిదేవ ॥ 2 ॥
సాయిదేవ సాయిదేవ
సాయీదేవ
సాయిదేవ సాయిదేవ
సాయీదేవ

సాయి అన్నారు ఒకరు
రాముడన్నారు ఒకరు
అల్లా అన్నారు ఒకరు
రహీము అన్నారు ఒకరు ॥ 2 ॥

ఏ పేరు తలచినా
దేవదేవుడు నీవేగ
దేవుడున్నాడుగా
ఆ దేవుడే నీవేగ ॥ సాయి ॥

ఏ ఊరు నీదెగ ఏ పేరు నీదిగ
ఎప్పుడు ఎక్కడ జన్మించావొగ



ఎన్ని ఏళ్ళుగా ఎవరికీ ఎరుక
యోగులు జన్మం ఎవరికి ఎరుక ॥ సాయి ॥

చెట్టు క్రింద నీవుంటావు
తోటలో తిరుగుతావు
మసీదులో కూర్చుంటావు
చావడిలో నిదురిస్తావు

ఏమి నీ మాయ ఎవరికి ఎరుకా
సిద్ధుల జీవితం ఎవరికి ఎరుకా ॥ సాయి ॥

ధునిముందు నీవుంటావు
వెలుగే నీవైతావు

దేవుడవు కాదంటావు
మహిమలెన్నొ చూపుతావు

ఏమి నీ లీల ఎవరికి ఎరుకా
సద్గురు లీలలు ఎవరికి ఎరుకా ॥ సాయి ॥

# 447. జన్మజన్మల బంధం

మరుజన్మనైనా మరువనీకుమా
స్మరించె నీ నామం విడువనీకుమా
మరి మరి వేడుతున్న సాయీబాబా ॥ 2 ॥
మరెన్ని జన్మలైనా నీవే బాబా ॥ మరు ॥

మహాత్ములు స్మరణమెగ ఏనాటికిరక్ష
రానున్న జన్మకి అది శ్రీసాయిరక్ష

సాయీ అని స్మరించె ఏవారికైనా ॥ 2 ॥
మరుజన్మకది ముడిపడె
విడిపోని బంధముగ ॥ మరు ॥

పరమాత్ముని స్మరించగ నానాటికిమేలెగ
గడిచె ఈ జన్మమిక శ్రీసాయిదేగా

సాయీ అని అనుకున్న ఏవారికైనా ॥ 2 ॥
మరుజన్మకి తోడునీదై
విడరాని బంధువుగా ॥ మరు ॥



దైవనామస్మరణమెగ
ఎన్నడు కాపాడగా
నడిచే ప్రతి జన్మకి శ్రీసాయి శరణమెగా
సాయినిను శరణువేడె ఏవారికైన ॥ 2 ॥
ఎన్ని జన్మలకి శరణు శ్రీయెగా ॥ మరు ॥

# 448. సాయినారాయణ్

మనమంతా ఒకటిగ
అందముగా అనుకుందాముగ
సాయినారాయణుడుని తలచుకుందాముగా

మనలోని బాధలనె
విందాముగ చెప్పుకుందాముగ
సాయినారాయణుడుని
నమ్ముకుందాముగా

నారాయణ్ నారాయణ్ సాయినారాయణ్
సాయినారాయణ్ ॥ 2 ॥

మనలోన మనకెందుకు
పోరాటం మరి ఆరాటం
మన అందరి యజమాని
సాయి మనకుండగా
వేడకుందామిక

మన అందరి ఆ దేవుడు సాయెగ
మన కున్నాడుగా
సాయినారాయణుడిని
తలచుకుందాముగా

నారాయణ్ నారాయణ్ సాయినారాయణ్
సాయినారాయణ్ ॥ 2 ॥

మనలోని మనకెందుకు
ద్వేషాలిక మరి ద్రోహాలకి
మన అందరి తండ్రి సాయి మెచ్చెనా
క్షమించెనా

మన అందరి ఆ దేవుడు సాయేగ
మనకున్నాడుగ
సాయి నారాయణుడిని
తలచుకుందాముగా

నారాయణీ నారాయణీ సాయినారాయణీ
సాయినారాయణీ ॥ 2 ॥

మనలోన మనకెందుకు బేధాలిక
బేధభావాలిక
మన సద్గురువకి లేదుగ ఆ భావమెగ
తారతమ్యాలెగా



మన అందరి ఆ దేవుడు సాయేగ
మనకున్నాడున
సాయి నారాయణుడిని
తలచుకుందాముగా

నారాయణ్ నారాయణ్ సాయినారాయణ్
సాయినారాయణ్ ॥ 2 ॥

# 449. రఘురామ శ్రీసాయి

పిలిచిన పలికె దేవుడె అతడె
శిరిడినివాసుడె శ్రీసాయి

రారమ్మనగనె రక్షించె
రఘురాముడు శ్రీసాయె ॥ పిలిచి ॥

అనునిత్యం శ్రీసాయి అంటె
అనుదినము నీ తోడంతా ॥ 2 ॥

అనుకున్నవి అన్నీ తీరంటా
ఆనందమె ఇక నీకంటా ॥ 2 ॥

అనంతకోటికి అతడేనంటా ॥ పిలిచిన ॥

ప్రతిజీవి సాయె అనుకుంటె
ఆపదలె తప్పించునట ॥ 2 ॥

అడుగడుగున రక్షించునట
నీ జన్మంతా సుఖమేనంటా ॥ 2 ॥

సమర్థసద్గురు అతడేనంటా ॥ పిలిచి ॥

ప్రతిరోజు పూజించిన సాయిని
తలచిన కార్యమె సఫలముగా ॥ 2 ॥



ఆశించే ఏ ఆశయమైనా
ఆరని జ్యోతిన వెలిగెనంటా ॥ 2 ॥

జ్యోతిర్లింగమె అతడంటా ॥ పిలిచి ॥

## 450. అన్నా సాయన్న

అన్నా ...
అన్నా సాయన్న సాయానికి రా అన్నా ! ॥ 2 ॥

సామాన్యమైన జీవినే ఓ దేవ
దీన బలహీన ప్రాణికి ఓ దేవ

నమ్ముకున్నాగా నిన్నె ఓ సాయి
నీవే తప్ప నాకింకెవ్వరు ఓ సాయి ॥ అన్నా ॥

బరువైనదిగ నా జీవితం ఓ దేవర
భారములనే మోయలేను ఓ దేవ ॥ 2 ॥

నా బాధ్యత నీదిక ఓ దేవ
నీదే భారమిక అనుకున్నా ఓ దేవా ॥ అన్నా ॥

దిగజారితిగ పయనమున ఓ దేవ
ప్రయాసయె నిరాశ ఆయె ఓ దేవా ॥ 2 ॥

నా గమ్యమిక నీ చేతిలో నీదిగా
చేయిజారి పోనీకు ఓ సాయిదేవా ॥ అన్నా ॥



బ్రతుకు తెరువె ఎరుగని ఒంటరిని దేవా
ఓడిపోయన దురదృష్టశాలినిగ ॥ 2 ॥

నా రాత మార్చేవోనని నా ఆశగ
సరిక్రొత్తనైన జీవితమే ఇచ్చేవ ॥ అన్నా ॥

## 451. దేవుడె దిక్కు

క్షమించెవాడె దేవుడె
రక్షించెవాడె దేవుడె ॥ 2 ॥

మన తప్పులనె మన్నించెద
సన్మార్గమున నడిపించెద

దానవులనె మానవుడిగ మార్చెవాడే
దేవుడె సాయిదేవుడే ॥ క్షమించె ॥

బ్రతుకిచ్చెవాడే దేవుడె
బ్రతికించెవాడే దేవుడె ॥ 2 ॥

మన బాధలనె వినిపించుకొని

కష్టాలనె తన తీసుకొను

దశ తిప్పి మన దిశ మార్చేవాడె దేవుడు
సాయిదేవుడె ॥ క్షమించె ॥

కనిపించనివాడే దేవుడె
కరుణించేవాడే దేవుడె ॥ 2 ॥

మన ఎదుటనె లేకున్నను
మదిలోనివి పసిగట్టిన

పాపులనే పునీతులు చేసేవడే దేవుడె
సాయిదేవుడు ॥ క్షమించె ॥

మాయంటేనె దేవుడె
మహిమ చూపేవాడె దేవుడు ॥ 2 ॥

మన అజ్ఞానపు పొరలన్ని

తెరిపించి మళ్ళించిన
నాస్తికుడైనను భక్తుడిగ మార్చేవాడే
దేవుడే ... సాయిదేవుడే ॥ క్షమించె ॥



# 452. కన్నీళ్ళు

కనులేల ముడుచుకొని కన్నీళ్ళు కారే...
నా కనులేల ముడుచుకొని
కన్నీళ్ళు కారెనె

ఆనందబాష్పాలు ఇదెనా ఓ దేవా

భరియించలేని నా బాధలే మరచితిని
నాలోని ప్రేమంత ఉప్పొంగెనినుగని ॥ 2 ॥

కనిపించె నీ మూర్తె అంత తేజమే ఐనా
కనిపిస్తె నీవెంత దివ్యతేజమొగ
సాయి కనిపిస్తె నీ వెంత దివ్య తేజమొగ ॥ కనులేల॥

బొట బొట కారే
నా కన్నీళ్ళె సాక్షిగ

పులకించిన నా ఒళ్ళంత సాక్షిగ

నాపైన నీకెంత ప్రేమయోగసాయి
నీ పైన నాకెంత భక్తిగా దేవా ॥ 2 ॥

కనిపించె నీ మూర్తి అంత తేజమోఐనా
కనిపిస్తే నీ వెంత దివ్యతేజమోగా

సాయి కనిపిస్తే నీ వెంత దివ్యతేజమోగా ॥ కనులేల॥

తడబడెగ నా మాట నినుగాంచినంతనె
మౌనమై నిలిచెగా నీ ముందు నేనిక

నను చూసి నీవెంతొ జాలి పడినావుగ

నీ హృదయమెంతొ దయాకరుణా ॥ 2 ॥

కనిపించె నీ మూర్తి అంత తేజమైఐనా
కనిపిస్తే నీవెంత దివ్యతేజమోగా

సాయి కనిపిస్తే నీవెంత దివ్యతేజమోగా ॥ కనులేల ॥

కలత కన్నీళ్ళు కావుగా ఓ దేవా

కనులలో నిండిన ఆనందమె దేవా

కనులారా నిను చూసినాననేగ దేవ



కన్నీళ్లు ధారగ కారెగ ఓ దేవ ॥ 2 ॥

కనిపించె నీ మూర్తి అంత తేజమేఐన
కనిపిస్తె నీ వెంత దివ్యతేజమొగా
సాయి కనిపిస్తే నీ వెంత దివ్యతేజమొగా ॥ కనులేల॥

## 453. నిస్వార్థం

స్వార్థరహీతమై నిస్వార్థపూరితమై ॥ 2 ॥

పూజించే పూజే జయమెగా
శ్రీసాయి కరుణా నీకెగా

ధ్యాననిమగ్నమై సగుణసాయీస్వరూపునే ॥ 2 ॥

స్మరించే చిత్తం ధన్యమే
సచ్చితానందుడి దయ నీకెగా ॥ సార్థ ॥

స్మరణమె ధ్యేయమై
సాయిపూజే జీవితమై ॥ 2 ॥

మరుజన్మన్నది లేదుగా
గురుపాదముపై ఇక పువ్వోగా ॥ స్వార్థ ॥

సేవా విధేయుడై జీవరక్షప్రోధ్భలుడై
నీవు సేవా విధేయుడై జీవరక్ష ప్రోధ్భలుడై

విధించిన కర్మకై విముక్తుడై
విధాతసాయికి బంధువిక ॥ స్వార్థ ॥

ప్రేమా బానిసవై
సాయిబాబా అనుచిత్తుడై

నీవు ప్రేమా బానిసవై
సాయిబాబా అనుచితుడై

అశించిన హృదయమే ద్వారకా
ఆశీసులె సాయివి నీకిక ॥ స్వార్థం ॥



# 454. పుణ్యం

ఓ సమర్థ సచ్చిదానందా ఆనందమాయి
శ్రీసాయి శ్రీద్వారకమాయి శ్రీసాయి ॥ 2 ॥

చేసెనుగా నా కనులె పుణ్యం
నీ దివ్యరూపం చూసిన క్షణమే

తరియించే నా శ్రావ్యమె దేవా
నీ నామం విని నంతనె సాయి

నమ్మిన నామనసె ఎంతొ ధన్యం ॥ 2 ॥
ధ్యానించే నీ రూపమె కొలిచే ॥ ఓ సమర్థ ॥

వీడెనుగా నా దుర అలవాటే
దుష్టులకే దూరముగా చేసి

మారెనుగా మా మలిన చరితమే
నీ చరితమునే చదివిన మాకు

మారిన జీవితం నీ పుణ్యమెగా ॥ 2 ॥
మరు జన్మయైనను మరువని ఋణమే ॥ ఓ సమర్థ ॥

తీరెనుగా మా తలచిన కలలే
కనిపించే నీ లీలా విలాసం

కుదురేగా మా సంసారములే
వేడినవారికి వెలుగే చూపే

అందరికీ యజమానివి నీవు ॥ 2 ॥

అందుకె నీవే దిక్కు మాకు ॥ ఓ సమర్థ ॥

## 455. రంగసాయి (త్రిమూర్తి)

గురూ బ్రహ్మ గురూ విష్ణు గురుదేవో మహేశ్వరా
గురూ సాక్షాత్ పరబ్రహ్మ ॥ 2 ॥
తస్మైశ్రీ శ్రీరంగసాయి నమః

గురుగీతలోని సారమునే
విశదీకరించినది గురువే

మననుదుటిరాత మార్చేవాడే ॥ 2 ॥
గురువే దత్తాత్రేయుడే



గురువూ శ్రీ దత్తుడూ

నీవే నీవే రంగసాయి

శ్రీరంగనాయకుడవూ నీవే ॥ 2 ॥
శ్రీపాదవల్లభుడవూ నీవే

గురులేని దారినరకమెగా
నరులకు శ్రీహరి గురువె కదా

మన దానినంత త్రిప్పేవాడే ॥ 2 ॥

గురువే గోవిందుడె కదా

గురువూ గోవిందుడు
నీవె నీవే రంగసాయి

శ్రీపాండురంగనాయక నీవే ॥ 2 ॥
ఆ పండరీనాధుడే నీవే ॥ గురుబ్రహ్మ ॥

గురు చరితలోని పరమార్థమునె
ప్రభోదించునది గురుదేవులే

మన చరితనే తిరిగి రాయగల ॥ 2 ॥
గురువే బ్రహ్మం ఒకటేగా

గురువూ బ్రహ్మదేవుడు
నీవే నీవే రంగసాయి

గురు రంగసాయి శ్రీబ్రహ్మదేవ ॥ 2 ॥
బ్రహ్మమురారి రంగసాయి ॥ గురుబ్రహ్మ ॥

గురుపాదమెంత మహిమాన్వితమొ
నిరూపించువారు గురుదేవులె

కనుచూపుతోనె రక్షించువాడు ॥ 2 ॥

గురువే పరమేశ్వరుడేగా

గురువూ శంకరుడూ
నీవె నీవె రంగసాయి

ముక్కంటి శివుడు శ్రీరంగసాయే ॥ 2 ॥
కైలాసవాసి శ్రీరంగసాయే ॥ గురుబ్రహ్మ ॥



## 456. సాయీ చక్రీధర్

హే చిన్మయరూప చిద్విలాసానంద
సద్గురుసాయినాథా... ఆ ॥ 2 ॥

హే చక్రిశ్రీహరి చిదానంద మురళీ
సమర్థ సద్గురు సాయీ ... ఈ ॥ 2 ॥

హే జయజగదీశ్వరా – జగన్నాదీశ్వరా
ఈశ మహేశ పరమేశ... ఆ
సర్వేశ సద్గురు సాయీశ ॥ హే చిన్మయ ॥

హే లోకేశ్వరా సదాశివానంద
నంద గోపాలా గోవిందా ... ఆ

ఆనంద బ్రహ్మాండానాయకా ॥ హే చిన్మయ ॥

హే విశ్వేశ్వర విశ్వయేగేశ్వర
రాజాధిరాజా యోగి రాజా
దీనబాంధ ప్రేమసాయీశ ॥ హే చిన్మయ ॥

## 457. అనుమానం

అమంగమేది అనుమానమె నీది
అంతా సాయే అనుకోవుదేనికి
సద్గురు సాయీ పాదమె నమ్మి ॥ 2 ॥

నడిచేవారికి భయమె దేనికి

శరణం శరణం సాయి చరణం
సాయి చరణమె శరణం శరణం
శరణం శరణం బాబా శరణం
సాయిబాబయె శరణం శరణం ॥ అమంగళం ॥

మాయే నా తల్లి బ్రమ్మమె నా తండ్రి
అన్న దేవుడే మన తండ్రి సాయి ॥ 2 ॥
అంతటి బ్రహ్మమె అండగ ఉండగ ॥ 2 ॥
అనుమానం ఇక నీకూ దేనికి ॥ శరణం ॥

అనుమానం ఒక పెనుభూతమెగ
నినుపెనవేసిన విషసర్పముగా ॥ 2 ॥
ద్వారకమాయి మన తల్లి సాయి ॥ 2 ॥
మాయె ఉండగ దిగులే దేనికి ॥ శరణం ॥



మాయే సాయని బ్రహ్మమే సాయని
అనుకున్న క్షణమె అనుమానం ఏది ॥ 2 ॥
అంతా సాయే అనుకున్నావో ॥ 2 ॥
అనుదినము ఒక శుభమంగళమేగా ॥ శరణం ॥

## 458. ఆధారం

శరణం కోరితిని నే శరణం వేడితిని
సాయీ అంటూనే కనులె తెరచితిని
నే నిదురే లేచితిని ॥ శరణం ॥

సాయి సాయని అనుకొంటిని
సాయిపై ఆధారపడితిని ॥ 2 ॥

గడిచెనా ఈ రోజే
ఆటంకమె రాకూడదనీ ॥ శరణం ॥

సాయికి దండం అనుకొంటిని
సాయె దిక్కని అనుకొంటిని ॥ 2 ॥

నడిచెనా ఈ రోజే
నె జారి పడిపోకూడదని
ఏ గాయాలె తగలకూడదని ॥ శరణం ॥

సాయినామమె తలచితిని
సాయికి నే తలవంచితిని । । 2 ॥

జరిగెనా ఈ రోజే
తలవంపులే రాకూడదని
ఏ తలనొప్పి నాకు వద్దని ॥ శరణం ॥

## 459. సాయిగణపతి

గనమంగళ దాయకం
జయ శుభమంగళ దాయకం ॥ 2 ॥

శ్రీసాయి గణపతికీ ॥ 2 ॥
ఉండ్రాళ్ళై నివేదం

పరమసుఖదాయకం
ఈ పరమాత్ముని రూపం ॥ 2 ॥



సాక్షి గణపతిరూపం ॥ 2 ॥
బలిబుద్ధిదాయకం ॥ గణ ॥

ఏకదంతం గణనాథం
సద్గురుం శ్రీ సాయినాథం

వక్రతుండం గజాననం
సాయిదత్తం వందె జగత్‌గురుం
దత్తం వందె జగద్గురూ
సాయిదత్తం వందె జగర్ గురుం ॥ గణ ॥

చతుర్భుజ ప్రసన్నరూపం

గణేశునిది ఘనరూపం ॥ 2 ॥

జ్ఞానసాయి గణపతి రూపం ॥ 2 ॥
విజ్ఞయోగదాయకం ॥ ఏకదంత ॥ ॥ గణ ॥

గజముఖ శ్రీ సుందర వదన
గణపతి శ్రీ సచ్చితానందా ॥ 2 ॥

జై సాయి వినాయక రూపం
ధనవిద్యదాయకం ॥ ఏకదంతం ॥॥ గణ॥

గజానన విశ్వరూపం
విశ్వశాంతికారణ కోసం ॥ 2 ॥

విశ్వయోగి సాయి వినాయకె
విజయసిద్ధిప్రదాయకం

17వ భాగం సమాప్తం

# 460 దెబ్బ

ఏమేమో అనుకున్నాను-ఏదో కావాలనుకున్నాను ॥ 2 ॥
అందనివి కోరానూ అంతా నా చేతిలోదని
కనుమూసి నడిచాను
ఈ దెబ్బతో తిరిగొచ్చానూ

అబ్బా సాయి ! ఈ బాధ
నా గాయం మాయం చేయవా ॥ 2 ॥
నా అంతటివాడే లేడని ॥ ఏమేమో ॥
నా కంతా తెలుసుననుకొని

అతి తెలివి నె చూపానూ
కనుమూసి నడిచాను
ఈ దెబ్బతొ తిరిగొచ్చాను
అబ్బా సాయి! ఈ బాధ

నా గాయం మాయం చేయవా ॥ 2 ॥
ఏది దేవుడు అనుకున్నాను ॥ఏమేమో॥
నేను నాది అనుకున్నాను
గర్వము నె పెంచాను

కనుమూసి నడిచాను
ఈ దెబ్బతొ తిరిగిగొచ్చాను
అబ్బా సాయి! ఈ బాధ
నా గాయం మాయం చేయవా ॥ 2 ॥





ఈ దెబ్బ మరువలేను ॥ఏమేమో॥
ఈ దెబ్బతొ మారిపోయాను
అన్నిటికి దైవంతోడని
కనుతెరిచి నడిచాను

నీ తోడే కోరాను
సాయి ఈ నా మార్పునె
కరుణించవ దేవా! ఓ దేవా! ॥ 2 ॥ ॥ ఏమేమో॥

# 461. మోక్షం

సాధనతోన సాధకుడై
నీ భక్తితోన భక్తుడై ॥ 2 ॥
మోక్షాన్ని నీవు కోరుకొనుమా ॥ 2 ॥
కరుణించెవాడు నీకున్నాడదిగో సాయి

అడిగావొ కైవల్యమైన ఇచ్చెగ సాయి
సాయిని నమ్మిన సాధకుడికి
సాధించనిది యేది లేదు
ఏమి లేని వాళ్ళకి దిక్కు

దేవదేవుడే సాయిదేవుడు ॥ సాధన ॥
ప్రార్థనతోన సేవకుడై
నీ సేవయె నిస్వార్థమై ॥ 2 ॥
ముక్తికోరె అర్హతనె పొందుమా ॥ 2 ॥

గుర్తించెవాడు నీకున్నాడదిగో సాయి
గురిపెట్టావో నీ గుండెలో దాగెనుసాయి
సాయిని నమ్మిన సాధకుడికి
సాధించనిది ఏదిలేదు

ఏమిలేనివాళ్ళకి దిక్కు
దేవదేవుడు సాయి దేవుడు ॥ సాధన ॥
ప్రేమతోన మనిషివై
ఆ ప్రేమ ఫలమె కోరనిదై ॥ 2 ॥

ముక్తికోరె అర్హతనె పొందుమా ॥ 2 ॥
వినిపించుకొనె వాడున్నడదిగో సాయి
మొరపెట్టావో నీ ముందర అదిగోసాయి
సాయిని నమ్మిన సాధకుడికి
సాధించనిది ఏది లేదు

ఏమిలేని వాళ్ళకి దిక్కు
దేవదేవుడ సాయి దేవుడు ॥ సాధన ॥
భక్తితోన భక్తుడై

నీ భక్తి కోర్కెలేనిదై ॥ 2 ॥
ముక్తికోరె అర్హతనె పొందుమా ॥ 2 ॥
అభయమిచ్చెవాడున్నాడు అదిగో సాయి
సాయిశరణంమన్నావో కనిపించుసాయి



సాయిని నమ్మిన సాధకుడికి
సాధించనిది ఏదిలేదు
ఏమిలేని వాళ్ళకి దిక్కు
దేవదేవుడే సాయిదేవుడు ॥ సాధన ॥

# 462. ఎందరొ‌గా

ఎన్నెన్ని కోర్కెలో ఎందరికోగా
నీ దరి చేరిన వారెందరొగా
గురువారాలే వస్తుండిరి ఎందరొగా
గురుసాయి శరణంటూ గుడికొచ్చెగా

గుడిచుట్టు సాయంటు తిరిగేరుగా
సాయి నీ నామస్మరణతో అడిగేరుగా ॥ఎన్నెన్ని॥
పువ్వులతో నవ్వులతో
పూదండ మాలలతో

నీ చుట్టు తిరిగేరు ఎందరొగా
ముడుపుతీర్చారు నీ దయతో ఎందరోగా
గురుసాయి శరణంటూ గుడికొచ్చెరుగా
గుడి చుట్టు సాయంటూ తిరిగేరుగా

సాయినీ నామ స్మరణతో అడిగేరుగా ॥ఎన్నెన్ని॥

కన్నీళ్ళ కన్నులతో కడుబాధ విరక్తితో
కంటి ఆశజ్యోతితో ఎందరొగా
నీకు దండాలే పెట్టెవారెందరొగా

గురుసాయి శరణంటూ గుడికొచ్చెనుగా
గుడిచుట్టు సాయంటు తిరిగేరుగా
సాయి నీ నామ స్మరణతో అడిగేరుగా ॥ ఎన్నెన్ని॥
స్మరియిస్తు భజియిస్తు నీ పాటలె పాడుతు

దండలతొ తిరిగేరు ఎందరొగా
సమాధి తాకి దండాలు పెట్టెరెందరో
గురుసాయి శరణంటూ గుడికొచ్చెగా
గుడిచుట్టు సాయంటు తిరిగేరుగా
సాయి నీ నామ స్మరణతో అడిగేరుగా ॥ఎన్నె॥

## 463. నీ మాట

నీ మాట నిలబెట్టావూ
ప్రతిచోట కాపాడావూ
నన్నె నమ్మమన్నావు
నీ తోడె నేనన్నావు

సాయి నివులేకా నేనా
ఊహించిన ఎంతో భయమేగా
భక్తుల బ్రోచె స్వామివి నీవె



భారము మోసె దేవుడె నీవె ॥నీ మాట ॥
నీవేమి కోరనె కోరవు
మా కోరిక తీర్చెవాడవు
నా కోసం వచ్చెవారందరి
బాధ్యత నాదేనన్నావు

సాయి నీవులేకా నేనా
ఊహించిన ఎంతో భయమేగా
భక్తుల బ్రోచె స్వామివి నీవె
భారము మోసె దేవుడె నీవె ॥నీ మాట ॥

నీ చూపె జాలిగ దేవా
చూసేవు అందరిలోనా
నిన్నె శరణన్నావో
నా కరుణ నీ దన్నావు

సాయి నీవు లేకా నేనా
ఊహించిన ఎంతో భయమేగా
భక్తుల బ్రోచె స్వామివి నీవె
భారము మోసె దేవుడు నీవె ॥నీ మాట ॥

వచ్చె పోయె వారందరివి
కష్టాలే తీర్చెవాడివి
నా కోసం వచ్చె వాళ్ళకి
నా సమాధి పలికే నన్నావు

సాయినీవులేకా నేనా
ఊహించిన ఎంతో భయమేనా
భక్తుల బ్రోచె స్వామివి నీవే
భారము మోసె దేవుడు నీవె ॥నీ మాట ॥

## 464. ఇంకెంత కాలమోగా

ఎంత వ్యవధియోగా ఇంకెంత కాలమోగా
కాలె కట్టెలోనా గాలిలోన కలసిపోయెగా
ఆరెలోగా కలిసెలోగా
కడదాక పూజించని దేవ
నిలకడగా నిన్నె తలువని దేవ

శ్రీసాయిరామ్ జయసాయిరామ్
జయ జయ జయ జయ సాయిరామ్ ॥ 2 ॥

మొగ్గ పువ్వుగ మారెగ
పువ్వు రాలిపోయెగ పూర్తిగా
సృష్టి ఆగిపోదుగా కాలమే ఆగిపోదుగా
సాగెలోగా ఆగెలోగా

కడదాక పూజించని దేవ
నిలకడగా నిన్నె తలువని దేవ
శ్రీసాయిరామ్ జయసాయిరామ్
జయ జయ జయ జయ సాయిరామ్ ॥ 2 ॥ ॥ఎంత॥



అంతరాత్మ వెలిగేగా
ఆత్మ వీడి పోయినా వదలిక
ఆత్మవినాశమేయైనా
మృత్యు ఆపలేముగా నిజమెగా
వీడెలోగా ఆరెలోగా
కడదాక పూజించనీ దేవ
నిలకడగా నిన్నె తలువని దేవా

శ్రీసాయిరామ్ జయసాయిరామ్
జయ జయ జయ జయ సాయిరామ్ ॥2 ॥ ॥ఎంత॥

దేహం పెరిగె మమకారముగా
ఆకారం ఎంత అందమె ఐనా
లేదు శాశ్వతం ఏదిగా
ధూళిలోన కలిసె పూర్తిగ
కలిసేలోగా వదిలేలోగా
కడదాక పూజించని దేవ
నిలకడగా నిన్నె తలువని దేవ
శ్రీసాయిరామ్ జయసాయిరామ్
జయ జయ జయ జయ సాయిరామ్ ॥ఎంత ॥

# 465.బాటసారి

నడకే నీవై నడిపించగరా
నన్నాదుకొనవా సాయిదేవా
నే బాటసారిని సాయిదేవా

అనాధినేగా అనుకుంటినిగా
నా కోసం రావా సాయిదేవా
నే ఒంటరీని సాయిదేవ
దేవా సాయిదేవా ॥ 2 ॥ ॥నడకే॥

నిరుపేదలను దరిచేర్చెది
శిరిడిలో ఉన్నాడు సాయి అని
అందరి యజమాని నీవేనని

ఆశతోనేగా నడిచానుగ
నా ఆశ తీర్చవ సాయిదేవా
నా కోసం రావా సాయిదేవా
దేవా సాయిదేవా ॥ 2 ॥ ॥నడకే॥

ఆశ్రిత రక్షక ఆపద్భాందవ
పండరి పాండురంగడే సాయిని
ఆ పరమేశుడే సాయి నీవని



దారిని వెతికి దరి చేరాలని
నీ దారి చూపగ రావా దేవా
నా కోసం రావా సాయి దేవా
॥దేవా సాయిదేవా॥ ॥2 ॥ ॥నడకే॥

కష్ట నివారి రోగసంహరణి
ఫకీరు వైద్యుడు దేవుడె నీవని

ఆ మృత్యువైన మరలిపోవని
కొన ఊపిరితో తుది కోరికతో

ద్వారక మెట్లనె ఎక్కానుగా
ఆ బ్రహ్మ విష్ణు శివుడే నీవని
॥దేవా సాయిదేవ॥ ॥2 ॥ ॥నడకే॥

# 466. నే ఒకడినిగా

ఈ కర్మ కడదాకానా
తుది దాక విడరానిదా
ఇది నీ సంకల్పమా

ఈ బాధ అనుభవించాలేనా
విముక్తియే లేనే లేదా
ఇది నీ నిర్ణయమేనా

సాయిని నమ్మినివారికి
ఏ బాధ రాదని
సాయిని పూజించగ
పాపాలే పోవునని

అనుకున్న వారిలో ఒకడినిగా
అనుమానమే లేదు ఓ నాదేవా ॥2 ॥ ॥ఈ కర్మ॥

ఎంతటి వాడనుగానే ఓ సాయిదేవా
నే నింతటి బాధ మోయలేనుగా దేవా ॥2॥

ఈ శిక్ష విడరానిదా
తప్పించుకొన లేనిదా
తప్పేదో తెలియనిదా

సాయిని నమ్మినవారికి ఏ బాధరాదని
సాయిని పూజించగా పాపాలే పోవునని

అనుకున్న వారిలో ఒకడినిగా
అనుమానమే లేదు ఓ నా దేవా ॥2 ॥ ॥ఈకర్మ॥

పూచిక పులంత నేను ఓ సాయిదేవ
నే కొండంత బరువు మోయగలనా ఓదేవా ॥2॥

ఈ బాధ భరించనిదిగా
బ్రతికుంటే వెంటాడేనా
మరణమే శరణమేనా





సాయిని నమ్మిన వారికి ఏ బాధరాదని
సాయిని పూజించన పాపాలే పోవునని

అనుకున్న వారిలో ఒకడినిగా
అనుమానమే లేదు ఓ నాదేవా ॥2॥ ॥ఈ కర్మ॥

నీ పై ఆధారపడినానుగ దేవా
నా కెక్కడి ధైర్యమోగ ఓ సాయిదేవ ॥2॥

ఈ జీవి జీవించలేనిదా
రక్షించుకొన లేనిదా
మన్నించ రానిదా

సాయిని నమ్మిన వారికి ఏ బాధరాదని
సాయిని పూజించన పాపాలే పోవునని

అనుకున్నవారిలో ఒకడినిగా
అనుమానమే లేదు ఓ నా దేవా ॥ఈ కర్మ॥

## 467. పూసె పువ్వులు

నీ పూజలేని పూజరి లేడు
నీ గుడికి రాని మానవుడె లేడు

సాయిసాయని స్మరియించువారు
ఎందరోగా సాయి ఈ లోకమున

ప్రతిరోజు ఒకరు నీ భక్తుడిగా
పూసెగ పువ్వులా నీ లీలా తోటన

సాయిసాయని పెరిగేరుగా
నీ ప్రేమ కరుణ పొందారుగా ॥నీపూజ॥

పెరిగే ఈ పూలకే నీరు లేదు
నీ నామస్మరణతో వాడనె లేదు
సాయి నిన్నె తలిచారుగా
పరులకు నీలీల తెలిపారుగా ॥నీపూజ॥ఔ

విరబూసె పువ్వులనె తెంపలేరు
నీ శక్తి బీజముతో వాలిపోలేదు

సాయి నీ భక్తులెల్లా పుణ్యులు
పుష్పాలె అయినారు నీ పూజకొరకు ॥నీ పూజ॥

వెలిగే ఈ పూలె ఆదర్శముగా
నీ ప్రేమ పుష్పాలై కనిపించెనంతా

సాయి నీ కోసం జీవించాయి
నీ పాదపద్మలె కోరెనుగా ॥నీ పూజ॥



# 468. దయమయి - ద్వారకమాయి

ఓ దయమయి ఓ దేవా
ద్వారకమాయి దేవా ॥2॥

ద్వారకమాయి దేవా
శ్రీ ద్వారకమాయి దేవా ॥2॥

ద్వారమె తెరువగనె
సద్గురువును దర్శించగనె
నీ దరి చేరగనె
నీ దయనె కోరగనె

కోరిన వన్ని ఇచ్చెవు
ఓ కరుణామూర్తి
నీవు కరిగిపోయెదవు ఓ దేవా
ఓ శిరిడి సాయిబాబా ॥ఓదయ॥

పాదం పట్టగనె గురుపాదం మొక్కగనె
సాయి అనుకోగనె నీ దీవెన కోరగనె ॥2॥

చేయి చూపి దీవించెవు
ఓ సచ్చిదానందా సాయి

మా చేయి పట్టి నీవు లాగేవు
ఓ సమర్థ సద్గురు సాయి ॥ఓదయ॥

సమాధి చూడగనె నీ సమాధి తాకగనె
శరణం కోరగనె మా చేతులె జోడించగనె ॥2॥

జాలిపడె దయగ ఓ దేవా
ఓ అనంత ప్రేమా సాయి

మా కష్టాలె నీవు తరిమేవు
శ్రీ స్వామి యె శరణం సాయి ॥ఓదయ॥
ధుని మంటను చూడగనె
ధుని ఊధిని కోరగనె
కనులకె అద్దగనె
మా నుదుట దిద్దగనె ॥2॥

మాయం చేసెవుగ ఓ దేవా
మా మాయరోగమంతా
నీ మాయ చుపెదయగ ఓ దేవా
శ్రీసాయి మహానుభావ ॥ఓదేవా॥

## 469. ఒకటే మార్గం

రానున్న ఆపద ఆపేదికాదుగా
జరిగేది జరుగక ఆగదుగా మానవా
ఒకటే మార్గముగా సాయిని తలువుటగా ॥2॥

సాయిని నమ్ముకొని
మరచి పోవుటయెగా ॥రానున్న॥
మరచి పోవుటయెగా ॥రానున్న॥





కానున్న కార్యాన్ని తప్పించలేముగా
తప్పించుకొనక ఎదురుకో మానవా ॥2॥

ఒకటే మార్గముగా సాయిని తలవుటనా ॥2॥

సాయిని నమ్ముకొని
సాగి పోవుటయెగా ॥రానున్న॥

మరుపన్నది గొప్పవరం
దేవుడిచ్చిన వరం
రానున్నది మరిచి
కానున్నది తలువుమా ॥2॥

ఒకటే మార్గముగా సాయిని తలువుటగా ॥2॥

సాయిని నమ్ముకొని
తలచినది చేయుమా ॥రానున్న॥

ఎవరేమి అనుకొని ఏదేమికాని
నిను నమ్మినాకనే మొదలవ్వని ఏదైనని ॥2॥

అదియే సరిమార్గ
విజయానికి మూలం ॥2॥

సాయిని నమ్ముకొని
సాగిపో ముందుకి ॥రానున్న॥

# 470. మరొకసారి

చేసేది ఇక లేదుగా నీ చేతిలోన ఉందిక
దయ చూపే సాయిదేవర మరొకసారి కాపాడవా ॥2॥

సామాన్య మానవులం మానవుని ప్రయత్నమె చాలునా
బ్రహ్మాండానికి నాయకుడివి నీ అండలేనిదే జరుగునా ॥చేసేది॥

అనుకున్నవి అన్ని తీరెన అనుకోనివి జరుగక మానునా
అనంతకోటి ప్రాణికి మృత్యువునె జయించె రాజువి ॥చేసేది॥

ఆలోచన మాదికాదుగా అందించె వాడివి నీవెగా
ఆచరణ చేసేది శ్రీసాయి ఆశీర్వదించవా శ్రీసాయి। ।చేసేది॥

# 471. బ్రహ్మాస్త్రం

ఇంతేనా జీవితం దేవా
ఎదురీతెనా ఏకాటికి దేవా ॥2॥

ఎందుకు పుట్టామో నీకే తెలుసు
ఏం సాధించాలన్నా నీ చేతిలోదిగా

నీ నామ స్మరణమెగా సాయీ
శరణించె బ్రహ్మాస్త్రమెగా దేవా ॥2॥



సార్థక మవ్వాలిగా యీ మా జన్మ
సాధించాలిగా దేవా మా సాధనతోన ॥ఇంతే॥

దినదిన గండాలేనా దేవా
సుడిగుండాలై చుట్టెనా దేవా
ఇంకెంత ఖర్మోగా అనుభవించాలొగా
గత జన్మ పాపములె తప్పించలేముగా

నీ నామ స్మరణమెనా సాయీ
శరణించె బ్రహ్మాస్త్రమెగా దేవా ॥2॥

సార్థకమవ్వాలిగా యీ మా జన్మ ॥ఇంతె॥
సాధించాలిగా దేవా మా సాధనతోన

జన్మంత రోదయెగా దేవా
క్షోభించె కష్టాలే సర్పాలేగా
గరళ రోగములతో హరించుట యెనా
మరణ మృదంగములె వినిపించుటయెనా

నీ నామస్మరణమెనా సాయి
శరణించె బ్రహ్మాస్త్రమేగా దేవా ॥2॥

సార్థక మవ్వాలిగా యీ మా జన్మ
సాధించాలినా దేవా మా సాధనతోనా ॥ఇంత॥

కన్నీళ్ళే జీవితమా దేవా
కడవరకు నిలకడలేనిద దేవా
కఠిన పరీక్షలకు బలికావాలేనా
బలిపశువుగానే  మరణించాలేనా

నీ నామస్మరణమెగా సాయి
శరణించె బ్రహ్మాస్త్రమెనా దేవా ॥2॥

సార్థక మవ్వాలిగా యీ మా జన్మ
సాధించాలినా దేవా మా సాధనతోనా ॥ఇంతే॥

## 472. శుభాహారతి

శుభాసాయిక హారతి సాయి మెల్కొనెగా
మా మేలు చూసేగా
ఉతా సకల జన సాయి అంటు
సాయి శరణం కోరెగా
సాయి శరణం వేడెగా ॥శుభా॥

శిరిడివాలె శ్రీసాయి బాబా
సబ్కామాలిక ఏక్హై
సాయి దీన దయాల హై

ప్రాత స్మరణతో గంగజలముతో
గంగధారికి అభిషేకం గానుగవాసికి సుప్రభాతం





క్షీరాజలముతో పాలధారతో
క్షీరా సాగర సాయికి స్నానం
పండరి పురికి శుభోదయం

శిరిడివాలె శ్రీసాయిబాబా
సబ్క మాలిక ఏక హై
సాయి ధీన దయాళ హై ॥శుభా॥

పన్నీటి జలముతో గంథములతో
శ్యామ సుందరుకి అభిషేకం
పుష్పమాలల అభిషేకం

సాయి ప్రార్థనతో పూలదండతో
ద్వారకమాయికి స్వాగతం
శ్రీ రంగనాధకు సుస్వాగతం

శిరిడివాలె శ్రీసాయిబాబా
సబ్క మాలిక ఏక్ హై
సాయి ధీన దయాళహై ॥శుభా॥

సర్వశ్యశరణం సాయిచరణం
సాయిపాద పూజాభిషేకం
సాయి నామావళి అర్చనం
సాయి స్మరణతో వందనములతో
సాయి పాదాలకు సాష్టాంగం
సాయి దర్శనె మహాభాగ్యం

శిరిడీవాలె శ్రీసాయిబాబా
సబ్‌క మాలిక ఏక హై
సాయి ధీన దయాళ్‌హై ॥శుభా॥

## 473.సాయి నామస్మరణం

స్మరణం సాయి నామా స్మరణం
సర్వం సాయి మయం మయం ॥2॥

కనిపించని సాయే కనిపించుగ
మాయానే కనులారా కనిపించు ॥2॥

సాయినామం ఎంతో మహిమం
సాయినామమె శక్తిమయం

ఒకరికి ఊపిరి సాయినామం
ఒకరికి ప్రాణం సాయినామం
ఒంటరికి తోడైనది నామం
ఓటమిని ఓదార్చె అదెనామం ॥స్మరణం॥

రోగికి వైద్యమె సాయినామం
నిరోధక మంత్రమె సాయినామం
విరోధినె మార్చె సాయినామం
విషాదమె మరిచేది సాయినామం ॥సర్మణం॥



అంధునికి వెలుగు సాయి నామం
అజ్ఞానికి మలుపె సాయి నామం
ఆత్మకి రక్ష సాయినామం
ఆత్మ శాంతికి సాయినామం ॥సర్మణం॥

రాతిని మనిషిన మార్చెన నామం
రాని నిదుర రప్పించెగ నామం ॥2॥

రేయి పగలు కాపాడెన నామం
రాదన్నది సాధించెన నామం ॥స్మరణం॥

## 474. పదకొండు ప్రవచనములు

పదకొండ ప్రవచనము లేగా
సాయీ అమృతవాణేగా ॥2॥

శ్రీసాయి భోదనలేగా ॥2॥
సాయీ లీలామృతమేగా ॥పదకొండు॥

శిరిడీ ప్రవేశమేగా సర్వదుఃఖపరిహారమేగా
పరిపూర్ణ కరుణయేగా పరమాత్ముని ఆశీస్సులెగా ॥2॥

అర్భులనైన నేమి నిరుపేదలైన నేమి
ద్వారకప్రవేశమేగా దారిద్ర నివారణమేగా ॥2॥ ॥పదకొండ॥

సాయి రక్షణయేగ సాయి సమాధి నుండియేగా
సాయి సమాధానమెగా సాయిసమాధి నమ్మినవారికిగా ॥2॥

శిరిడీయే పుట్టిల్లుగ సాయి భక్తులకెల్లా కటాక్షమేగా
శ్రీసాయిమాతపితయేగా సాయి భక్తులెల్ల సంతానమేగా ॥2॥ ॥పదకొండు॥

ద్వారకమాయి ద్వారములె వైకుంఠద్వారములేగా
ద్వారక కృష్ణుడె సాయిగా గీతసారాంశమె సాయెగ ॥2॥

సాయి భక్తులకేలా శాస్త్ర నిబంధములా కల్లా
సాయీ దర్శనమేగా ముడివిప్పె మూఢ నమ్మకాలేగా ॥2॥ ॥పదకొండ॥

---

## 475.నమ్ముకో

---

నమ్ముకో.....నమ్ముకో....నమ్ముకో
నమ్ముకో సాయి సచ్చరితనె ఏనాటికి
నడుచుకో సాయి బాటనె ఏనాటికి
పాడుకో సాయి చరితనీ తోటివారితో
వేడుకో సాయి కరుణనీ ఇంటివాకిట ॥నమ్ముతో॥

ఆర్తి తీర్చేదె సాయి అని మరువబోకుమా
కీర్తి ఇచ్చెవాడె సాయిఅని మరచిపోకుమా
భక్తిగున్నావో ముక్తి ఇచ్చెది సాయిగా

శక్తి లేని వారికి శక్తియె సాయిబాబాగా ॥నమ్ముకో॥



జన్మ ఇచ్చెవాడే సాయిని మరిచిపోకుమా
మరణమైన సాయి ఆజ్ఞని తలచుకోసుమా
సాయి ఆజ్ఞ పాటించుటయే గురుదక్షిణగ
సాయి సాధనయే ముక్తికి మార్గమేగా ॥నమ్ముకో॥

సాయి సూక్తియె ప్రతి ప్రాణికి ప్రాణమెసగుమా
సాయి మాటలా పరమార్థమే ప్రగతిబాటగ
ప్రతిజీవిలోని ఆత్మయే సాయియే సుమా
సాయిలేని జీవియె లేదు తెలుసుకోసుమా ॥నమ్ముకో॥

---

## 476.నీలో-నాలో

---

నీలో ఉన్నాడు నాలో ఉన్నాడు
సాయి గుడిలో ఉన్నాడు వాడలో ఉన్నాడు
నింగిలో ఉన్నాడు నేలపైన ఉన్నాడు ॥2॥
అంతట ఉన్నాడు అందరిలోన ఉన్నాడు ॥నీలో ఉన్నాడు॥

ఒంటరిలోన ఉన్నాడు
అంటరానివాడిలోన ఉన్నాడు ॥2॥

పేదవాడిలో ఉన్నాడు
పేరువున్నావాడిలో ఉన్నాడు ॥2॥

సాయి అంతట ఉన్నాడు
సర్వాంతర్యామిగా ఉన్నాడు ॥2॥ ॥నీలో॥

చిన్నారిలోన ఉన్నాడు
పండుటాకులో ఉన్నాడు॥ ॥2॥

పశువులో నైన ఉన్నాడు
పండితుడిలోన ఉన్నాడు ॥2॥

సాయి పరమాత్ముడు ఉన్నాడు
పరంజ్యోతిగ వెలుగుతున్నాడు ॥2॥ ॥ ॥ నీలో ॥

గుండెలో ఉన్నాడు
గూడు కట్టుకునున్నాడు ॥2॥

గుండె ఆగిపోయిన
ఆత్మలోన ఉంటాడు ॥2॥

మరు జన్మలో ఉంటాడు
మళ్ళీ కాపాడుతుంటాడు ॥నీలో॥

## 477. అమర యెగి

ముక్కోటి దేవతా రూప
బ్రహ్మాండ నాయకాసాయి
శరణన్న వారికీ రక్ష
శ్రీసాయి జగద్రక్ష



కరుణించెవాడ నీవే
శరణించువాడు నీవే
ప్రేమించెవాడు నీవే
రక్షించువాడు నీవే ॥ముక్కోటి॥

రాజాధి రాజు నీవే
మార్తాండ ప్రభువు నీవే
పాలించినావు జగతినే
మృతిలేని అమర యోగివిగా

కరుణించె వాడు నీవే
శరణించువాడు నీవే
ప్రేమించెవాడు నీవే
రక్షించువాడు నీవే ॥ముక్కోటి॥

ఆశించె జీవులకు ఆశ్రయం
నీ పాదములెగ శరణం
స్మరియించె వారికీ నీవె
సర్వేశ్వరుడవు నీవె

కరుణించె వాడు నీవె
శరణించు వాడు నీవె
ప్రేమించెవాడు నీవె
రక్షించువాడు నీవె ॥ముక్కోటి॥

జన్మించె జీవికీ ఆధారం
జన్మంత తోడు నీ నామం
కడదాక బాధ్యతే నీడిక
తుదిశ్వాస ఐన నీ ఆజ్ఞక

కరుణించెవాడు నీవె
శరణించువాడు నీవె
ప్రేమించెవాడునీవె
రక్షించువాడు నీవె ॥ముక్కోటి॥

## 478. సద్గతి

ఏదీ నీ ద్వారం - దరిచేరెన ఈ ప్రాణం
సాయీ నీ ఒడిచేరెనా? ॥ 2 ॥
ఇది చాలుగ ఈ జన్మం

స్మరించని నీ నామం-స్మరిస్తు వీడని ప్రాణం
ఆశించే నీ అభయం
అనుగ్రహమై కరుణించేనా ॥ఏదీ॥

ఆనాడు నారాయణుడై రక్షించావు గజేంద్రుడినే
వదించావుగ మకరమునే
గజేంద్ర మోక్షముకై

తరించెన నా ప్రాణం
అర్పుడునా కైవల్యముకే



సాయీ నీ హృదయమన
చోటున్నదా ఓ దేవా ॥ఏదీ॥

ఆ శంభోనాధుడె నీవె
శరణించావు నీ భక్తులనె
మార్కెండేయుని మెచ్చావుగ
సద్గతిని కలిగించావుగ

తరించేన నా ప్రాణం
అర్పుడునా కైవల్యముకు
సాయీ నీ హృదయిమున
చోటున్నాదా ఓ దేవా ॥ఏదీ॥

ఈ యుగమున శ్రీసాయీగ
కరుణించె కరుణామయిగ
నా తల్లినే దరిచేర్చావుగ
మోక్షాన్ని ప్రసాదించావుగ

తరించేనా నా ప్రాణం
అర్పుడనా కైవల్యముకే
సాయీ నీ హృదయమున
చోటున్నాదా ఓ దేవా ॥ఏదీ॥

# 479. సాయివారం

నేడీవారం నీ గురువారం
సద్గురుసాయిని కొలిచేవారం
ఇది పర్వదినము పరమాత్ముని వరము ॥2॥
స్మరించువారికి సుఖశాంతి వరము ॥నేడీ॥

కర్పూర హారతి ఇచ్చెద దేవా
కలకండ నీకె నివేదన దేవా ॥2॥

కనకాంబరాలతొ కప్పెద దేవా
కనకాభిషేకం చేసెద ఓ దేవా ॥2॥

కడిగే సేద నీ పాదం మాప్రేమతోనే ॥నేడీ॥

కన్నీరు పన్నీరై కురిపించమాదేవ
కంటిలొజ్యోతులే వెలిగించవా దేవ ॥2॥

అజ్ఞాన చీకటిని తొలగించావా దేవ
అనుదినము నీ ధ్యానం కలిగించవా దేవ ॥2॥

అణువైన నీవని తెలియాలి ఓ దేవా ॥నీది॥

మంగళ వాద్యాలె వినిపించెదా
మధుర రాగాలతొ మరిపించెదా ॥2॥



సాయి అని స్మరియిస్తె వేదమేగా
వేద మంత్రాలసారం శ్రీసాయెగ ॥2॥

స్మరియించని దేవ నీ నామమింకా ॥నేడీ॥

# 480.గుండెలో సాయి

గుడిలోన లేనే లేవుగ
మా గుండెల్లొ దాగినావుగ ॥2॥

సాయి అన్నావారిలో
సాయి నిన్నె తలిచె వారిలో ॥2॥

ఏమి వద్దన్న వారిలో
సాయి నిన్నె కోరెవారిలో ॥2॥

కనిపెట్టుకుంటావు కొలువుంటావు
నీ లీల ఏమిటో చూపుతుంటావు ॥గుడి॥

నిన్నె నమ్మిన వారిలో
నీ వున్నా వనుకున్న వారిలో ॥2॥

సాయి హారతి చేసెవారిలో
సాయినె కొలిచె వారిలో ॥2॥

గురువారం మెచ్చె వారిలో
గురుపాదం నమ్మిన వారిలో ॥2॥

కనిపెట్టుకుంటావు కొలువుంటావు
నీ లీల ఏమిటో చూపుతుంటావు ॥గుడి॥

నిన్నె స్మరించువారిలో
నీ రూపం ధ్యానించెవారిలో ॥2॥

సాయి సేవ ఆశించె వారిలో
సాయిని ప్రార్థించెవారిలో ॥2॥

సాయి ఊదినే నమ్మెవారిలో
సాయి పూజనె చేసేవారిలో
కనిపెట్టుకుంటావు కొలువుంటావు
నీ లీల ఏమిటో చూపుతుంటావు ॥గుడి॥

నిన్నె మ్రొక్కినవారిలో
నీ పూజలె మెచ్చెవారిలో ॥2॥

సాయిశరణం అన్న వారిలో
సాయి చరణం నమ్ముకున్న వారిలో ॥2॥

సాయి పాటలె పాడెవారిలో
సాయి నామం పట్టుకున్నవారిలో ॥2॥

కనిపెట్టుకుంటావు కొలువుంటావు
నీ లీల ఏమిటో చూపుతుంటావు ॥గుడి॥





# 481. దత్తశక్తి పీఠాలు

శ్రీపాదవల్లభ అవతార-శ్రీస్వామి సమర్థ అవతార ॥2॥
మాణిక్య ప్రభు అవతార ॥2॥

నరసింహ సరస్వతి అవతార
అవధూత చింతన దత్తాత్రేయ

శ్రీసాయి సమర్థ సద్గురు నాథా ॥2॥

అత్రి అనసూయ పుత్రుడవైనావు
ఆదివినె విడిచి భువికే దిగినావు ॥2॥

త్రిమూర్తి తిరిగిన భూమండల మిది
భూమాతకే పుణ్యం నీ పాదం మోసె

అవధూత చింతన దత్తాత్రేయ
శ్రీసాయి సమర్థ సద్గురు నాథా ॥2॥

అవతార పురుషుడై అవతరించిన
ఈ పృధ్విపై నడిచే దేవుడె నీవె ॥2॥

దేవాది దేవుని నిలయమె శిరిడీ ॥2॥

ఈ పుణ్యక్షేత్రం దర్శిస్తే భాగ్యం
అవధూత చింతన దత్తాత్రేయ

శ్రీసాయి సమర్థ సద్గురు నాథా ॥2॥

సంపూర్ణ మానవ రూపమె దాల్చి
ఈ పుడమినేలె మహరాజు నీవె ॥2॥

నీ శక్తి పీఠాలు చూసిన ధన్యం ॥2॥

ఈ జన్మకి చాలు ఇది నీ ప్రసాదం
అవధూత చింతన దత్తాత్రేయ
శ్రీసాయి సమర్థ సద్గురునాథా ॥2॥ ॥శ్రీపాద॥

## 482. నటరాజ సాయి

నాట్యమాడె నటరాజువలె శ్రీసాయి ॥2॥
నాడు చావడిన ఆడెనట శ్రీసాయి
నాటి చావడోత్సవమెగ కనులపండుగ

దేవతలెల్ల దిగినారంటా ఆనాడు ॥2॥
పూలవాన కురిపించారట ఆనాడు
కురిసె వాన దయజల్లుగా ఆనాడు

తడిసినారు ఆ వానలోన సాయిభక్తులు ॥2॥
ధన్యులైనారు దీవెనెలె పొందినారు
పూలవాననె కనులారా చూసినారు ॥నాట్య॥



ఆనంద తాండవమె ఆడె ఆనాడు ॥2॥
కైలాస శివుడె శ్రీసాయీ అన్నారు
శివతాండవమునె కళ్ళారా చూసినారు ॥నాట్య॥

పాటలెపాడి పరవశించినారంట ॥నాట్య॥
పరమాత్మునికి హారతినె ఇచ్చారట
సాయి చావడిలో శయనించినారంటా

## 483.పిలుపు

రమ్మని పిలిచేవు శిరిడీ రప్పించేవు ॥2॥
మొర ఏమిటన్నావు ఆలకించెదన్నావు ॥రమ్మని॥

కోర్కెలు ఎన్నొ చెప్పెవారెందరో
బాధను విడమరచి వినిపించెవారెందరో ॥2॥

వినుకోవాలని ఆదుకోవాలని
నెరవేర్చాలని కరుణించాలని ॥రమ్మని॥


నిను చూడాలని మాట్లాడాలని
ప్రశ్నించాలని వేచిరి ఎందరో ॥2॥

దర్శించమని వినిపించమని
బదులివ్వాలని భారము తీయాలని ॥రమ్మని॥

తీరిన మ్రొక్కులు తీర్చాలనె వారిని
ఏ జన్మములో ఋణగ్రస్థులని ॥2॥

తీర్చెయాలని తిరిగిరావాలని
నీదరి ఈడ్చెవు నీ దయచూపేవు ॥రమ్మని॥

## 484.ఆట



ఏడి నాసాయి ఎక్కడ ఉన్నాడు
ఏ మూలదాగి ఆటాడుతున్నాడు
అడుగడుగు నిబిడీకృతమైనాడని తెలిసి
నే శిరిడీ చేరాను సాయిని చూడాలని

దీనులను కాపాడే దేవుడె నీ వెనని
దేవుడు ఉన్నాడని సందేహము లేదని
ఈ దేహమె నీదని నీ వేగ రక్షని
ఈ పరీక్ష చాలని కనిపించవేమి ॥ఏదీ॥

వేపచెట్టు నీడన ధ్యానించేవోనని
గురుస్థానమున నీవె కనిపించేవోనని
ప్రదక్షిణె చేసాను-ఆ వృక్షం చుట్టు
కనుతెరిచితిరిగాను కనిపిస్తావోనని ॥ఏదీ॥

లెండిబాగ్‌న నీవు కనిపిస్తావోనని
తోటంత నీళ్ళను పోస్తావు నవెనని
పరుగిడుతూ వచ్చాను లెండి తోటకు నేను
తోటంత గాలించా నీ జాడకోజం ॥ఏదీ॥





ధునిమంట ముంగిట కూర్చొని ఉంటావని
ధునిలోని కట్టెలను కాలుస్తుంటావని
ద్వారక మాయి మెట్లను ఎక్కాను నేను
కంటిలొ ఒత్తులు వేసి వేచానె నీకై ॥ఏదీ॥

చావడి ఒడిలోన నిదురించేవోనని
కనుతెరచి నిదురిస్తు నను చూస్తావోనని
ఆశతొ అడుగిడినాను చావడిన నేను
నిరాశ చూపకు సాయి ఆశీర్వదించు ॥ఏదీ॥

## 485.నా ఆత్మదైవం

నా ఆత్మ దైవమూ ఆనంద దైవము
ఆరాధ్య దైవమూ ఆ సాయిదైవము ॥2॥

శరణం అన్నానని కరుణ చూపినాడు
నా తోడు నీడగ నాతోనె ఉన్నాడు
నాకు నువ్వున్నాడు నీకు నేనన్నాడు
నేనుండగ నీకు భయమెందుకన్నాడు ॥నా ఆత్మ॥

ఏ చిన్ని నా బాధ తానోర్వ లేడుగా
నా కన్న ముందుగా తాను ఏడ్చెనట ॥2॥

నా ఆనందమునె తాను ఆశించెనట
అందుకు తాను అనుభవించునట ॥నా ఆత్మ॥

నా కొద్ది సేవను తను మరచిపోలేదు
నాకేమి కావాలో కనుగొంటున్నాడు ॥2॥

నాలోని లోపాలు మన్నించాడుగా
నా పాపాలను తాను మోసాడుగా ॥నాఆత్మ॥

రేయినే నిదరోతె తాను మెలుకుంటాడు
నా ఊపిరి ఆగునని కాచుకొని ఉంటాడు
నా ప్రాణమాడెనంటె తన రక్షయెగా
ఏ బాధ రాకుండా అడ్డుకుంటాడుగా ॥ నా ఆత్మ॥

## 486. పుట్టినిల్లు

నా తల్లి తండ్రి నా గురువు దేవుడు
శిరిడీపురివాసి శ్రీసాయినాధుడ ॥2॥
నా పుట్టినిల్లు నా మెట్టినిల్లు
నా గురుకులం నా దేవాలయం

నా దయామయి సన్నిధి శ్రీసాయి నిలయం
శిరిడీ క్షేత్రం నా పుణ్యఫలం ॥నా తల్లి॥
మమతానురాగం శ్రీసాయినడత
ప్రేమకు నిర్వచనం శ్రీసాయి రూపం ॥2॥

లాలించె తల్లి నా పాలిట శ్రీసాయి
పాలించె తండ్రి నా తండ్రి శ్రీసాయి




चरण श्री शिरडी साईबाबा

నా దయామయి సన్నిధి శ్రీసాయి నిలయం
శిరిడీ క్షేత్రం నా పుణ్య ఫలం

అనాధులకు ఆనందనిలయం ఈ శిరిడీ
శ్రీసాయి భక్తులకి పుట్టిల్లె శిరిడీ
శిక్షించె హక్కునా యజమానికి కలదు
నా సాయి అందరికి యజమానియె అతడు

నా దయమాయి సన్నిధి శ్రీసాయి నిలయం
శిరిడీ క్షేత్రం నా పుణ్యఫలం ॥నాతల్లి॥

జ్ఞానోదయ విద్యాలయం నా సాయి గురుకులం
ప్రశాంతి కరుణాలయం నా సాయి ఆలయం ॥2॥

బోధించె గురువు నా సద్గురు శ్రీసాయి
అభయదాత విధాత నా దేవుడె శ్రీసాయి
నా దయమయి సన్నిధి శ్రీసాయి నిలయం
శిరిడీ క్షేత్రం నా పుణ్య ఫలం ॥నా తల్లి॥



## 487 ఆనంద జీవితం

ఏ ఒడుగు దొడుగు లేని జీవితం
ఆనంద జీవితం ఆ పరమాత్ముని వరం ॥2॥
సాయీ నామ స్మరణతో సాగినదీ జీవితం ॥2॥
ఇదిసాయి మయం - శ్రీ సాయి కరుణం ॥ఏ ఒడుగు॥

ఈనాటిదా ఈ బంధం ఏనాటిదోగా
సాయి గుర్తించినాడుగా
గురిపెట్టి గుండెలోన దయనె
పంచేసినాడుగా దారి చూపించినాడుగా
రహదారి మారెపూలబాటగ సాయినామ స్మరణతో ॥2॥
ఇది సాయీవరం - శ్రీసాయి కరుణం ॥ఏ ఒడుగు॥

ఒక పూట ప్రేమబంధమా ఇది శాశ్వతమేగా
సాయి ముడి వేసినాడుగా
కనిపెట్టి కళ్ళలోని ప్రేమ
కురిపించినాడుగా వెలుగైనాడుగా
కురిసేను ప్రేమ జల్లులె సాయినామస్మరణతో ॥2॥
ఇది సాయీవరం - శ్రీసాయి కరుణం ॥ఏ ఒడుగు॥

చిరకాల మరువనీ బంధం ఇది తెగనీ బంధం
సాయి ప్రేమాను బంధం
చిరస్థాయి బంధమై నిలిచె
కలకాల సుఖముతో ప్రేమాకరుణతో
కలిసొచ్చె కాలమె నడిచె సాయినామస్మరణతో ॥2॥
ఇది సాయి వరం - శ్రీసాయి కరుణం ॥ఏ ఒడుగు॥





## 488 ధ్యానం

ధ్యానించుమయ శిరిడీ సాయిని ॥2॥
జ్ఞానముకై నీ జ్ఞానముకై
అజ్ఞాన చీకటి తొలగాలని
దీపావళి వెలుగె చూడాలని ॥2॥
ధ్యానించుమయ - ధ్యానించుమయ
ధ్యానించుమయ శిరిడీ సాయిని ॥2॥

ధ్యానముతో సాయిని పిలువాలి - మనసారా
సాయిని కొలవాలి ॥2॥
నీ అహమునె వదలి సాయీపాదం పై
సర్వశ్యశరణం వేడి తీరాలి ॥2॥
ధ్యానములో లగ్నమె కావాలి ॥2॥
ధ్యానించుమయ శిరిడీ సాయిని
ధ్యానించుమయ శిరిబీ సాయిని ॥ధ్యాని॥

ధ్యానమెగా జ్ఞానాన్ని పెంచెగ
వెలిగే జ్యోతిగ వెలుగైనుగా ॥2॥
ఆ వెలుగే శ్రీసాయికరుణెగ
ఆ కరుణామయి దీవెనెలేగా ॥2॥
ధ్యానములో శ్రీసాయిని చూసి ॥2॥
ధ్యానించుమయా శిరిడీ సాయిని
ధ్యానించుమయ శిరిడీ సాయిని ॥ధ్యాని॥

ధ్యానముతో సాదన గెలవాలి
సాయీ సాదకుడనిపించాలి ॥2॥
నీ జీవితమె అర్పించాలి సాయిసేవకై జీవించాలి ॥2॥
ధ్యానమెగా నీ జీవిత పరమార్థం ॥2॥

ధ్యానించుమయ శిరాడీ సాయిని
ధ్యానించుమయ శిరిడీ సాయిని ॥ధ్యాని॥

## 489 ఓం శ్రీ

ఆదిశేష - ఆదిగువా
అనంతకోటి నాయక సద్గురునాధ ॥2॥
పన్నగ భూషణ సాంబ సదాశివ సాయి ॥2॥
సర్వేశ్వర ఈశ్వర సదాశివ సాయి ॥ఆది॥॥2॥

శేషాద్రి శిఖరాన్న వెలసిన శ్రీహరి
శ్రీశైల శిఖరాగ్ర మల్లిఖార్జున ॥2॥
శివకేశవులు ఒకటిగ వెలసినావు శిరిడిన
శ్రీసాయి అనిన పలికినావు నీవట ॥ఆది॥

ఓం సాయినాధ ఓంకార రూప
శ్రీసాయి రామ శ్రీకారం నీవెర ॥2॥
హరిహర స్వరూప ఆనందరూప
శిరిడీనివాస శ్రీసాయి నాధ ॥ఆది॥

శంఖు చక్రాధరి షడ్భుజ శ్రీహరి
ముక్కంటి త్రిశూలి కైలాసగిరి జటాధరి ॥2॥
వైకుంఠ కైలాసం నీ ద్వారక మాయి
శిరిడీ శ్రీసాయా ఆశ్రిత రక్షకరి ॥ఆది॥

## 490. సాధ్యం

వేలపూలు కోసుకొస్త సాయి దేవ - ఓ సాయిదేవ
నీపూజ కోసం తీసుకొస్త సాయిదేవ - ఓ సాయిదేవ



శ్రీసాయి ప్రసాదం-19వ భాగము
పాటలు/భజనలు 487-513

చుక్కలన్ని కోసుకొస్త సాయిదేవ - ఓ సాయిదేవ
చక్కగ అలంకరిస్త సాయిదేవ - ఓ సాయిదేవ

నమ్ముకుంటె జరగదా సాయిదేవ - ఓ సాయిదేవ
నీ నామమెంతొ శక్తిదోగ సాయిదేవ - ఓ సాయిదేవ ॥వేల॥

సంద్రమంత తోడుకొస్త సాయిదేవ - ఓ సాయిదేవ
నీ పాదాలనె కడుగుతాను సాయిదేవ - ఓ సాయిదేవ
చందమామ తెంపుకొస్త సాయిదేవ - ఓ సాయిదేవ
చంద్రహారముగా నీకువేస్త సాయిదేవ - ఓ సాయిదేవ
నమ్ముకుంటె జరగదా సాయిదేవ - ఓ సాయిదేవ
నీ నామమెంతొ శక్తిదోగ సాయిదేవ - ఓ సాయిదేవ ॥వేల॥

పుట్టలోన చేయి బెడత సాయిదేవ - ఓ సాయిదేవ
నాగమణి నీకు తీసుకొస్త సాయిదేవ - ఓ సాయిదేవ
మంచు కొండ ఎత్తుకొస్త సాయిదేవ - ఓ సాయిదేవ
మంచుపల్లకి తయారు చేస్త సాయిదేవ - ఓ సాయిదేవ
నమ్ముకుంటె జరగద సాయిదేవ - ఓ సాయిదేవ
నీనామ మెంతొ శక్తిదోగ సాయిదేవ - ఓ సాయిదేవ ॥వేల॥

కోటి దీపాలు పెడత సాయిదేవ - ఓ సాయిదేవ
దీప మారకుండ అడ్డుపడత సాయిదేవ - ఓ సాయిదేవ
గాలినె పట్టుకుంట సాయిదేవ ఓ సాయిదేవ
నా గుప్పిటలో దాచుకుంట సాయిదేవ - ఓ సాయిదేవ
నమ్ముకుంటె జరగద సాయిదేవ - ఓ సాయిదేవ
నీ నామమెంతొ శక్తిదోగ సాయిదేవ - ఓ సాయిదేవ ॥వేల॥

## 491. నమ్ముకుంట దేవ

ఏదయ నీ దయ చూపించు దేవ
ఈ దీనుడనె కరుణించు దేవ
కలకాలం నిన్నె నమ్ముకుంట దేవ
నమ్మినాక నిన్ను వదలనింక దేవ
సాయినీతోడయ్య - నన్ను నమ్మవయ్య
నాపై నీ జాలి చూపించవయ్య ॥2॥ ॥ఏ దయ॥

అమ్మ అన్నవారికి తల్లివైనావట
తల్లి ప్రేమ చూపి లాలించినావట ॥2॥
ద్వారక ఉయ్యాలలో ఊపినావు నీ వట
ద్వారక మాయిలో చోటు ఇచ్చావట
సాయినీ తోడయ్య - నన్ను నమ్మవయ్య
నాపై నీ జాలి చూపించువయ్య ॥2॥ ॥ఏ దయ॥

నోరులేని జీవులకు కూడు పెట్టినావట
రోగులన్న వారికి మందు నీ వెనట ॥2॥
దునిలోన పాపాలను కాల్చివేస్తావట
గాయాలను మాయం చేసినావు నీ వట ॥2॥
సాయి నీ తోడయ్య - నన్ను నమ్మవయ్య
నాపై నీ జాలి చూపించవయ్య ॥2॥ ॥ఏదయ॥

జాలిలేని వాళ్ళ పై జాలి చూపినావట
జాలి గుండెతొ నీవు మన్నించినావట ॥2॥
దయలేని హృదయాలనె మార్చినావు నీ వట
దయామయుడె నీవై వెలసినావు నీ వట
సాయి నీ తోడయ్య నన్ను నమ్మవయ్య
నాపై నీ జాలి చూపించవయ్య ॥2॥ ॥ఏదయ॥





## 492. సాయి సాయని అనవేల

బాధనె నీవు పడనేల ఒంటరిని అనుకోనేల
ధైర్యముగ నిలబడనేల
నీ నమ్మకమేల విడనేల
సాయి సాయని అనవేల - సాయి శరణం అనవేల ॥బాధనె॥

చీకటి వెనుక వెలుగేగా
వెలుగె దేవుడి కరుణయెగా
కరుణామయిని వరమేగా
ఆ వెలుగే దారై చూపునుగా
సాయి సాయని అనవేల
సాయి శరణం అనవేల ॥2॥ ॥బాధనె॥

ఒంటరికి తోడని పించేది
ఒటమిని మరిపించేది
స్మరణమె ఒకటే మార్గముగా
సాయి స్మరణం నిన్నె రక్షించెగా
సాయి సాయని అనవేల
సాయి నీతో పలికెనుగా ॥2॥ ॥బాధనె॥

తోచిన సేవయె చేసినచో
నీ సేవయె మాధవ సేవయెగా
మాధవుడె కరుణించునుగా
నీకష్టాలను విడిపించునుగా
సాయి సాయని అనవేల
సాయి నారాయణుడేగా ॥2॥ ॥బాధనె॥

## 493. కంటిలో ప్రేమ

ఎంతొ వింతటి రూపం
శిరిడీ సాయి స్వరూపం
ఏదో తెలియని బంధం
సాయి ప్రేమాను బంధం
కనులోతున దాగిన ఆ ప్రేమ ॥2॥
కరుణించెనట అనంతముగా ॥ఎంతొ॥

కనిపించునుగా సౌమ్యమెగా
కడు సామాన్యుడిగ సాయెనట
మాయతొ కప్పి నటియించునుగా
మనిషిగ మసలుతు తిరిగెనటా
కడులోతున దాచిన ఆ మహిమను ॥2॥
వెదజల్లెనటా భువిపైన ॥ఎంతొ॥

కనిపించదుగా ప్రేమా
కనిపించని వాడే దేవుడుగా
ప్రేమంటేనే సాయేగా
కనిపించక ప్రేమించెనట
కడుప్రేమనిండె ఆ హృదయమెగా ॥2॥
ఆ దేహమెగా దేవాలయముగా ॥ఎంతొ॥

కనుగొనలేని ఆ బంధం
సాయి ఋణాను బంధం
ఏ జన్మయినను తీర్చనిది
తీరని ఋణమెగ మరుజన్మకి
తెగిపోనిదిగా సాయి బంధం ॥2॥
ఇది సాయి ప్రేమాను బంధం ॥ఎంతొ॥





## 494. ఆనందం

అది ఆనందమెగా దేవా ॥2॥
నిను స్మరియిస్తు బాధలు పడినను
ఓర్చలేని జీవితమే అయినను
అది ఆనందమెగా దేవా ॥2॥
కష్టాలెన్నొ కన్నీళ్ళైనను
కంటిలొ ధారగా కనిపించినను ॥2॥
కడలిగ పొంగి పీడించనను
నిను స్మరియిస్తు భాదలె పడతా ॥అది॥

కండలె కరిగి మాటే తడపడి
ఓపిక అలసి నే నీరసించిన ॥2॥
సాయి అనుకొనె శక్తియె చాలుగ
నిను స్మరియిస్తు భాదలె పడతా ॥అది॥

మానని దెబ్బతొ కృశించిపోని
మారని కర్మతొ నశించిపోని ॥2॥
సాయి నిను మరువని గుణమేగ
స్మరియిస్తు బాధలె పడతా ॥అది॥

## 495. పేదల పెన్నిధి

పట్టు బట్టనె కట్టలేదు
నీవు బంగారు కిరీటమె పెట్ట లేదు ॥2॥
మాసిన బట్టలె కట్టినావు
నీవు తలకే పాగ చుట్టినావు ॥2॥
రాజ్యాలు కోటలె ఎరుగవుగా
నీకు భోగాలె భాగ్యాలె ఎరుగవుగా ॥2॥

అయినా రాజాధి రాజువు నీవేగ
సాయి పేదల పాలిట పెన్నిధిగా ॥2॥ ॥పట్టు॥

మసీదులోన ఉంటావు
ధుని మసిలో కూర్చొని వుంటావు ॥2॥
కాలీన బూడిదను చేతిలొ పట్టి
నీ గుప్పిటన దాచుకొని వుంటావు ॥2॥
సింహాసనం నీకు లేనె లేదుగ
నీవు బండరాయినే కోరుకుంటావు ॥2॥
అయినా రాజాధి రాజు నీవేగా
నీవు పేదల పాలిట పెన్నిధిగా ॥2॥ ॥పట్టు॥

చెట్టు నీడలో ఉంటావు
నీవు తోటలో నీళ్ళనె పోస్తావు ॥2॥
పచ్చికుండలనె మోస్తావు
నీవు మెచ్చిన ఇంట రొట్టె తింటావు ॥2॥
పంచభక్ష పరమాణం ఆశలేదుగా
నీకు పంచ కళ్యాణి లేనె లేదుగా ॥2॥
అయినా రాజాధి రాజు నీవేగా
నీవు పేదల పాలిట పెన్నిధిగా ॥2॥ ॥పట్టు॥

పట్టు పరుపులె నీకు లేవు
కంటి రెప్ప పాటు నిద్ర లేనెలేదు ॥2॥
ఇటుక చేతిలో పట్టినావు
పాదరక్షలె లేక నీవు తిరిగి నావు ॥2॥
ఇల్లు వాకిలీ నీకు లేనె లేవుగా
నీవు ఏ చోటనైన ఉంటావుగా ॥2॥
అయిన రాజాధి రాజువు నీవేగా
నీవు పేదల పాలిట పెన్నిధిగా ॥2॥ ॥పట్టు॥





## 496. విలువ

కోరినది ఒకటి దేవా
కోటి వరాల సాయి
తలిచాను ఒక్కసారి
నిలిచావు నీడగా దేవా
ఇది నీ లీలా కనిపించెనుగ ॥2॥
విన్నది నిజమై బుజువాయెనుగా ॥కోరిన॥

కనిపించెదంత భ్రమ అనుకొని
కనుమూసి నడిచ మైమరచి
కనిపించె మాయ నీ మాయె అని
తెలిసాక కనులె తెరిచాగా
ఇది నీ మలుపు నాకను విప్పు ॥2॥
కన్నది నిజమై బుజువాయేగ ॥కోరిన॥

వినిపించె దంత విడ్డూరమని
నిను పరీక్షించినాగా దేవా
ఒక కోర్కె కోరినాగా దేవా
తీర్చేవా లేదా పొంచితి సాయి
ఇది నీ కరుణ కనిపించెనుగా ॥2॥
కోరినది నెఱవేరెనుగా ॥కోరిన॥

నడిచేది అంత నాసొత్తేనని
నా తెలివి చూసి మురిసితిని
నెనొకటి తలచినాగాని
దైవమె ఒకటి తలిచెనుగా
ఇది గుణపాఠం నాకీ పాఠం ॥2॥
నీ విలువ తెలిసె ఓ సాయి ॥కోరిన॥

## 497. జాలి

నిలబడినాను నీ మసీదు నేముందరా ॥2॥
సాయి దయచూపరా
రావ కనిపించవా
అనుమతి ఇవ్వవా
నన్ను దరిచేర్చవా

వాకిటిన వేచానుగా వేయి కనులతో
వేల జనులలో ఒకడినై కాకపోతిగా
నా తలరాత ఇంతేనా నా సాయి
దురదృష్టమంతా నాకేగ ఓ సాయి
సాయి దయచూపరా రావ కనిపించవా
అనుమతి ఇవ్వవా నన్ను దరిచేర్చవా ॥నిల॥

కాలమే తిరిగే వేగముగా ఓ సాయి
ఋతువులే మారిపోయెనుగా ఓ సాయి
ఏటేట గడిచెగా ఏళ్ళునాకే
ఎంతకాలమొగా ఈ శిక్ష ఓ సాయి
ఒర్పు సహనమె నశించి పోయె ఓ దేవ
ఒర్వలేనిక మన్నించర ఓ సాయి
సాయి దయచూపరా రావ కనిపించరా
అనుమతి ఇవ్వవా నన్ను దరి చేర్చవా ॥నిల॥

కాలమె ఆగిపోదుగా నాకోసమె
గడిచె గడియలకె లేదుగా జాలి నాపై
జాలినాపైన నీకె లేనినాకు
జాలిచూపెది ఇంకెవ్వరు లేరునాకు





ఏడ్చినాను నేనెంతగా ఏమిలాభం
కళ్ళలోని కన్నీళ్ళు ఇంకి పోయె దేవా
సాయి దయచూపరా రావ కనిపించరా
అనుమతి ఇవ్వవా నన్ను దరిచేర్చవా ॥నిల॥

కాలమె నవ్వె నన్ను చూసి ఓ దేవ
కలికాలమని అందుకె అన్నారా సాయి
కాలమె కలసి రాకపోని నన్ను చూసి
కఠిన బాధలతో శిక్షించని సిద్ధమె సాయి
సాయి నన్ను మన్నించెవని నమ్మకమొగా
నిలబడినాను నీ ముంగిట ఓ దేవ
సాయి దయచూపరా రావ కనిపించరా
అనుమతి ఇవ్వరా నన్ను దరిచేర్చవా ॥నిల॥

## 498. సంతోషి మాత

ఒకరికి ప్రేమ ఒకరికి కరుణ
ఒకరికి దయ చూపే దేవా
నీ పేరు శ్రీసాయి బాబా
మధురం మధురం నామమె మధురం
సాయి నామమె మధురం
సాయినామమె సుమధురం
స్మరియించె ప్రతి ప్రాణికి ఔషదం
ఆ దేవుడు సృష్టించిన అమృతం ॥ఒకరి॥

ఒకరిని ఎక్కువ ఒకరిని తక్కువ
భేదము చూడని భగవానుడివి
నీ పేరు శ్రీ సాయి బాబా
అందరిని ప్రేమించే వాడివి

అందుకె అంతా నీ దరి చేరి
నీ చరణమునె మ్రొక్కును దేవా ॥ఒకరి॥

ఒకరిని పిలిచేవు ఒకరితొ పలికేవు
కనిపించేవు ఒకరికి దేవా
నీ పేరు శ్రీ సాయి బాబా
ఎందరికో నీ అనుగ్రహము దేవా
ఎందరొ నిన్నె నమ్మినారుగా
నారాయణుడే నీవన్నారుగా ॥ఒకరి॥

ఒకరికి ఒకరూపం ఒకరికి మరొరూపం
కనిపించేవు కరుణామయి నీ పేరు శ్రీ సాయి బాబా
అందరిని సంతృప్తిని పరచి
సంతోషాన్ని ఇచ్చే దేవా
సంతోషి మాతవు నీవె దేవా ॥ఒకరి॥

## 499. సాయి రావా దేవ

నా ఇంటికి రావా దేవా సాయి
భిక్షాటన చేయవా నా సాయి ॥2॥
నీదీ కరుణా నా సంపద
నీ బాకీ తీరునా నా దేవా
సాయి రావా దేవా
అందుకోవా భిక్షా ॥2॥ ॥నా ఇంటి॥

అవకాశము మీయుమా దేవా సాయి
నా చేతి రొట్టె వడ్డించెద సాయి ॥2॥
మా అన్నదాత నా అన్నపూర్ణ
నీ దయాభిక్షా నా ఇంటిలోనా
సాయిరావా దేవా అందుకోవా భిక్షా ॥2॥ ॥నా ఇంటి॥





అపురూపమైన నీ రూపం చూపి
భూమండలం ఏలు హస్తము చాపి ॥2॥
మా ఇంటి దీపం మా కంటి వెలుగు
నీ దివ్య దృష్టి నా ఇంట రక్ష
సాయి రావా దేవా అందుకోవా భిక్షా ॥2॥ ॥నా ఇంటి॥

ఆశీర్వదించగా రావా దేవా
నీ ప్రేమజోళి చూపించగ రావా ॥2॥
దేహీని నేను దాతవు నీవు
నీదయతోనె గడిచేను నేడు
సాయి రావా దేవా
అందుకోవా భిక్షా ॥2॥ ॥నా ఇంటి॥

## 500. నరసింహ సాయి

ఆగ్రహించకూ దేవా నీ ఉగ్రరూపము చూపకురా ॥2॥
నరసింహ సాయిగ మారకురా
మెమంతా భయపడి పొదుమురా ॥ఆగ్ర॥

భక్తులు నీకే చేసె అగచాట్లు మెచ్చక పోతే
నిండుగ అలంకరిస్తె అలవాటేలేదని అలిగి ॥2॥
ఉగ్రరూపముతో గర్జించి
స్తంభాలను నీవు పెకలించి
పెనుతుఫానులా మార్చకురా
మెమంతా భయపడి పొదుమురా ॥ఆగ్ర॥

నీవె అలిగావంటే ఆనింగే గజగజవణికే
పొంగె కెరటాలెన్నొ ముందుకు సాగక ఆగె ॥2॥
పుడమి అదిరి పోయెనుగా దేవా
ప్రతిధ్వని వినిపించగనె దేవా ॥2॥

అగ్ని గుండముగా మారకురా
అహుతిఐ పోయెమురా ॥ఆగ్ర॥

ద్వారక మాతె అలిగిన అడుగడుగున గండాలెగ
ప్రేమయె కరువాయెనుగా
కరుణించె వారే లేరుగా ॥2॥
ఆడంబరములె చేయముగ
నీవు నిరాడంబరని తెలిసెనుగా
శాంతించుమ శ్రీ సాయి దేవా
శరణం శరణం సాయిదేవా

## 501. బోలో సాయి

సాయి బోలొ - సాయి బోలొ - సాయి బోలొ బాబా బోలొ
శిరిడి బాబ బోలొ సాయి బాబ బోలొ ॥2॥
అలసిపోతె సాయి అనుకున్నక్షణమె
అనుక్షణమె సాయి కరుణ నీకు సాయిశక్తి నీకూ
చెప్పరాని బాధ చెప్పుకున్నప్పుడు
సాయికి చెప్పినప్పుడు
నీ బాధ తీరిపోయెను గుండె కుదుట పడెను ॥సాయి॥

నడక తప్పి తప్పుదారి నడచినపుడు
సాయిని తలచినపుడు
నీ దారి మార్చివేయును రహదారి నీకె చూపును ॥సాయి॥

చేతకాని కార్యం తలపెట్టినపుడు
సాయిని తలచినపుడు
నీ కార్యమె ఫలించె సాయి కార్యదర్శి అయ్యెను ॥సాయి॥

ఏది తప్పు ఏది ఒప్పు తెలియనపుడు
సాయిని అడిగినపుడు జవాబు నీకె దొరికేను
సమస్య తీరిపోయెను ॥సాయి॥





## 502. విశ్వరూపం చూపించగరా

ఏది ఏది ఒకసారి.......... ॥2॥
నీ విశ్వరూపమునె చూపించగరా
ఓ శిరిడీ సాయి
నిను విశ్వాసముగా నమ్మినానుగ నా శిరిడీ సాయి
సాయి అంటే అడిగిన విచ్చె
దేవుడు నీ వన్నారుగా దేవా
దయగల దేవుడె నీ వన్నారుగా ॥ఏది॥

కనులారా నే చూడని దేవ ॥2॥
కలకాదు నిజమవ్వాలనిగా నా శిరిడీ సాయి
కనిపించాలి నా కనుల ముందుగా నా శిరిడీ సాయి
సాయి అంటే కరుణా మాయని ॥2॥
తన ఆత్మలింగాన్ని ఇచ్చె ఆ పరమ శివుడే నీ వని
దానాన్ని చేసె దానగుణశీలి జాలిగుండె నీదని ॥ఏది॥

మై మరవాలి చూడగనె దేవా ॥2॥
సాయినామ స్మరణతొ మైమరచి
నిను దర్శించాలి దేవ
దర్శించగనె నా పాప కర్మములె
నశించనుగా నా దేవ
సాయి తలచిన అసాధ్యమా ॥2॥
తన శక్తి ఎరుగని సంజీవి నెత్తిన
చిరంజీవివి నీ వేగ
చిరుపాపకైన కొండంత ధైర్యము నీవేగా నా దేవ ॥ఏది॥

పిలిచిన పలికూ దేవుడె నీ వని ॥2॥
మనసంత నింపుకొని నిండుగనిన్నె

పిలిచాగ నా దేవా
నీ నామమె పలికాన నేగా
నను రక్షించావుగా నా దేవా
సాయి అంటే ప్రేమయెగా ॥2॥
ప్రేమంత పంచె ఆ జగన్మాత
శ్రీ సాయి నాథుడేగా
బంగారు మనసుతో తళ తళ లాడే
తండ్రి నా సాయెగా ॥ఏది॥

## 503. సాయినె స్మరించుకో

సాయినె స్మరించుకో సాయి ప్రేమనోచుకో ॥2॥
సాయి సాయి అంటు సాయి జపం చేసుకో
సాయి ప్రేమమూర్తిరా ప్రేమ నీకు దక్కురా ॥2॥
ప్రేమతో సాయి అంటే ప్రాణమైన ఇచ్చురా ॥2॥ ॥సాయినె॥

స్వచ్ఛమైన మనసునె పెంచుకో సోదరా ॥2॥
సాయి నామస్మరణతో మారిపో సోదారా ॥2॥
సాయి సేవకావలని కోరుకో సోదరా ॥2॥
జరిగేది ఏదైన సాయి ఆజ్ఞ అనుకొరా ॥2॥
సాయి ప్రేమ దక్కురా
నీ రాత మారి పోవురా ॥2॥
నీ చుట్టు సాయిగీత
నీకు అదే రక్షరా ॥సాయినె॥

కష్టమైన వదలకురా ఒర్పుతో జయించర ॥2॥
ఒడినా విడువకురా సాయినామం సోదర ॥2॥
సాయి కోసం తలవంచుట తప్పులేదు సోదరా ॥2॥
తలవంపులెన్నైన తలచుకోకు సోదర ॥2॥





సాయి కరుణించుర నీ కష్టాలే తీరురా ॥2॥
నీ నీడ నీది కాదు సాయి నీడ తెలుసుకోరా ॥2॥ ॥సాయినె॥

మంచినే ఎంచుకో దైవాన్ని నమ్ముకో ॥2॥
సేవయే దైవమని మరువకు సోదరా ॥2॥
నీ సేవ నే ప్రతిఫలాన్ని కోరుకోకు సోదరా ॥2॥
ప్రతి పాదించుటయె నీ బాధ్యతకద సోదరా ॥2॥
సాయి చూసేనురా ఆశీసులె ఇచ్చెనురా ॥2॥
సాయి ఆశీసులెగ ఆనందము సోదరా ॥2॥ ॥సాయినె॥

## 504. సూర్య చంద్రులు

నీ కనులలోని ఆ ప్రేమ - కడుపు నింపెరా
మా కడుపు నింపెరా
నిను చూస్తుంటె గడిచె కాలం
తెలియ కుందిరా
మాకు తెలియకుందిరా
సాయంటె ఎందరికో ప్రేమయేగా
అందుకె పిలిచారుగ నిను ప్రేమ సాయని ॥నీకను॥

ప్రేమంటే ప్రేమగ చెప్పలేని ప్రేమ
సాయి ప్రేమలేని వాడు లేడు చూడు సాయి ప్రేమ ॥2॥
కనులలోని ఆ ప్రేమయె కరుణించెగా
సాయి కనులలోని ఆ ప్రేమయే కరుణించెగా
సాయి కనులె చూస్తెనె ప్రేమ పొంగుగా
సాయి ప్రేమ పొందుగా ॥నీకను॥

ఆకలి దప్పికటంలె తెలియలేదుగా
నీ నామ స్మరణముతోనె కడుపు నిండెగా ॥2॥
నామస్మరణలోని తీయదనమె చాలుగా

సాయి నామమెగ మధురాతి మధురమెగా
సాయి నామం స్మరియిస్తై మనసు కరిగెగా
కరిగి ప్రేమ పుట్టెగా ॥నీకను॥

కనులలోని కను బొమ్మలొ దాచినావుగా
నీ కను బొమ్మలలో ఆశ్రయం మిచ్చినావు గా
నీ కను చూపు వెలుగెగా ఈ జగానికి
నీ చూపుతోన భూమండలం తిరిగేనుగా
సాయి కనులె ఈ జగతికి సూర్యచంద్రులె
సాయి మూల విరాటే ॥నీకను॥

## 505. సాగేనా

సాగెనా ఈ జీవిత ం
నీ తోడు లేక ప్రతిదినం ॥2॥
అనుదినమెగ సంశయం
శాంతి లేని సంసారం ॥2॥
సాయి నడిపే జీవితం
ఏ లోటులేని వసంతం ॥సాగెనా॥

నింగిలోన ఏగిరె పక్షికి
సాయి నీవే ఆధారం
నేలపైన తిరిగె జీవికి
సాయి స్మరణయె ఊపిరిగా
నింగి నుండి నేల దాక
సాయి రక్ష లేనిది ఉందా ॥సాగెనా॥

తొంగి చూసే చంద్రుడి కైన
తూర్పున ఆ సూర్యుడికైన
ఆది నుండి అనంతం వరకు



శ్రీసాయి ప్రసాదం-19వ భాగము
పాటలు/భజనలు 487-513

సాయి నీవె దిక్కుగ దేవా
లోకములె ఏదైనాకాని
లోకనాధుడు నీవే సాయి ॥సాగెనా॥

నాదమైన వేదమె అయినా
జ్ఞానివి నీవేగా సాయి
మణులలోన మాణిక్యానికి
మెరుపు కాంతి నీవే దేవా
పసిడి వెన్నెల అయినా కాని
సాయి వెలుగుతో తగునా దేవ ॥సాగెనా॥

## 506. రెండు అడుగులు

రెండడుగులు సాయి కొఱకు నడిచావో
వందడుగులె నీవెంట నడిచెనంటా
నీ వెంట నీ ఇంటికి వచ్చెనంటా
నీ ఇంటిలో సాయి కొలువైనంటా
నమ్ముకున్నావోగా సందేహం లేదిక ॥2॥
నీ భారం సాయిదే ఇకా ॥రెండు॥

ఏ వేళ నీకు ఏమి కావలంటే
ఆ వేళకి సాయి అందించెనంటా
ఏమి తోచని స్థితిలొ వున్నవారికి
మార్గం చూపే వాడే సాయి అంటా
ఇది నిజమెగ తెలుసుకో
అనుభవముతొ తెలుసుకో ॥2॥
సాయి భక్తుడిగ మారిపో ॥రెండు॥

శ్రద్ధా సాబూరినె నమ్ముకున్నావంటె
శ్రద్ధగ సాయి నిన్ను చూస్తాడంటా

సాయి మార్గమునె ఎంచుకున్నావంటె
నీ దారి పూల బాట ప్రతి పూట
ఇది నిజమెగ తెలుసుకో
అనుభవముతో తెలుసుకో ॥2॥
సాయి భక్తుడిగ మారిపో ॥రెండు॥

సాయి నామ స్మరణం చేసావంటె
అణునిత్యం సాయిదృష్టి నీపైనంటా
సాయిని నమ్మి ముందుకు వెళ్ళావంటె
నీకన్నా ముందు సాయి వుండెనంటా
ఇది నిజమెగ తెలుసుకో
అనుభవముతో తెలుసుకో ॥2॥
సాయి భక్తుడిగ మారిపో ॥రెండు॥

## 507. సిద్ధం

వెనుకడుగు వేయను - వెనుతిరిగి నడువను ॥2॥
సాయి నిను నమ్మినాను దేవా
నా భారమె నీదనుకున్నా దేవా ॥2॥ ॥వెను॥

బాధ ఎంత భయంకరమైన నా దేవ
భరియించెద నీ కోసం నమ్మవ నా దేవ ॥2॥
మండె మంటలోన చేయి దూర్చి నావుగా
ఓ నిండు ప్రాణాన్ని నీవు కాపాడినావుగా ॥2॥
అంతటి కరుణామూర్తి కోసం నా దేవ
నే నెంతటి శిక్షనైనా సిద్ధమెగా సాయి ॥2॥ ॥వెను॥

మాయ ఎంత మోసగించినాను నా దేవ
మోసపోయెద సాయి నీ కోసం దేవ ॥2॥
ఆ కలన్న జీవికి కడుపు నింపినావుగా





నీ కడుపు మాడ్చుకొని ఒకరి కడుపు నింపినావుగా ॥2॥
అంతటి ప్రేమమూర్తి కోసం నే దేవ
నే నెంతటి శిక్షకైనా సిద్ధమెగ దేవ ॥2॥

కోర్కె ఎంత తీరక పోయినాను నా దేవ
ఒంటరయ్యెద సాయి నీ కోసం దేవ ॥2॥
ఓర్వలేని రోగమె మాయ చేసినావుగా
నీవు ఓర్చినావుగా దేవ నీ వంటి పైన ॥2॥
అంతటి ప్రేమమూర్తి కోసం నా దేవ
నే నెంతటి శిక్షకైనా సిద్ధమెగ దేవ ॥2॥ ॥వెనుక॥

## 508. తెర

నీకు నాకు మధ్యన అనుమానం తెరలిక
తొలగించినావు నీవేగ దేవా
కరుణించినావు నన్నెగా సాయీ
కనుతెరచీ నానుగ నిను చూసేనానుగ ॥2॥
నిజమేమిటో చూపినావు దేవా
నీవె దిక్కన్నిటికి సాయి ॥2॥ ॥నీకు నాకు॥

ఈ దేహమె సందేహం సంశయాల సమ్మేళం ॥2॥
శారీరమంత స్వార్ధమెగా సాయీ
ఆశించెనుగ అందనివి దేవా ॥2॥
కనుతెరచీ నానుగా నిను చూసీనానుగా ॥2॥
నిజమేమిటో చూపినావు దేవా
నీవె దిక్కన్నిటికి సాయి ॥2॥ ॥నీకు నాకు॥

నా అహమె అడ్డుగా అదిగోడగ నిలిచెగా ॥2॥
నిరపరాధి నేనైనను నిందమోసెగ
స్వయంకృత అపరాధమై శపించేనుగా

కనుతెరచీ నానుగా నిను చూపీనానుగా ॥2॥
నిజమేమిటో చూపినావు దేవా
నీవె దిక్కన్నిటికి సాయి ॥2॥ ॥నీకు నాకు॥

అడ్డు గండమయ్యిగా నడిచె గడియ భయముగా ॥2॥
భగవానుడెంత అవసరమె తెలిసేనుగా
అణువైన బ్రహ్మాండమైన నీవేనుగా ॥2॥
కనుతెరచీ నానుగా నిను చూసినానుగా ॥2॥
నిజమేమిటో చూపినావు దేవా
నీవె దిక్కన్నిటికి సాయీ ॥నీకు॥

## 509. ఏమున్నదొ

ఏమున్నదొ దేవా ఏమున్నదొ సాయి ॥2॥
నిన్ను చూస్తూనే వుండాలనిపిస్తుంది
శిరిడిలోనె నేనుండాలనిపిస్తుంది ॥ఏమున్నదొ॥

సాయి నీ మాయ ఎంతొ మహిమోగా ॥2॥
పట్టిలాగేగా నీ దరికి ఓ దేవా
సాయి నీ ఒడినె తలిచేగా ఓ దేవా ॥ఏమున్నదొ॥

ఎంతో ఆనందముతో శిరిడిచేరాముగా
వున్నంతసేపు నీతో వుండాలనుకున్నా
తిరిగి రావలంటే ఎంతొ బాధోగ ॥2॥
తప్పెనా దేవా బంధాలె ముడి పడెనుగా
సాయి నా బాధ్యతే నేను విడువలెనుగా ॥ఏమున్నదొ॥

అయ్యెన అనుకుంటేనె నిన్ను చూసేమా
సాయి నీ పిలుపు మళ్ళి రావాలీగా
వదలి వెళ్ళాలను కున్న నే వెళ్ళలేనుగా ॥2॥





వుండేది వెళ్ళేది నీ చేతిలోనెగా
అంత నీ చేతిలోని అదెమాయగా ॥ఏమున్నదొ॥

అంత నీ మాయ జగమంత నీమాయెగ
మాయ కప్పెగా కనుముంగిట కానరాదుగా
సాయి నీ మాయ లోతెంతొ తెలవాలన్నా ॥2॥
ఈ జన్మ చాలదు దేవ ఇది సత్యమెగా
సాయి నీ గారడి అంతుపట్టని మాయ ॥ఏమున్నదొ॥

## 510. రంగసాయి (సద్గురువు)

అదిగో అదిగో సద్గురు రూపం
రంగసాయి రూపం శ్రీరంగ సాయి రూపం ॥2॥
సంపూర్ణ దత్త రూపం
గురు పరంపరా రూపం ॥2॥ ॥అదిగో॥

సాయీ నామ స్మరణతో
సాయి కృపనె పొందిన రూపం
సాయి సాధనలోన సాధించిన
శాంతి స్వరూపం ॥2॥
అదిగో పవిత్ర గురుకులం
అది జ్ఞాన జ్యోతికీ వరం ॥2॥ ॥అదిగో॥

సాయి సచ్చరితనే జీర్ణించినది ఆదేహం
ఆ దేవుని దేహమె శ్రీ సాయీ దేవాలయం ॥2॥
అదిగో త్రిమూర్తి రూపం
త్రికాలజ్ఞాని స్వరూపం ॥2॥ ॥అదిగో॥

సాయి స్వరూపమునె దర్శించిన పుణ్య స్వరూపం
సాయి సమాధీన సాయి స్వరమెవిన్నది ఆ అవధూత ॥2॥

అదిగో అతనె గురు మార్గం
గురు చూపించిన సన్మార్గం ॥2॥ ॥అదిగో॥

## 511. మొండి భక్తి

నన్ను చూడవా నా మొర వినవా
సాయి సాయి అంటున్నను పట్టించుకోవా
తప్పునాదా శ్రీ సాయినాధ ॥2॥
చెప్పవేల ఈ మౌనమేల ॥నన్ను॥

నిన్నె నమ్మినా నే మొండిగ దేవా
లోకులె కాకులై నన్నె పొడిచినను ॥2॥
శిక్షనాకానీ రక్షలేదా ॥2॥
పట్టదేల పట్టించుకొన వేలా ॥నన్ను॥

చేయికాలిన నాకాలు జారినా
పరులకి నా రీతి నవ్వు పాలైనా ॥2॥
జాలిలేదా నీకు మాట రాదా ॥2॥
జాడు లేదా జవాబు రాదా ॥నన్ను॥

చెప్పలేనివి నా బాధ లెన్నొ
చెవులకి ఇంపుగా వినెరెందరో ॥2॥
కోపమేల నాపై పగనీకా
కరుణ లేదా కని కరమెరాదా ॥నన్ను॥

## 512. నామం

ఒక నామమెగా పలికెనుగా
నా మదిలో పదిలమై నిలిచెనుగా ॥2॥
ఆ... ఆ నామమెగా నీ నామం
సాయి ఎంతోశక్తిగ నీ నామం ॥ఒక॥





నారాయణ మంత్రమె నీ నామం
ఒంకారా నాదమె నీ నామం ॥2॥
ఆ విష్ణు శంకరుడు నీ నెగా
ఆ అల్లా యేసు ప్రభు నీ వేగా ॥2॥ ॥ఒక॥

ఒకరికి ధైర్యం - ఒకరికి ప్రాణం
కరుణించేది నీదె నామం ॥2॥
ప్రాణానికి ప్రాణం నీ నామం
ప్రాణం పోనే అమృతం నీ నామం ॥2॥ ॥ఒక॥

భవసాగరమునె దాటించునది
పాప కర్మములె తప్పించునది ॥2॥
ఇహలోకానికి పరలోకానికి
ప్రతిస్పందన మెగ సాయినామం ॥2॥ ॥ఒక॥

## 513. సాయిదివ్యమంగళం

మళ్ళి మళ్ళి చూడాలనిపించె రూపం
సాయీ నీ దివ్యరూపం
శిరిడీ సాయినె మొక్కాలను కున్నరూపం
సాయీ మంగళ రూపం
మంగళవ మంగళం సాయిదివ్య మంగళం
సాయి చక్రవర్తి సార్వభౌమ నీకు మంగళం ॥2॥ ॥మళ్ళి॥

కళ్ళలోకి సూటిగా చూడలేమురా
మా వల్ల కాదురా
ఎల్లా వెలుగై వెలిగే వాడికి
వేయి కనులైన
చాలదు చూడాలను కున్నా
చూడ చూడ సాయి రూపం

ఎంతొ మారెగా
సాయి చక్రవర్తి సార్వభౌమ నీకు మంగళం ॥2॥ ॥మళ్ళీ॥
ప్రేమ పొంగె హృదయాన్నె చూడంగానే
కళ్ళ నీరు కారేగా
ఎల్లా పొంగే కరుణామూర్తి
ప్రేమతూచాలంటే
తీరదు ఋణమె తీర్చాలంటే
చూడ చూడ సాయి ఎంత ప్రేమమూర్తిగా
సాయి చక్రవర్తి సార్వభౌమ నీకు మంగళం ॥2॥ ॥మళ్ళీ॥

అందమైన నీ రూపమె ఆనందమురా
అందాల రాముడు నీవేరా
ఎంతొ వింత నీ రూపమె
రోజు చూసినా ప్రతిరోజు క్రొత్తైగా
చూడ చూడ సాయి రూపం ఏంతొమారుగ
సాయి చక్రవర్తి సార్వభౌమ నీకు మంగళం ॥మళ్ళీ॥

- oOo -

## 514. నేనొక పూవును (కావాలి)

పూజలోని పూవునే కానా పరిమళించే
సేవనే చేయనా ॥ 2 ॥
వాలిపోనా నీ పాదముపై
వాడిపోనీ సాయిసేవకై ॥ 2 ॥

మరల మరల పూయని నీకై ॥ పూజ ॥

తోటలోన తొడిమై మొలిచి
మొలకనై మొలకెత్తని పువ్వునై ॥ 2 ॥

పూలదండలా దాగని పూవుగ
వేలపూలలో నేనొక పూవుగ ॥ 2 ॥
నీ యెదలో హారమై హత్తుకుపోని ॥ పూజ ॥

శిరిడికోటకె రాజువు నీవు
లెండితోటకె రక్షవు నీవు ॥ 2 ॥

తోటమాలీ చేతిలో పడక
చేయజారి నేలపై నలుగక ॥ 2 ॥

ఎట్టకేల చేరనీ నీదరి ॥ పూజ ॥



నలగని నీ పాదమె క్రింద
నాల్గువేళల తాకని నిన్నెగ ॥ 2 ॥

పరలదృష్టిలొ పడనీయకుమా
చరణదాసడనై శరణీయుమయా

నీ పూజ కోసమె పూయని దేవా ॥ పూజ ॥

## 515. సాయివాణి

పదములవాణి శ్రీసాయిభారతి ॥ 2 ॥

వీణాపుస్తకధారిణీ
వాణీ సాయి సరస్వతీ ॥ పదముల ॥

జ్ఞానప్రసూనాంబ అంబ భవానీ ॥ 2 ॥
భవభయహారిణీ శారదసాం ॥ 2 ॥ ॥ పద ॥ ॥ పదె ॥

విద్యారంభ అంబిక భార్గవీ ॥ 2 ॥
పద్మముఖి ఓంకార రూపిణి ॥ 2 ॥ ॥ పదము ॥

ఆదిపరాశక్తి జగదాంబసాయి ॥ 2 ॥
కాత్యాయిని గురుసాయి సరస్వతీ ॥ 2 ॥ ॥ పదము ॥

## 516. ఈనాటిపూజ

వేయినామాలతోన పూజించెద సాయి
సహస్రనామాలదండ నీ మెడనవేసి

వేయి మార్లు సాయి అని
మనసారా స్మరియించి ॥ 2 ॥

ఈనాటి నీ పూజ
ముగించినా దేవా ॥ 2 ॥ ॥ వేయి ॥

నాకంటిజ్యోతిలే కర్పూరాలే నీకు
ఆర్తిగ నిను చూసే నా చూపె హారతులు ॥ 2 ॥

ఆనంద భాష్పలె మంగళాభిషేకాలు ॥ 2 ॥
షోడశోపచారపూజలే చేయనా ॥ 2 ॥

ఈనాటి నా పూజ మన్నించవా దేవా ॥ వేయి ॥

నా భక్తి ప్రేమగ కప్పెగా నిన్నెగా
ఆశగా వేచి నా ఓర్పు వత్తులేగా ॥ 2 ॥

నీ నామ ఉచ్చరణే సుగంధ ధూపాలూ ॥ 2 ॥



నా మంచి మనసెగా నీకు నైవేద్యముగా
ఈనాటి నీ పూజ మన్నించవా దేవా ॥ వేయి ॥

నా చేతి తాళమె నీకు వాయిద్యాలు
నా రిక్తహస్తములె నీకు స్వాగతమెగా ॥ 2 ॥

నా పేద కుటీరమె నీకు బాండారము ॥ 2 ॥
నా స్వచ్ఛసేవయెగా నీకు దక్షిణయెనా

ఈనాటి నా పూజ
మన్నించవా దేవా ॥ వేయి ॥

## 517. ఆత్మానంద

వేదవేదాంతరంగ అంతరంగ
ఆత్మానంద
అంతరంగ ఆత్మానంద
అనంతకోటి నాయక సద్గురు నాథా
ఆనంద గోపాలకృష్ణ సాయికృష్ణ ॥ 2 ॥ ॥ వేద ॥

ఆనందభరిత సుందర సాయిరామ
సర్వలోక రక్షసంపూర్ణ సాయిదత్త

అభిరామ రామ గుణాభిరామ
శ్రీసాయిరామ

అనంతకోటి నాయికా సద్గురు నాధా
ఆనంద ఘనశ్యామ సాయిరామ ॥ 2 ॥
రామా సాయిరామ ॥ 2 ॥ ॥ వేద ॥

అత్యంత రక్తి నీ నామస్తుతి
సంతృప్తి దాయకమెగా నీ దయా శక్తి ॥ 2 ॥

శశిధర శివశంకరా శ్రీశంభోనాథా
శ్రీసాయినాథా ॥ 2 ॥

అనంతకోటి నాయక సద్గురునాథా
ఆనంద గౌరీవరా సాయి శేఖరా ॥ 2 ॥
హరహర సాయిహరహర ॥ 2 ॥ ॥ వేద ॥

సృష్టి కారినీవె స్థితిలయకారి నీవే
స్వర్గ సీమకే అధిపతి ఆ బ్రహ్మావునీవే ॥ 2 ॥

పద్మనాభ పరమాత్మ పరంధామ
సాయి పరబ్రహ్మ ॥ 2 ॥

అనంతకోటి నాయకా సద్గురునాథా
ఆనంద బ్రహ్మ గోవిందసాయినాథా ॥ 2 ॥
గోవిందా సాయి గోవిందా ॥ 2 ॥ ॥ వేద ॥



## 518. శాశ్వతం (నీ నామం)

ఒక్కనామమేగా శాశ్వతం ఈ లోకమునా
ఎన్ని జన్మలైనేమి స్థిరమెగా ఈలోకమునా

అదే అదే నీ నామం అదే నాసాయినామం
శిరిడీ శ్రీసాయి ॥ 2 ॥ ॥ ఒక్క ॥

సంద్రములో నీరె ఇంకిపోవు నేమోగాని
వాయుదేవుడైన కరుణ చూపడేమొగాని ॥ 2 ॥

కరిగి పోయె కాల గర్భమున ఎన్నోగ

కాని చెదరనిది ఒకే ఒక్కనామముగా
అదే నీ నామముగా

శిరిడీ శ్రీసాయి ॥ 2 ॥ ॥ ఒక్క ॥

చరిత్రలె తుడిచి వేసినగాని
చరితార్థులనె మరచిపోవు నేమో కాని ॥ 2 ॥

మనుషులెల్ల మారిపోవు నేమో
కాని మారనిది యరువనిది
ఒక్కనామం అదే సాయినామం
శిరిడీ శ్రీసాయి ॥ 2 ॥ ॥ ఒక్క ॥

వరద పొంగి వాడలే మయమయ్యేనేమో

మాయచె మసిగ కలసి గాలిలో నెమో

మరోసారి ప్రపంచయె పుట్టెనేయొగా
కాని శాశ్వతముటన నిలిచేది
ఒక్కనామం అదేసాయి నామం

శిరిడీ శ్రీసాయి ॥ 2 ॥ ॥ ఒక్క ॥

## 519. పెన్నిధి

కరుణ చూపవయ సాయి దేవా ॥ 2 ॥
కరుణించవయ సాయి దేవా ॥ 2 ॥

మా ఇల వేల్పు దేవుడూ నీ వేగా
ఇంటిల్ల పాలిటి పెన్నిధి నీ వేగా ॥ 2 ॥
సాయిదేవా-సాయిదేవా ॥ 2 ॥ ॥ కరుణ ॥

నమ్ముకున్నామురా మొండిగ నిన్నేదేవ
నడచు చున్నామురా నీవున్నావనిగా
కాలమంతా నీ కోసం గడుపుతున్నాముగా
కాయకష్టాలైన్నెన భరించినాముగా



మా ఆశజ్యోతియేగా సాయి జ్యోతిగా
ఆశనెరవేరేగా దేవా సాయిదేవ
సాయి దేవ-సాయిదేవ ॥ 2 ॥ ॥ కరుణ ॥

కోరుకున్నాముగా కోర్కెలె కోరరాదని
తలచి వదిలాయుగా నా చేతిలోన అన్ని

అంత సాయిదే భారం అనుకున్నాముగా
సాయినీవేగ దిక్కని నమ్ముకున్నాముగా

సాయి నీ పదములె చాలుగా మాపూజకు
సాయి నీ పూజలేగా మాకు బలముగా
సాయి దేవా...సాయిదేవా ॥ 2 ॥ ॥ కరుణ ॥

వదలనన్నాముగా నమ్మిన సాయినామం
పెదవి పలికేమగా నిత్యం సాయినామం

సాయి నీ నామమె మంత్రం అనుకున్నాముగా
అన్నపానీయాలె ఆ నామం అనుకున్నాముగా

సాయి నీ నామ స్మరణమెగా శరణమేగా
సాయి నీ శరణమేగా కోరె కరుణగా
సాయి దేవా...సాయిదేవా ॥ 2 ॥ ॥ కరుణ ॥

## 520. బంగారము

సదానీ సేవనే సేవించని దేవ
నీ సేవకుడను నేనై
నా యజమానివి నీవై ॥ 2 ॥

బతికే బ్రతుకే బ్రహ్మాండముగా
ఆ బ్రతుకేగా బంగారముగా ॥ సదా ॥

బాబా నీ మాట బంగారమెగా
బాబా నీ బాట బంగారమెగా ॥ సదా ॥

నీ సేవయె భాగ్యముగా తలిచే
నా హృదయమె బంగారముగా

సాయీ అని పలికే ఆ మాటే
ముత్యాల వైడూర్యాలేగా

ఆశలేని మనసే ఆ స్తిగా
తరగని భక్తియె నాసంపదగా

బాబా నీ మాట బంగారమెగా
బాబా నీ బాట బంగారమెగా ॥ సదా ॥



నిను కొలిచే నాయిల్లె భవనము
అది ఒక దేవాలయమెగా

సాయి నిన్నె స్తుతియించే
నా మనసే వజ్రాల కోటయెగా

ధనమే కోరని బుద్ధియె గొప్పది
అందరి కన్నా ధనవంతుడిని

బాబా నీ మాట బంగారమెగా
బాబా నీ బాట బంగారమెగా ॥ సదా ॥

నిను తలిచే నా జ్ఞానమె నిధిగా
అది పెరిగే బాండారమెగా

సాయి నిను మరువని నా జ్ఞాపకం
ఎదిగే శక్తి వెలిగేనుగా

అహమె లేని నా ఆకారం
తులతూగదుగా బంగారమెగా

బాబా నీ మాట బంగారమెగ
బాబా నీ బాట బంగారమెగ

## 521.పునర్జన్మం

దేవా సాయి దేవ సాయిదేవ సాయీదేవ ॥ 2 ॥

నీ దివ్య దర్శనం ఆదర్శమైగ
ప్రాణం పోసిన సాయి మహత్మ
పంచప్రాణాలె నీదె ఓ దేవా ॥ 2 ॥

దేవా సాయిదేవ సాయిదేవా సాయీదేవ ॥ 2 ॥ ॥ నీదివ్యా ॥

నీ సృష్టి చిత్రం నీ ఆట చిత్రం
కదిలే ప్రాణులె నిమిత్త మాత్రులె ॥ 2 ॥

మాతృ ప్రేమ కనిపించె కనులె

కాలం తీరిన కనుమూయించేవు ॥ 2 ॥
దేవా సాయిదేవ సాయిదేవా సాయీదేవ ॥ 2 ॥ ॥ నీదివ్యా ॥

నీవు అర్థం కావుగ అది బోధకాదుగా

ప్రాణం వున్న ప్రాణి అజ్ఞానిగా ॥ 2 ॥

ఏ నిమిషానికి ఏమిజరుగునని
నిను వేడుతు గడిపేగ ప్రతిక్షణం ॥ 2 ॥
దేవా సాయిదేవ సాయిదేవ సాయిదేవ ॥ 2 ॥ ॥ నీదివ్య ॥



నీ మాట కఠినం లోలోన కరుణం
కడుబాధితులకె ఒక పునర్జన్మం ॥ 2 ॥

ఎవరికి ఎవరనుకున్న వారికి
నీవే తోడై నీడై నావుగా ॥ 2 ॥
దేవసాయిదేవ సాయిదేవ
సాయీదేవా ॥ 2 ॥ ॥ నీదివ్యా ॥

## 522.నీవేగా (సర్వం)

నా చెంత నీవు ఉన్నావు
నాచింతలె కనుగొన్నావు
నా బాధ నీది అన్నావు
నీ వెంతో బాధ పడినావు

నా తల్లివి నీవైనావు ॥ 2 ॥
నీ ప్రేమ నాకు పంచావు ॥ 2 ॥

ఒదయామాయి శ్రీసాయి
ద్వారకమాయి శ్రీసాయి ॥ నాచెంత ॥

కనురెప్పైనను మూయవు నీవు
కనిపెట్టుకొని నను చూసేవు

నా అన్న వస్త్రములె నీదిగా
నా కింతనీడ నీవలెనేగా ॥ 2 ॥

నాదాత విధాతవె నీవు
నా ప్రాణ వైద్యుడె నీవు

ఓ దయామయి శ్రీసాయి
ఓ ద్వారకమాయి శ్రీసాయి ॥ నాచెంత ॥

నాపై మాట పడనీయవుగ
కలినే నీవె తప్పించేవుగా

నా కీర్తి సంపదలె నీదిగా
నా శక్తి సామర్థ్యంలె నీదిగా

నా గురువు దైవము నీవేగా ॥ 2 ॥
ననుపెంచిన తండ్రివి నీవేగా

ఓ దయామయి శ్రీసాయి
ఓద్వారకమాయి శ్రీసాయి ॥ నా చెంత ॥

నా పై దృష్టి పడనీయవుగా
నీ దృష్టితోనె దిష్టి మాయమెగా



నా స్థితి గయలో నీడగా
ఈ నాటి పరిస్థితి నీ దేగా

రారాజువు రాజు నీవెగా ॥ 2 ॥
నాజీవిత పరమార్థం నీవేగ

ఓదయామయి శ్రీసాయి
ఓ ద్వారకమాయి శ్రీసాయి ॥ నా చెంత ॥ ॥
సద్గురుకృపతో ॥

## 523.రంగసాయి (కలయెసాక్షి)

కలలోన నీవేగా-కనిపించినావుగా
నా కలయె సాక్షిగా నన్నుకరుణించినావు ॥ 2 ॥

రంగసాయి నిన్నె స్మరియించిన దేవ
ఆ సాయి కరుణించె ఇది నిజము
ఓదేవా ॥ 2 ॥ ॥ కలలో ॥

శ్రీరంగసాయి నీవు శ్రీసాయి నీవెగా
ఆసాయి తీర్చి దిద్దె సాయి ప్రతి రూపముగా ॥ 2 ॥

రంగసాయి నిన్నె స్మరించిన దేవ
ఆ సాయి కరుణించె ఇది నిజము
ఓ దేవా ॥ 2 ॥ ॥ కలలో ॥

కన్నతల్లివి నీవె ఆద్వారవతి నీవె
అజ్ఞాన ద్వారములె తెరిపించె దేవుడవే

రంగసాయి నీవు స్మరియించిన దేవ
ఆ సాయి కరుణించె ఇది నిజము ఓ దేవా ॥ 2 ॥

గురుమార్గమైనావు దారినే చూపావు
సాయితత్వామృతమునె రుచి చూపినావుగా

రంగ సాయి నిన్నె స్మరియించిన దేవ
ఆ సాయి కరుణించె ఇది నిజము
ఓ దేవ ॥ 2 ॥ ॥ కల ॥

భక్తిలో ఓనమాలు దిద్దించినావు నీవు
సాయి పాఠములను నీవు నేర్పించినావు ॥ నీవు ॥

రంగసాయి నిన్నె స్మరియించిన దేవ
ఆ సాయి కరుణించె ఇది నిజము
ఓ దేవా ॥ 2 ॥ ॥ కల ॥



## 524. వికలాంగుడను

కోటి జీవులనె చూసె నీ రెండు కనులెగ దేవా
నీ చూపు పడిన నాపైన నేనెంత ధన్యుడనోగా
ఇది నా అదృష్టం నా కింత మహాభాగ్యం ॥ 2 ॥

ఓ శిరిడి సాయిబాబా నాపాలిట దేవుడు నీవేగా ॥ కోటి ॥॥ 2 ॥
కోట్లాను జీవులలో ఒకడిని
పరమాణువు కన్న చిన్న వాడిని

నీ కంటిలోన నలుసుని
నీ పాద ధూళితో సమానుడిని
నీ కంటిలో పాపలో

నా బొమ్మ కనిపించెన ॥ 2 ॥

నాకింత మహభాగ్యం
ఊహించని భాగ్యమెగా

ఓ శిరిడి సాయి బాబా
నా పాలిట దేవుడు నీవేగా ॥ 2 ॥

ఏడేడు సంద్రముల ఆవల
నేనేడొ దాగిన దేవా

నా కాళ్ళకె దారము కట్టి
నీ వీడ్చినావు నీ దారిన
ద్వారకమాయిలోన నాకు అర్హత నీవలన ॥ 2 ॥

నాకింత మహభాగ్యం
ఊహించని భాగ్యమెగా

ఓ శిరిడి సాయిబాబా
నా పాలిట దేవుడు నీవేగా ॥ 2 ॥ ॥ కోటి ॥

ఏ విలువలేని వ్యర్థుడిని
నే నడతలేని వికలాంగుడిని

నా వెంట నీవు పడినావుగా
ననుశిరిడిదాక తరిమావుగా ॥ 2 ॥

సాయంటె ఏమిటో
చూపించినావు నాకు ॥ 2 ॥

నా కింత మహభాగ్యం ఊహించని
భాగ్యమెగా

ఓ శిరిడిసాయి బాబా
నా పాలిట దేవుడు నీవేగా ॥ 2 ॥ ॥ కోటి ॥



## 525. రామయ్య సాయి

రావయ్య సాయి రావయ్య దేవా ॥ 2 ॥
రారాజుగ నీవు రావయ్య దేవా
మహరాజుగా నీవు రావయ్య దేవ

నీ రాయిపైన కూర్చొనవా దేవా
నీరాజనాలే అందుకోవా నా దేవా ॥ 2 ॥

నిరాశ జీవులను దేవించగ రావా దేవా
నిరాకారివి నీవు కావు తలచిన పలికేవుగా ॥ రావయ్య ॥

సాయి అని స్మరింయిచె జీవులందరికి
సాయానికి వచ్చెది సాయినీవేనని ॥ 2 ॥

సర్వజగమె ఎరిగిన సత్యమె ఇది
సర్వలోక రక్షకుడె సాయి నీవేనని

నిజమెరిగెను సాయి
బుజువైవడి నాసాయి

సాయి నీవు లెని క్షణమె
అంతశూన్యమేగా ॥ రావయ్య ॥

నీపై భారము మోపిన జీవరాసులకి
కొండంత భారం మోసేదే నీవేనని ॥ 2 ॥

కనిపించక కరుణించె కరుణామాయివిగా
కనిపించె ప్రతిజీవికి తల్లిదండ్రి నీవేగా

నిజమెరిగినుగా సాయి
బుజవైనదిగా సాయి

సాయి నీవు లేని క్షణమె
అంతా శూన్యమేగా ॥ రావయ్య ॥

నిను నమ్మినడిచె ప్రతి విశ్వాసపుజీవికి
ప్రాణానికి మూలం ఉచ్ఛ్వాసమె నీవేనని ॥ 2 ॥

ఉదయించె ప్రతికిరణం నీ చరణంకోరెగా
రవి చంద్రులె నీ చరణం శరణం వేడేనుగా ॥ రావయ్య ॥



## 526.మాసాయి కృష్ణుడు

మురళీధరుడు మువ్వగోపాలుడు ॥ 2 ॥
మురిపాల కృష్ణుడు మాసాయికృష్ణుడు ॥ 2 ॥ ॥ మురళీ ॥

కాళ్ళకు గజ్జె కట్టి ఆడి ఆ కృష్ణుడు
కాళీయుని పడగపై నాట్యమాడే ఆకృష్ణుడు ॥ 2 ॥

నెమలిపించెయె పెట్టిన ఆ చిన్నికృష్ణుడు
చేతిలోన వెన్నముద్ద పట్టిన ఆ కృష్ణుడు
మురిపాలకృష్ణుడు-మాసాయికృష్ణుడు ॥ మురళీ ॥

మన్ను తిన్న కృష్ణుడు భూమండలం చూపినకృష్ణుడు
గోవర్ధనగిరి ఎత్తిన గోకులగోవిందుడు ॥ 2 ॥

ఆ బాలగోపాలుడు మాయాగోవిందుడు
గోకులాష్టమినాడు జన్మించిన దేవుడు
మురిపాలకృష్ణుడు మాసాయి కృష్ణుడు ॥ 2 ॥ ॥ మురళీ ॥

కంసుడినె వధించిన ఆ శక్తివంతుడు
భక్తులనె బ్రోచె ఆనంద బృందావనుడు

ఆ ద్వారక కృష్ణుడు - ఆ దయామయిడు
శిరిడిలోని దేవుడు - ఈనాటి దేవుడు
మురిపాలకృష్ణుడు -మాసాయి కృష్ణుడు ॥ 2 ॥ ॥ మురళీ ॥

## 527.మట్టికే నే మలినాన్ని

ఎంతటి వాడినొగా– నేనెంతటి వాడినొగా
నీ అంతటి బ్రహ్మాండ రూపమునె
నా అంతటి వాడు పొగడుటయె

పొగడుటయె పొరపాటుయే కదా
ఇదినాదొక పొరపాటుయే సుమా ॥ ఎంత ॥

ఏ మూలనొ నేనొక మలినముగా
కడిగినను చెదరని నే మచ్చగా ॥ 2 ॥

మాయని మచ్చను నేనేగా
నే మలినము కన్నా హీనమెగా ॥ 2 ॥ ॥ ఎంతటి ॥

కోనలొ దాగిన కాలుష్యాన్ని
కలుశితమైన కడలిలొ నీరును

నీటిలో బురదను నేనే కాదా
నేబురదలొ పుట్టిన పువ్వును కానుగా ॥ ఎంతటి ॥

మట్టి కొండలో నేనొక అణువుని
అడుగున దాగిన పరమాణవుని ॥ 2 ॥



మట్టిలొ మాణిక్యమె కాదుగా
మట్టికె మలినమె నేనేగా ॥ ఎంతటి ॥

## 528.నేనుభారమా

ఎలుకో నన్నెలుకో ఏనాటి ఋణమె అనుకో ॥ 2 ॥

అందరిని పాలించె దేవ
ఒక్కడిని భారమా దేవా ॥ 2 ॥ ॥ ఎలుకో ॥

వేలవేల జీవులనె ప్రేమించె
దేవుడె సాయని

వేయినోట పలికేది పరమాత్మ
నామమె సాయని

సాయి అంటె శరణెగా
సాయి అంటె రక్షగా

శిక్షించని సద్గురువెగా ॥ ఎలుకో ॥
ఎన్ని జన్మల పాపములె
తప్పించు వాడు సాయని

ఎంత కర్మయె మిగిలిన

బంధించని భగవానుడె
సాయి అంటె కరుణనీ
సాయి అంటె ప్రేమని
ఆశించని అనంతుడే ॥ ఎలుకో ॥

రేయిపగలు నీవేగా
వేలాది జనులకు నీడగా
నిలిచె అండగా నీవెగా
బ్రహ్మాండమంతా సాయెగా

సాయి స్తుతియె శక్తిగా
సాయి శక్తియె తోడుగా
అవధూత సాయె రక్షగా ॥ ఎలుకో ॥

## 529. సాయిరామనవమి

పల్లకినె మోయనా – పందరి నే నీకు వేయనా
పానకములె చేయనా – సాయిరామనవమి నేడెగా

రామ రామ అన్న
శ్రీసాయి సాయి అన్న ॥ 2 ॥

సాయి శ్రీరాముడెగా
రాముడె సాయిగా ॥ పల్లకి ॥



తోరణములె కట్టన
పీతాంబరమె చుట్టనా

బంగారు తురాయినె
కానుకగా ఇత్తునా

నీలిమేఘశ్యాముడికి
ముత్యాలె తలంబ్రాలు ॥ 2 ॥

పట్టాభి రాముడె సాయి
పావన నామమె సాయి ॥ పల్లకి ॥

భజనలె నే చేయన
రామభజనతొ ముంచెయ్యన

హరిదాసుల కథలతో
హరి లీలనె చాటవా
హరి శ్రీహరి అన్న
శ్రీసాయి హరి అన్న ॥ 2 ॥

కోదండ పాణి శ్రీసాయి
రఘుకుల సోముడె సాయి రాముడెగ ॥ పల్ల ॥

నివేదనలె చేయనా
నీరాజనలె ఇవ్వనా
రంగ రంగ వైభవంగ

రంగనాధుడినె త్రిప్పన
వాడవాడలోన
కళ్యాణ రాముడిని చూపి ॥ 2 ॥

కరుణ ఆశీసులనె
సాయి రాముడిచ్చునట ॥ పల్లకి ॥

## 530.కానుక

కరుణ కన్న కానుకేది
నీ కరుణ కన్న కాను కేదా ॥ 2 ॥

ఏది ఏది చూపు ఏది ॥ 2 ॥
వెన్నె కన్న మిన్న నీ మనసు ॥ 2 ॥
ఆ మనసునే ధ్యానించనీ ॥ కరుణ ॥

చిత్త శుద్ధితోనెగా నామదిలొ నిన్నె చిత్రించి
నా మదిలొ వీణలే మ్రొగే ॥ 2 ॥
సాయిగాన లహరి నేడె ॥ కరుణ ॥
కరుణ సాయి బంధి ఐన



నా మనసుకింక కోర్కెలేవి ॥ 2 ॥
నీ పూజలేగ వరములేగా ॥ 2 ॥

పూజలేగ వరములుగా
వరములింక అడగ నేమి ॥ కరుణ ॥

సాధనేగ సంపదగా
నీ గానమె ఆనందముగా ॥ 2 ॥

నీ స్మరణమే నీ కరుణయేగా
స్మరణమేనీ కరుణయేగా
ఆ కరుణ కన్న కాను కీది ॥ కరుణ ॥

## 531.కన్నీటితో పాదపూజ

కన్నీరు మున్నీరుగా పొంగని దేవా
నీ పాదములనే కడగనీ దేవా ॥ 2 ॥

నా పాప పరిహారమే ఇదిగ దేవా
నీ పాద పూజయే శరణముగ సాయి

సాయంటె సర్వేశ్వరుడెగ ఓ దేవా
పాపాలు మన్నించె పరమాత్ముడెగా ॥ కన్నీరు ॥
కర్మాను సారమె నడిచేగ జీవితం
ఏ జీవి తప్పించు కొనలేదు సత్యం ॥ 2 ॥

కన్నీటి కథలన్ని కర్మఫలితాలేగ
ఈ నాటి కష్టాలు ఆ నాటి కర్మేగ
సాయంటె సర్వేశ్వరుడెగ ఓ దేవా
పాపాలు మన్నించె పరమాత్ముడేగా ॥ కన్నీరు ॥

కళ్ళళ్ళొ కన్నీరు కనిపించె పాపాలు
పాపాలె తలవంచి నీపాదాలె మ్రొక్కె

కన్నీటితొ కడిగె నీ పాదములనె
పాపాల కన్నీరు మటుమాయమయ్యె

సాయంటె సర్వేశ్వరుడేగ ఓ దేవా
పాపాలు మన్నించి పరమాత్ముడెగా ॥ కన్నీరు ॥

నీ పాదపూజయే ఆనందముగ దేవా
సరిక్రొత్త జీవితం ఆరంభమెగా

ఆనంద బాష్పాలె నా కళ్ళలోనా
కనిపించెదంతా నీ కరుణయేగా

సాయంటె సర్వేశ్వరుడెగ ఓ దేవా
పాపాలు మన్నించె పరమాత్ముడేగా ॥ కన్నీ ॥



## 532.గయాపాదం

ఆశించినానుగా నీదు చరణములనె సాయి
కాస్తంత చోటగా కోరినదీ మనసు కదా

నీదు పాదములెగా ఆశ్రమమే నాకు కదా ॥ 2 ॥

ఆశించె స్థానమది యేగా
ఆ స్థానమె స్వర్గముగా ॥ ఆశి ॥

ఆనందభరిత మదియేగా
ఆశ్రితులకు రక్షయెగా

ఆచోటె వైకుంఠముగా
అది కైలాసమేగా

నీదు చరణములెగా పుణ్య తీర్థములేగా ॥ 2 ॥

ఆశించె స్థానమదియేగా
ఆస్థానమె స్వర్గముగా ॥ ఆశి ॥

నీ రెండు పాదముల లేగా అవిగయా పాదములేగా
ఆ పాదపద్మములేగా పద్మనాభుడి పాదమెగా

నీ పాదధూళియే పుత్తడి రత్నములేగా ॥ 2 ॥
ఆశించె స్థానమదియేగా
ఆ స్థానమె స్వర్గముగా ॥ ఆశి ॥

నీ పాదపూజలే ఆత్మానందమేగా
ఆ దివ్య పాదమె కాశీ ప్రయాగములేగ

నీదు చరణములేగ సర్వలోకమునకె
రక్ష ॥ 2 ॥

ఆశించె స్థానమదియేగా
ఆ స్థానమె స్వర్గముగా ॥ ఆశి ॥

## 533. ప్రభు

మన్నించవా ప్రభు మన్నించవా ॥ 2 ॥
నా మనసులోని మాట వినిపించుకోవా ॥ మన్ని ॥

గత జన్మలోన ఈ జన్మలోన
నే చేసిన పాపం మన్నించవా ॥ 2 ॥

మన్నించె మనసుతో దీవించవా ॥ 2 ॥ ॥ మన్ని ॥
మన్నించె మనసున్న సాయి మహరాజువేగా

రాగద్వేషాలె లేని రారాజువు నీవేగా ॥ 2 ॥



రాతినైన కరిగించె జాలి గుండె నీదిగా
సంద్రమెంతలోతున్నదో
అంత ప్రేమ నీదిగా ॥ మన్ని ॥

శిక్షించె మనసులేని రక్షకుడవు నీవు
క్షమాభిక్ష కోరితె దాతవు నీవు ॥ 2 ॥

మంచు కొండ కన్న చల్లనైన మనసు నీదిగా
కొండంత కరుణ నీ కళ్ళలోనె ఉందిగా ॥ 2 ॥ ॥ మన్ని ॥

కష్టాలలో పిలిచిన పలికేవాడివి నీవు
నమ్ముకుంటె భారమెంతదైన మోసేవు ॥ 2 ॥

దయనిండుగ కనిపించె దయామయుండె నీవు
దరిచేరితె ఒడి చేర్చె దేవుడవు నీవు ॥ 2 ॥ ॥ మన్ని ॥

## 534.ఎంతో రుచి

రుచిలేని నా జీవితమున
ఎంతో రుచిఐనది నీ నామమెసాయి ॥ 2 ॥

మనసారా సాయినెస్మరియించగా
మనసంతా హాయినే పొందానేగా ॥ రుచి ॥

ఎదురీత నా జీవితమెగా
ఎంత లోతైనను తెలియదు నీ దయతోన
తలవంచి నీ పాదమె మ్రొక్కగా
నా తలరాతకు తలవంచెది లేదుగా ॥ 2 ॥ ॥ రుచిలేని ॥

కన్నీటి కథ నా జీవితం
ఎన్ని మలుపులైన తెలియదు నీస్మరణతో
స్మరియించి అడుగేస్తే అడ్డులేదుగా
స్మరియిస్తే ముల్లైన పువ్వేనుగా ॥ 2 ॥ ॥ రుచి ॥

సుఖ దు ఃఖాలతో నిండె దేహం
ఎన్ని కష్టాలైన నేమి నీవుండగా ॥ 2 ॥

ప్రతిరోజు ప్రార్థనతో ఆరంభమెగా
ఆ రోజంతా ఆనందమె నిను తలచినా ॥ 2 ॥ ॥ రుచి ॥



## 535. దాసుడను

అపరాధమె మన్నించుమా
నా అపరాధమె మన్నించుమా

ఈ దాసుని చింతను నివారించుమా
దాసుని చింతను నివారించుమా

దీన దయాళుడు-దయాసాగరుడు
కరుణాలోలుడు కారుణ్యమూర్తుడు
నీవే దిక్కు నాకిక దేవా
నా ధైర్యానికి సహనమె నీవెగా ॥ 2 ॥ ॥ అపరాధ ॥

గురుగోవిందదు గురుపరమేశుడు
సద్గురునాధుడు గురుమాతవె నీవు ॥ 2 ॥

నీ ప్రేమయెగా నాకీరక్ష
నా జీవాతమె నీ కరుణమేగా ॥ 2 ॥ ॥ అప ॥

మమతా మాయివి-కరుణామాయివి
ద్వారక మాయివి - మాయ విరాటుడివి ॥ 2 ॥

మాయాజాలలొ చిక్కిన జీవిని
నా జాతకమె నీ చేతిలొగా ॥ 2 ॥ ॥ అపరాధ ॥

## 536.ఎవరున్నా లేకున్నా

ఎవరున్నా లేకున్నా ॥ 2 ॥
నీవున్నా వనుకున్న-అందుకె నే బ్రతుకున్నా

బ్రతకాలని అనుకున్నా
నీ నామం స్మరియించాలని
ఆ స్మరణతొ జీవించాలని ॥ 2 ॥
సాయి నీ నామమెగ- నాకింక రక్షయెగా ॥ 2 ॥ ॥ ఎవరు ॥
ఈ రోజు రాకున్న ॥ 2 ॥
ఏ రోజైనను వస్తావనిగీ

అందుకె నేనున్నాగా
నిను నమ్ముకున్నానుగా

నా వాకిట తలుపునె తట్టి
నా ఇంటికి నీ వచ్చెదవని ॥ 2 ॥

సాయి నీ రాకయెగా
నా ఇంటికి రక్షయెగా ॥ 2 ॥ ॥ ఎవరు ॥

నా సమయమె రాకున్నా ॥ 2 ॥
ఏ ఆటంకమె రాదనుకున్నా



ముందుకు నే నడిచానుగా
నా నీడయె నీ వనుకున్నా

నా దారిలొ ఎదురొస్తావని
నీ దీవెనె నా కిస్తావని ॥ 2 ॥

సాయి నీ రాకయెగా
నా ఇంటికి రక్షయెగా ॥ 2 ॥ ॥ ఎవరు ॥

## 537.ఏలుకో - కోలుకో

ఎల్లలోకములనేలె రాజాధి రాజ ॥ 2 ॥
ఏలుకో ఏలుకో నన్నేలు కోరా ॥ 2 ॥

నీ మేలు మరువనురా
మా మంచి మహరాజ ॥ 2 ॥

ఏలుకో ఏలుకో నన్నేలుకోరా ॥ 2 ॥ ॥ ఎల్ల ॥
ఏ వేల్పు త్రిమూర్తిగా ఆదిగురువైనదో

ఆ వేల్పు నీవెగ శ్రీదత్తసాయిదేవ
దేవాది దేవుడెల్ల నీవుగ ఓదేవ

దీన బాంధవులనేలె శ్రీసాయినాథ ॥ ఎల్ల ॥
ఏ శక్తి మాయగ సాయిమయం మయ్యెనో

ఆ మాయ నీవెగ మారుమ్రొగసాయిగ
ముక్కోటి దేవతలెగ ఒక్కటైన రూపమెగా

ఆశ్రితుల పాలిట ఆశాజ్యోతి నీవెగా ॥ ఎల్ల ॥
ఏ మూర్తి కనిపించె మార్తాండ భూపతిగ

ఆ మూర్తి నీవెగ భూ చక్రధారివిగా
ముక్కంటి ఈశుడే శిరిడీశ్వరుడేగా
ముల్లో కములనేలె మూలపురుషుడేగా

## 538. తరమా

తరమా మా తరమా ॥ 2 ॥
అవధూతల లీలలనె వర్ణించడం
అవతారాపురుషులనె వర్ణించడం

పురుషులలో పుణ్యపురుషులు వీరె
పృధ్విపై వెలసిన దేవతలే
దీనుల రక్షించుటకై దిగినారంటా
దిగంబరులై తిరిగెనంటఅంతట ॥ తరమా ॥

పిఠాపురమున శ్రీపాదుడై
గాణ్గాపురమున నరసింహుడె
మాణిక నగరున మాణిక్యుడై
అక్కల్‌కోటన స్వామి సమర్థుడై



యోగిరాజుగా శిర్డిలోనా
సాయిప్రభువుగా వెలసినారుగా
సద్గురువులె పరమాత్ములైనారుగా
పరమార్ధము నంతా భోదించినారుగా ॥ తరమ ॥

గురుమార్గమై గురుగోవిందుడై
గురుచరితులై గురుపాదుకలై
సద్గురు పాదాలు అంత వెలసినాయిగా
దత్త పీఠములై కనిపించె దత్తుడై ॥ తరమ ॥

దత్తుడై దత్తభగవానుడై
ధరణిపై దయచూపుటకై
కరుణించె కరుణామయి ఔదంబరుడై
ఔదార్యానికి ఆలయమై భగవానుడే ॥ తరమ ॥

అవధూతలై అవని సంరక్షకులై
ఆనందులై సచ్చిదానందులై
ఆణిముత్యాములె యోగుల చరిత్రలె
సాధుమాతలై ప్రేమనె కురిపించెగ
శాంతులై శాంతి స్థాపకులై
పరులకే పరమాత్ములై
పాదమెట్టినారుగా త్రిమూర్తులే
గురుపరంపరులై పొడగంటి నారుగా

## 539. పుణ్యక్షేత్రం

కొండంత కరుణ నింగంత దయెగా
నేలంత ప్రేమతో నిండిన సాయి

ద్వారక మాయిన శిరిడీసాయి
సద్గురు సాయి శ్రీసాయీ

దయా సంద్రమెగ విశాలహృదయం
అది ఆనందా దేవాలయం ॥ 2 ॥

అందుకె సాయి సచ్చిదానందుడు
అందుకెగ సాయి సచ్చిదానందుడు ॥ కొండ ॥

ద్వారక కృష్ణుడు - భార్గవరాముడు
మక్క మసీదున-రహీమ్ అతడ
కలియుగ దేవుడు వెంకన్నా
కాళేశ్వరుడు సాంబవుడు ॥ 2 ॥

ఏ రూపమున ఏ పేరుతోన ॥ 2 ॥
తలచిన పలికే దైవం అతడు

అందుకె సాయి సర్వం అతడు
అందుకె సాయి సర్వం అతడు ॥ కొండ ॥



భవభయహారిణి తుల్జాభవాని
ఐశ్వర్యదాయిని భాగ్యలక్షివి

రాజరాజేశ్వరి భ్రమరాంబేశ్వరి
కంచి విశాలక్ష్మి శ్రీభువనేశ్వరి ॥ 2 ॥

అంబయె సాయి ప్రభువెసాయి ॥ 2 ॥

ఆత్మానంద రూపమె సాయి
అందుకె సాయి సర్వేశ్వరుడు
అందుకె సాయి సర్వేశ్వరుడు

నిరుపేదలకు పుట్టి నిల్లుట
నిజభక్తులకు శిరిడియె కాశిగ

మానస సరోవరం హిమాలయాలే
భూకైలాసమె శిరిడియె స్వర్గయె ॥ 2 ॥

శిరిడియె గయగా శిరిడియె ప్రయాన ॥ 2 ॥

అందుకె శిరిడి పుణ్యక్షేత్రం
అందుకె శిరిడీ పుణ్యక్షేత్రం ॥ కొండ ॥

## 540.ధ్యానమే జ్ఞానం

ధ్యానమే జ్ఞానమేగా జ్ఞానియే జ్యోతియేగా
వెలుగు చూపె గురువుగా-గురువుబ్రహ్మమేగా

జగతి కారకులేగా ॥ ధ్యానమే ॥
భక్తిలేని జ్ఞానమేది-ముక్తి పొందు ధ్యానముతో
యోగిలయ్యె జ్ఞానముతో ॥ 2 ॥

యోగి పుంగవులై మారు ॥ ధ్యాన ॥

శ్రద్ధలేని సాధనేది-శక్తి ఏది భక్తిరాని ॥ 2 ॥
ధ్యానులే సిద్ధులుగా స్థిత ప్రజ్ఞులె వీరెగా ॥ 2 ॥

అవనిపై అవధూతలెగా ॥ ధ్యాన ॥

గురువులేని భోద ఏది-భోధలేని
సంస్కారమేది
గురువె దైవములేగా
మూలకారి గురువెగా ॥ 2 ॥
జ్ఞానియె సద్గురువెగా ॥ 2 ॥
సద్గురు శ్రీసాయేగా ॥ ధ్యానా ॥

# 541.చిన్నారి (సాయి)

చిరునవ్వులొసెగె చిన్నారు లేగ
పరమాత్ముని ప్రతిరూపాలుగ

చిట్టి పొట్టి మనసులో దాగినది ॥ 2 ॥
ఆసాయీ సర్వేశ్వరుడెగ

ఆసాయి సర్వేశ్వరుడెగ ॥ 2 ॥ ॥ చిరు ॥
ఆడించె ఆ దేవదేవుడె

మన ఇంట ఆడుతున్నాడదిగో
నడిపించెవాడు పరమాత్ముడెగ

తప్పటడుగులతో పరుగిడినాడుగ
పసిబాలుడిగా కేరింతలతో ॥ 2 ॥

పక పక నవ్వులె వినిపించెనుగా ॥ 2 ॥ ॥ చిరు ॥

జన్మనిచ్చెది దేవుడెగా
జన్మించినాడు మన ఇంటిన అదిగో

రక్షించెవాడు భగవానుడెగ
తల్లి ఒడిలోన రక్షణ చూడర

పసిపాపాడై పసిడి చాయతో ॥ 2 ॥
మిళ మిళ మెరుపుతో కనిపించెనుగా ॥ 2 ॥ ॥ చిరు ॥





సర్వం తెలిసిన సర్వేశ్వరుడె
ఏమి ఎరుగని బాలుడె అదిగో

జ్ఞాన మూర్తియే భగవానుడెగ
అ, ఆలు చదివినాడదిగో చూడరా

పసిహృదయంతో పసిడి తనములో ॥ 2 ॥
ఘల్లు ఘల్లుమని గంతులె వెసెగ ॥ 2 ॥ ॥ చిరు ॥

# 542.బలహీనత

లేరుగా నీ దయను పొందని వారె లేరు
లేరుగా నీ కరుణ చవి చూడనివారు లేరు ॥ 2 ॥

కోర్కెలెన్నొ కోరి కోరి కోరుకున్నా వెన్నొ తీరి ॥ 2 ॥
కాని కడకు నీకు నింద – ఇది ఏమి వింత దేవ

మనిషికెంత బలహీనత ॥ లేరుగా ॥
జనన మరణ మెరుగని వాడులేడు నాడు నేడు

నేటిదా నీ మాయ ఏ నాటిదో తెలిసినను
పూజలెన్నొ చేసి చేసి – పూనుకున్న వెన్నొ తీరి ॥ 2 ॥

కాని కడకు నీకు నింద – ఇది ఏమి వింత దేవ
మనిషికెంత బలహీనత ॥ లేరుగా ॥

వెలుగు చీకటేనుగా జీవితాని కర్థమని
సృష్టి నీవు కర్తనీవు కర్మ లెల్ల తప్పదని

భక్తిలోన తేలి తేలి – తుదిదాక నిన్నె వేడి ॥ 2 ॥
కాని కడకు నీకు నింద – ఇది ఏమి వింత దేవ

మనిషికెంత బలహీనత ॥ లేరుగా ॥
సాగరం సంసారమెగ అలలెగ సుఖదుఃఖమెగ

ఏది శాశ్వతం ఏది తెలిపినావు, అందరికి
సాధనెంత చేసి కూడ
సారమంత తెలిస కూడ ॥ 2 ॥

కాని కడకు నీకు నింద – ఇది ఏమి వింత దేవ
మనిషికెంత బలహీనత ॥ లేదుగా ॥సాయి కృపతో ॥

## 543. నీవున్నా వనుకుంటా

నాకేమి కావాలన్నా నీ వున్నా వనకుంటా
నేనేమి చెప్పుకోవాలన్నా నీ వున్నావనుకుంటా ॥ 2 ॥
నాకెన్ని బాధలెవున్నా నీ వున్నా వనుకుంటా
నను ఒదార్చె వాడొకడె నీవున్నా వనుకుంటా

ఎవరేమి నన్ను అనుకున్నా నీవున్నావనుకుంటా
నిను మెండిగ నమ్మి అనుకున్న నీవున్నా వనుకుంటా

ఓ శిరిడి సాయినాథ నీవున్నా వనుకుంటా ॥ 2 ॥ ॥ నాకేమి ॥
ఈ రోజు లేస్తు లేస్తునె నీ వున్నా వనుకుంటా





నా వృత్తి చేసుకుంటునే నీ వున్నా వనుకుంటా
నా గూటికి తిరిగొస్తూనే నీవున్నా వనుకుంటా

రేపన్నది ఆలోచిస్తే నీ వున్నా వనుకుంటా
ఎవరేమి నన్ను అనుకున్నా నీ వున్నా వనుకుంటా
నిను మెండిగ నమ్మి అనుకున్న నీ వున్నా వనుకుంటా ॥ నాకేమి ॥

నా వంటికి రోగం వస్తే నీ వున్నా వనుకుంటా
నా ఇంటిలో లోటొస్తె నీ వున్నా వనుకుంటా

నే ధైర్యం కోలిపోతే నీ వున్నా వనుకుంటా
నే భయపడుతున్నప్పుడు నీ వున్నా వనుకుంటా

ఎవరేమి నన్ను అనుకున్న నీ వున్నా వనుకుంటా
నిను మెండిగ నమ్మి అనుకున్న నీ వున్నా వనుకుంటా ॥ నాకేమి ॥

నా భారం మోసెందుకు నీ వున్నా వనుకుంటా
నే తీరం దాటాలంటే నీ వున్నా వనుకుంటా

నే ప్రాణం వదిలేటప్పుడు నీ వున్నా వనుకుంటా
పైలోకానికి వెళ్ళినపుడు నీ వున్నా వనుకుంటా

ఎవరేమి నన్ను అనుకున్న నీ వున్నా వనుకుంటా
నిను మెండిగ నమ్మి అనుకున్న నీ వున్నా వనుకుంటా ॥ నా కేమి ॥

# 544. గురువు దేవుడే

గురువేగా దేవుడని
గురుమార్గం ఎంచుకొని

అనుకున్నావో నమ్ముకున్నావో
అంతా జయమేగా
జరిగేది శుభమేగా

జరిపేది తలచుకొని
గురుపాదం మ్రొక్కుకొని
తలపెట్టావో జరిగేది
విజయం మనదేగా
గురుదేవుడి దయ వలన
॥ ఓంసాయి శ్రీసాయి – శ్రీసాయి జయసాయి ॥

జయ జయ సాయి శ్రీసాయి
జయ గురుదేవ సాయి ॥ 2 ॥

గురుచరితనె చదువుకొని
గురు లీలలనె తెలుసుకొని
గురులీలా మృతం త్రాగగనె
దాహం ఎక్కడిది నీ దేహమె
మరిచెవుగా

చదివినది తెలుసుకొని
తెలిసినది పాటించి
గురుభోధలనె సేవించగ



ఆకలి ఎక్కడిది – గురునామం రుచితోనా ॥ గురు ॥
॥ ఓం సాయి శ్రీసాయి – శ్రీసాయి జయసాయి ॥.......

గురుఆవశ్యకం తెలుసుకొని
ఆచరణలో పాటించెడి

ప్రతి పాదించె ప్రతికార్యమె
మూడు పువ్వులేగా
అదిపచ్చగ వెలిగెనుగా

గురుపాదం పట్టుకొని పట్టినపట్టు
వదలని వాడికి
ఆకలి దప్పిక లెక్కడివి – అంతా వింతయెగా
ఆ గురువె సర్వముగా
॥ ఓం సాయి శ్రీసాయి – శ్రీసాయి జయ సాయి ॥......

గురుగీతనె నమ్ముకొని
ఆ గీతనె దాటని వాడికి
నుదుటి రాతనె తప్పించేది
గురువే బ్రహ్మమెగా
ఆ శక్తియె గురువేగా

గురుతలచినది జరుగనిది
లేదు కదా ఇది నిజమె కదా
నీరు నిప్పును సృష్టించేది

గురు ఒక్కడేగా
అందుకె గురువే దేవుడుగా
॥ ఓం సాయి శ్రీసాయి శ్రీసాయి జయసాయి ॥

# 545. కాలమా

కాలమానీకెంత అసూయెగా ॥ 2 ॥
సాయి చెంత నిలుపవుగా నన్ను నీవుగా ॥ 2 ॥

రోజుకన్న త్వరితముగా
వెడలి నావు నీవుగా ॥ 2 ॥

విడువలేను నేనుగా
శిరిడీపురి వాసినిగా ॥ కాల ॥

కరుణ నీ కింత లేదా
అంత కఠిన మా ॥ 2 ॥

మారుతున్న కాలమంటె
బోధ పడెనుగా ॥ 2 ॥

ఓర్వలేని కలివి నీవా
కానరాని సైతానువా ॥ 2 ॥

నన్ను లాగినావు నీవు
శిరిడి వదలమన్నావు ॥ కాల ॥

నిదానమే లేద నీకు
వేగమె ప్రధాన మా ॥ 2 ॥

కాలమాన మంతేనా
పరుగు తీసెనా ॥ 2 ॥





రూపులేని వాడివిగా
జాలి నీక నా భ్రమయెగా ॥ 2 ॥

గడిపినది చాలునని
నన్ను తరిమినావుగా ॥ కాల ॥

కలసిరాని కాలమంటె
కాలమంటె గరళమా ॥ 2 ॥

కాల సర్పమై నన్ను కాటువేసెనా
కాలపరిమితింతేనా ॥ 2 ॥

కాలమంటె భయమేనా ॥ 2 ॥
నన్ను విడదీసినావు
విధికి వదిలినావు నన్ను ॥ కాల ॥

# 546. ఆశించనుగా

ధనమాశించనుగా నీ దయ ఆశించెదగా
నీ కరుణ కోరినాగా ఏ కానుక కోరనుగా

సాయి నీ కృప కన్న ఏది గొప్పది లోకమున ॥ ధన ॥
పేదనేనైనా నిరుపేదగ మారినా
పలుకే లేకున్నా పరువురిలో రాకున్నా

సాయి నామం స్మరియిస్తు
నే మౌనమె పాటిస్తా ॥ ధన ॥

బలమే లేకున్నా అండబలమెరాకున్నా
శక్తియె లేకున్నా నిసత్తువ నాకున్నా
సాయి ఏనాటికైనా జాలిపడతావనుకుంటా ॥ ధన ॥

ఎదురేదేదైన ఎగతాలే చేసినా
పలికే వారైనా పలుమాటలె నన్నానా
సాయి నీ వున్నావనుకొని సర్వం నీ కొదిలేస్తా ॥ ధన ॥

## 547. ముద్ద మందారం

ఏ తోటలోన పువ్వోగా
ఇది ఏ పుణ్యమో చేసేగా
సాయి పాదమె తాకెనుగా ॥ 2 ॥
సాయి చరణం ముద్దాడెనుగా ॥ ఏ తోట ॥
ఏ సాయి బంధు తెచ్చెనొగా
అది సాయి పదంపై చేరేగా
ఋణాను బంధం ఇదియేనా ॥ 2 ॥
సాయి ప్రేమను నోచెగా ॥ ఏ తోట ॥
ఆ పువ్వు పేరు మందారం
ముద్ద మందారముగా వికసించె
తెల్లని సాయి పాదం పై
ఎంతో ఎర్రగ కనిపించెనుగా ॥ ఏ తోట ॥
పువ్వంత వాడిపోయినా
ఆ పువ్వునె తీసివిసిరేసినా
సాయి సన్నిధిలో గడిపెనుగా ॥ 2 ॥
సాయి ముంగిట మృతి చెందెనుగా ॥ ఏ తోట ॥



ఇటువంటి పువ్వు లెన్నెన్నో
ప్రతిరోజు సాయిని చేరెగా
సాయి పాదములనె కోరెగ ॥ 2 ॥
సాయి సేవతో కనుమూసేగా ॥ ఏ తోట ॥

## 548. ఆరాధనా

ఆరాధనా - ఆరాధనా ॥ 2 ॥
ఆనంద కర్పూర హారతితోనా
అందాల నా సాయికి ఆరాధనా

ఆసుందరాంగుడికి గంధంతోన
బ్రహ్మాండ నాయకుడికి ఆరాధన ॥ ఆరాధనా ॥

ఝుమునా వేకువ ఝుమున
హారతితో కాకడ హారతితోన ॥ 2 ॥

కారు చీకటినె తరిమె సూర్యోదయమున
ఉదయించె భానుడె వందనాలతోనా ॥ ఆరాధన ॥

తెల తెల తెల్లవారేగా
తొలి పొద్దైన దండమె పెట్టెగా ॥ 2 ॥

మేఘాలలో ఎగిరే కొంగల సైతం
నీకు పాదాభివందనాలె చేసేయెనా ॥ ఆరాధన ॥

చల్ల చల్లా గాలులె వీచెగా
పూసె పూలతోట వేచెగ నీ కెగా ॥ 2 ॥

ఆ కొండలో పారేనీరైనను
నీ పాదాలె కడగాలని ఆ కాంక్షగా ॥ ఆరాధన ॥

---

## 549. బరోసా

---

సాయి పూజలేగా పూర్తి విశ్వాసమెగా ॥ 2 ॥
నా జీవితానికి బరోసా సాయేగా

పరమ పావనుడెగా కరుణించినాడుగా
నా జీవితాన అడుగిడినాడుగా

జరిగేవి తెలుసుకొని నా వెంట వున్నాడుగా
నా జీవితానికి బరోసా సాయేగా ॥ 2 ॥ ॥ సాయి ॥

సర్వశక్తి సంపన్నుడెగా సహజయోగి పుంగవుడేగా
నా పూజ మెచ్చినాడు మేలు చేయనెంచినాడు

రాబోవు ఆపదలెన్నొ సాయి అడ్డుకున్నాడు
నాజీవితానికి బరోసా సాయేనా ॥ 2 ॥ ॥ సాయి ॥

అఖిలాండ కోటి సాయికి
కాలమెంతొ విలువైనదిగా

నా కోసం గడిపాడుగ
కాలమంత నా తోనేగా ॥ 2 ॥



నాకున్న భారము లన్ని
తన భుజముతో మోసాడుగా
నా జీవితానికి బరోసా సాయేనా ॥ 2 ॥ ॥ సాయి ॥

---

## 550. ఋణగ్రస్థుడను

---

నేనేమి ఇవ్వగల సాయి నీకు ॥ 2 ॥
ఏమివ్వాలన్నా నిన్నె అడగాలి

నీ ఋణమింకెలా తీర్చేది దేవా
నేనెంతటి వాడినిగా ఓ దీన భాందవా
ఋణగ్రస్థుడు నేనేగా ఏ జన్మకైనా ॥ నేనే ॥

జన్మిచ్చినావు జనని జనకుడై నీవు
నా జన్మ నీదిగ భావించినావు ॥ 2 ॥

జన్మంత తోడుగా అనిపించినావు
ఈ జన్మకు లేదుగా భయం అనిపించినావు ॥ నేనేమి ॥

నా ఆలన పాలన నీవే చూసావు
నా ఆకలి తీర్చాలని అన్నాపూర్ణవైనావు ॥ 2 ॥

తలరాతనె మార్చె బ్రహ్మ అనిపించినావు
నా తలదాచుకోటానికి చోటు చూపినావు ॥ నేనేమి ॥

కొలువిచ్చినావు కరువు బరువు తీర్చావు
కొలువై వున్నావు కోర్కెలెన్నొ తీర్చావు ॥ 2 ॥

కోవెలలో లేవుగా నీవనిపించావు
నా గుండెలోన నీవెగ వున్నావనిపించావు ॥ నేనేమి ॥

## 551.మంగళరూపం

దివిపైన వెలసిన నీ దివ్య రూపం
మహదాయకమైన ఆ తేజ రూపం

మంగళం మంగళం మా తండ్రి రూపం
శ్రీసాయి రూపం ఆ ఈశ్వర రూపం ॥ దివిపైన ॥

నీ దివ్యరూపం దీనులకీ ధైర్యం
ఆ ధైర్య సాహసం మలిచేగా జీవితం

మనిషికో రీతిగా నమ్మకమె కల్గెగా
సాయి నిను నమ్ముకొని నడిచేరుగా హాయిగా

మంగళం మంగళం మా తండ్రిరూపం
శ్రీసాయి రూపం ఆ ఈశ్వర రూపం ॥ దివిపైన ॥

నీ శక్తి రూపం అశక్తులకె ప్రాణం
ఆ శక్తి ప్రాణం మేలుకొల్పెగా జీవితం ॥ 2 ॥

జీవాత్మకి నీ నామం సంజీవియై శరణం
సాయి అని తలిచాక తలవంచేదిలేదుగా ॥ 2 ॥

మంగళం మంగళం మా తండ్రిరూపం
శ్రీసాయి రూపం ఆ ఈశ్వర రూపం ॥ దివిపైన ॥



నీ ప్రేమ రూపం ప్రాధేయులకే కరుణం
ఆ ప్రేమ కరుణ కరిగించె కఠినాత్మనే

పాలించే ప్రభువెగా పరమాత్ముడె నీవెగ
పాహి అనుకున్నవారి పాపాలే మాయం

మంగళం మంగళం మా తండ్రిరూపం
శ్రీసాయి రూపం ఆ ఈశ్వర రూపం ॥ దివిపైన ॥

## 552.దిక్కులలో బాబా

అణువైనా నీవున్నావు పరమాత్ముడై నిండినావు
పరంధాముడా పరమేశ్వరుడ
శిరిడిసాయిబాబా శిరిడీ సాయిబాబా ॥ 2 ॥ ॥ అణువై॥

నింగిలో నీవు నేలపై నీవె
నీటిలో నీవె గూటిలో నీవె

గుడిలో నీవె బడిలో నీవె
గురువై సద్గురువే నీవె

దేవదేవుడవె నీవే
శిరిడిసాయిబాబా శిరిడీ సాయిబాబా ॥ 2 ॥ ॥అణువైనా ॥

జీవిలో నీవె ప్రాణం నీవె
ఆదివి నీవె ఆత్మవె నీవె
సృష్టివి నీవె స్థితివి నీవె
దైవమై దయగల దేవుడవై

సమర్థ సద్గురునాథుడవై
శిరిడిసాయిబాబా శిరిడీ సాయిబాబా ॥ 2 ॥ ॥అణువైనా ॥

పరమాణువులో నీవె నీవె
పర్వతములలో నీవె నీవె

చంద్రుడు నీవె తారలె నీవె
నరులు నీవె వనంబులె నీవె

సర్వం నీవై శరణం నీవై
శరణాగతుడ నీవై
శిరిడిసాయిబాబా శిరిడీ సాయిబాబా ॥ 2 ॥ ॥అణువైనా ॥

# 553. సాయివాగీశ్వరి

చుక్కలన్ని ఏకమైన సరిపోదుగా
చక్కనైన చందమామ సరితూగదుగా

కోటి దీపాల వెలుగు సరిపోవుగా
పుత్తడి మెరుపులైన తక్కువేనుగా

మేదస్వి తేజస్వి సాయివాగీశ్వరి
బ్రహ్మ తేజస్వి దివ్య శ్రీ
సాయి మేఘశ్యామ సుందరి ॥ చుక్క ॥

కోటియాగాల వెలుగైన వెలితీయేగా
శతకోటి కాంతి కిరణాలైన
కరువేనుగా ॥ 2 ॥



సాయి నీ దివ్యతేజం దివికైన భయమేగా
అల్పులమైన మేము చూడతగుదుమ ఓ దేవా !

మేదస్వి తేజస్వి సాయి వాగీశ్వరీ
బ్రహ్మ తేజస్వి దివ్యశ్రీ
సాయి మేఘశ్యామ సుందరి ॥ చుక్క ॥

కోటి జీవుల కనుల జ్యోతులె
చాలవుగ దేవ
శతకోటి జన్మలె ఎత్తినను అది జరుగనది దేవా ॥ 2 ॥

సాయి నీ శక్తిరూపం సర్వజగతికె ఆశ్చర్యం
సామాన్యులకా భాగ్యం అది ఊహకె
అందని విడ్డూరం

మేదస్వి తేజస్వి సాయివాగీశ్వరి
బ్రహ్మ తేజస్వి దివ్యశ్రీ
సాయి మేఘశ్యామ సుందరి ॥ చుక్క ॥

కోటిరత్నాల వెలుగైన సరిపోల్చనిదిగా
శతకోటి బంగారు బాండారమె
సమతూగనిదిగా ॥ 2 ॥

సాయి నీ మాయ రూపం
మాయకైనా చిక్కని మాయ

మానవజన్మచాలునా సాయిబోధపడుటకు కష్టమేగా

మేదస్వి తేజస్వి సాయివాగీశ్వరి
బ్రహ్మ తేజస్వి దివ్యశ్రీ
సాయి మేఘశ్యామ సుందరి ॥ చుక్క ॥

## 554.పుష్పాలంకారం

మల్లెలా జాజులా కనకాంబరాల
గులాబులా బంతులా ఏ పూలు దేవా

ఏ పూలు తెచ్చెదా ఏ దండ వేసెద ॥ 2 ॥
నిరాండంబర ఫకీరుకి ఏ అలంకరణోగా ॥ మల్లెల ॥

సుకుమార సాయివి సున్నితస్వరూపుడువి
కుసుమాల దండలె భారమోగా దేవా
సాత్విక స్వభావుడికి సహజయోగి రాజుకి

పుష్పాలంకారణమె తగదుగా సాయి
ఏ పూలు తెచ్చెదా ఏ దండ వేసెద ॥ 2 ॥
నిరాండబర ఫకీరుకి ఏ అలంకరణేగా ॥ మల్లెల ॥

అయోనిజసంభువుడు సచ్చిదానందుడు
అనంతకోటి సాయికి ఆడంబరాలె ఎరుగడు

రుచివాసన లెరుగని స్థితప్రజ్ఞరూపునికి
పుప్పొడిల వాసన పువ్వులు తగదుగా సాయి
ఏ పూలు తెచ్చెదా ఏ దండ వేసెద ॥ 2 ॥
నిరాండంబర ఫకీరుకి ఏ అలంకరణోగా ॥ మల్లెల ॥



సుందర శ్రీసాయికి అపురూపనందుడికి
పారిజాత పువ్వులైన మచ్చయేనుగా దేవా
మాయని హృదయానికి మరెన్ని పూలదండలైన
కనిపించె పువ్వులె కంటికానవుగా

ఏ పూలు తెచ్చెద ఏ దండ వేసెద ॥ 2 ॥
నిరాండంబర ఫకీరుకి ఏ అలంకరణేగా ॥ మల్లెల ॥

## 555. పలుకవా సాయి

నాయీ జీవిత మింతేనా
నానా బాధల బరువేనా

నేనే నీకొక భారమా ... ఆ
భరియించని మహాపాపమా

పలుకవ సాయి పలుకవ బాబా
శరణం కోరిన కరుణయె లేదా ॥ సాయి ॥

నాయి జన్మపై జాలియె లేదా
దేహి అన్న పలుకే రాదా ॥ 2 ॥

సాయి అన్న ఓయి అనవా
వినిపించినను విననట్లేనా

పలుకవ సాయి పలుకవ బాబా
శరణం కోరిన కరుణయె లేదా ॥ నాయి ॥

నాకేలా ఈ కష్టములేల
నా కన్నీళ్ళే శాశ్వతమా ॥ 2 ॥

బాబా అన్నా జవాబే లేదా
పాపులకె పరిహారం లేదా

పలుకవ సాయి పలుకవ బాబా
శరణం కోరిన కరుణయె లేదా ॥ సాయి ॥

నాయి స్మరణతో శాంతించుమయ
స్మరియిస్తే కరిగేవు నీవట ॥ 2 ॥

సాయి సాయని స్మరియించాగా
సాయి నిన్నె నమ్మినాగా

పలుకవ సాయి పలుకవ బాబా
శరణం కోరిన కరుణయె లేదా ॥ సాయి ॥

556.ఋణగ్రస్థులం
సా...యి...బాబ....ఆ
సాయిబాబా

సాయిబాబా - బాబా సాయి - సాయిబాబా ॥ 2 ॥

సర్వశ్యశరణం కోరితి దేవ
శరణాగతినే వేడితి దేవ
శరణించుమయ్య శాంతి స్వరూప
కరుణించుమయ్య కారుణ్యదాత ॥ సాయిబాబా ॥



ప్రతిజీవికి తండ్రి నీవేనుగా
కాపాడే దేవుడు నీవేనుగా ॥ 2 ॥
ఎదిగాము నీ దయతో ఈనాటి దాక
మా భారమెలనె వదిలాము నీకె ॥ సాయిబాబా ॥

ఈ దేహం నీదేన ఓ సాయిదేవా

మా జ్ఞానం నీవిచ్చె అరువేనుగా ॥ 2 ॥

ఋణగ్రస్థులమేగా ఏ జన్మకైనా
స్మరియస్తూ నీ చరణం శరణంటియేగా ॥ సాయిబాబా ॥

ఈ మాయ భవసాగరం ఈదుట
మా తరమా మా తండ్రి నీ తోడు లేక ॥ 2 ॥

ఆశించినాముగా నీ దివ్యచరణం
ఈ జన్మకి చాల అదే గొప్ప వరం ॥ సాయిబాబా ॥

## 557. రంగ సాయి (సాధ్యమా)

ఏనాటి పుణ్యమో ఏ జన్మ ఫలమో
ఈనాటి పరిచయం నా జన్మ ధన్యం ॥ 2 ॥

గురుమార్గమే లేని మార్గమేలేదని
గురులేని జీవితం వ్యర్థమేగానని

తెలిసేగ గురువర్య రంగసాయి...
రంగ సాయి... రంగ సాయి... ॥ ఏనాటి ॥

దొరకునా దేవుడే గురువుగా దేవ
నీవంటి గురుదేవులె దొరకరుగా ॥ 2 ॥

గురువైనావుగా... సద్గురువు చూపి
ఆ సాయినామం అమృతము నిచ్చి
లాలించి ప్రేమించినావు దేవా
రంగసాయి... రంగసాయి ॥ ఏనాటి॥

తిరిగెన కాలమె వెనుతిరిగి దేవా
నీ ప్రేమ మరల నే నోచెన దేవా ॥ 2 ॥

ఆ రోజులె మళ్లి వచ్చెన దేవా
నాకంత అదృష్టమున్నదా దేవా
ఆ సాయి కరుణించెనా దేవా
రంగ సాయి ... రంగ సాయి ॥ ఏనాటి ॥

కనిపించెనా నవ్వు ఆ బోసినవ్వు
కంటినిండా నిండె ఆ ప్రేమ చూపు ॥ 2 ॥

కడుపునింపె రూపం ఆ శాంత రూపం
సాయి ప్రేమానంద సాయి ప్రతిరూపం
ఈ జన్మలో మళ్ళీ సాధ్యమా దేవా
రంగ సాయి ... రంగ సాయి ॥ ఏనాటి ॥



## 558. తల్లి (సాయి)

ఓ ... మసీదుమాయి ద్వారకమాయి
మమతానురాగతల్లి
ఆనంద కల్పవల్లి

దయగల తల్లి ద్వారవతి
దానగుణవతి కరుణశ్రీ
కరుణామాయి ద్వారకమాయి
రమణీయ సుందరాంగి

అమృతానందమాయి ॥ మసీదు ॥

చల్లని నీ ఒడిలోన తలదాల్చినవారు
ఎందరొగా
ఆనంద ఒడి వూయలలో ఊగె
వారు మరి ఎందరోగా ॥ 2 ॥

ఈ సృష్టికె మాతవు నీవన్నావు
జగన్మాత శ్రీసాయి
భూమాతకె జనని శ్రీసాయి ॥ మసీదు ॥

ఆలన పాలన నీదె ఆదరించినావుగా
ఎందరినో
ఆశ్రితుల ఆసువులనె ప్రేమించి
వరములిచ్చావుగా ॥ 2 ॥

ఈ అనాధ జగతికి మాతృప్రేమనె
చూపె తల్లివి నీవె
గంగోత్రికె తల్లి శ్రీసాయి ॥ మసీదు ॥

తిరగలి తిప్పె తల్లివి
పాపాలనె రుబ్బెవాడివి

బుగ్గను గిల్లెవాడివి తల్లిగ బుజ్జగించెవాడివి ॥ 2 ॥

నీ అభయహస్తముతో

స్వయంపాకమె పంచిన ప్రేమమూర్తి
మాతేశ్వరి తల్లివి నీవె ॥ మసీదు ॥

# 559. ఉన్నావు - కనుగొన్నావు

ఉన్నావుగా కనుగొన్నావుగా
అందరిలో నన్నెంతగ చూసావుగా

నీ ఆశీసులె కురిపించావుగా
శిరిడీశ్వర సాయి పరమేశ్వర ॥ 2 ॥ ॥ ఉన్నావు ॥

ఏ పూజలె నీకు చేసానని
ఏ సేవలె, నీకు జరిపానని
శరణించినావయ్య శిరిడీశ్వరా
నన్ను కరుణించినావయ్య సాయీశ్వరా ॥ 2 ॥ ॥ఉన్నావు ॥
ఏ నివేదనని సమర్పించానని
నా ఆవేదన నీవు విన్నావుగా
వరమిచ్చినావయ్య శిరిడీశ్వరా



నీ ఒడి చేర్చినావయ్య సాయీశ్వరా
శిరిడీశ్వరా సాయి పరమేశ్వరా ॥ 2 ॥ ॥ ఉన్నావు ॥

ఏ కానుక నీకు ఇచ్చానని
నీ కరుణనే నాకు ఇచ్చావయ్యా

నన్నాదుకున్నావుగా సాయీశ్వరా
నా ఇలవేలుపువైనావుగా
శిరిడీశ్వరా
శిరిడీశ్వరా సాయి పరమేశ్వరా ॥ 2 ॥ ॥ ఉన్నావు ॥

# 560.రంగసాయి

నీ గుణగణములేగా మణులు మాణిక్యమెగా
ఈ మంచిమనసేగా బంగారు గుడియెగా

నీలోన వెలిగే ఆత్మయె ఆ సాయిపరమాత్మేగా
మాయని నీ మనసేగా మంచుకన్న చల్లనిదిగా

శ్రీ రంగసాయి, మా రంగ సాయి ॥ 2 ॥

సాయి ప్రేమానంద సహజయోగి రాజ
సాయి యోగ రత్న యోగీవరా
శ్రీరంగసాయీశ్వరా

శ్రీ రంగసాయి, మా రంగ సాయి ॥ 2 ॥

నీలోన దాచిన దైవమె ఆ సాయి
పరమాత్ముడెగా

నిలువెల్ల నిండిననామం ఆ సాయి
నామామృతం
నీలోన దాగిన రూపం
కనిపించే నీ రూపమెగా

ఆ సాయి పరమాత్ముడి ప్రతిరూపం నీవేగా
శ్రీరంగ సాయి.. మా రంగ సాయి ॥ 2 ॥

సాయి ప్రేమానంద సహజయోగి రాజా
సాయిరత్న యోగీవరా శ్రీరంగసాయీశ్వరా

నీలోన పొంగె ప్రేమ కనిపించె సాయి ప్రేమ
ఆ దేవదేవుడి కరుణ కురిపించె నీ ప్రేమయెగా

నిలువెత్తు నీ రూపమెగా నింగిపై దైవమెగా
ఆ దత్తదేవుడి వరమె నీ అవతారముగా
శ్రీ రంగా సాయి... మా రంగ సాయి ॥ 2 ॥

సాయి ప్రేమానంద సహజయోగి రాజా
సాయిరత్న యోగీవరా శ్రీరంగసాయీశ్వరా

నీలోన నిండిన భక్తి వెలుగైనది వేలజనులకి
ఆ వెలుగె దారిగ మారి గురుమార్గమైనదిగా
నీ అడుగు జాడలెగా ఆ సాయిమార్గమెగా



మార్గదర్శి నీవైనావుగా ఆ దేవుడెనీవెగా
శ్రీరంగసాయి... మా రంగ సాయి ॥ 2 ॥

సాయి ప్రేమానంద సహజయోగి రాజా
సాయిరత్న యోగీవరా శ్రీరంగసాయీశ్వరా

## 561. నామం మంత్రం వేదం (సాయే)

అన్ని నామములు నీవె అన్ని మంత్రములు నీవె
అన్ని వేదములు నీవె ప్రణవనాదమైన నీవె

చాలుగా నీ నామం స్మరియించగా
సాయి చాలుగా నీ నామం స్మరింయించగా

సాయిసాయనుకుంటె సరిపోవుగా
సర్వమ సాయిమయమేనుగా ॥ అన్ని ॥

సాధువైన నీవె దేవుడైన నీవె
సర్వదేవతలె నీవె సకల సృష్టినీదే

చాలుగా నీ నామం స్మరియించగా
సాయిచాలుగా నీ నామం స్మరియించగా
సాయి సాయనుకుంటె సరిపోవుగా
సర్వం సాయి మయమేనుగా ॥ అన్ని ॥

కబీరైన నీవె రాముడైన నీవె
కులమతములేలేని కరుణామాయి నీవె
చాలుగా నీ నామం స్మరియించగా
సాయి చాలుగా నీ నామం స్మరియించగా

సాయి సాయనుకుంటే సరిపోవుగా
సర్వమ సాయి మయమేనుగా ॥ అన్ని ॥

అగ్ని దేవుడే నీవె వాయుదేవుడె నీవె
యోగిపుంగవుడె నీవె సృష్టికారివినీవె

చాలుగా నీ నామం స్మరియించగా
సాయి చాలుగా నీ నామం స్మరియించను

సాయి సాయనుకుంటె సరిపోవుగా
సర్వం సాయి మయమేనుగా ॥ అన్ని ॥

## 562. గురువారం మొక్కు

గురువారం మొక్కినాను
నీ చరిత చదివాను
శిరిడీకి రావాలనకున్నాను

సాయి నిను నమ్ముకుని ఉన్నాను
నీ పిలుపు కోసం ఎదురుచూస్తున్నాను

సాయిరామ్ సాయిరామ్
సాయిరామ్ సాయిరామ్ ॥ 2 ॥

పూజ నీకు చేస్తాను
పూలు పండు తెస్తాను

పాలకోవ నైవేద్యం పెడతాను



సాయి నిను నమ్ముకుని ఉన్నాను
నీ పిలుపు కోసం ఎదురుచూస్తున్నాను
సాయిరామ్ సాయిరామ్
సాయిరామ్ సాయిరామ్ ॥ 2 ॥

గుడిచుట్టు తిరుగుతాను
గురునామం స్మరిస్తాను

గుండెలోన దాచినది చెప్తుతాను

సాయి నిను నమ్ముకుని ఉన్నాను
నీ పిలుపు కోసం ఎదురుచూస్తున్నాను

సాయిరామ్ సాయిరామ్
సాయిరామ్ సాయిరామ్ ॥ 2 ॥

గురుస్థానం మొక్కుతాను
గురువునె ధ్యానిస్తాను
గురువారం హారతి నీకిస్తాను
సాయి నిను నమ్ముకుని ఉన్నాను
నీ పిలుపు కోసం ఎదురుచూస్తున్నాను

సాయిరామ్ సాయిరామ్
సాయిరామ్ సాయిరామ్ ॥ 2 ॥

# 563. నా భారం నీదేగా

సాయిదేవ శరణు దేవ
నిన్నె నిండుగ నమ్మితి దేవా

నీటిని ముంచిన పాలన ముంచిన
భారం నీదిక దేవా దేవా
నా భారం నీదెగ దేవా దేవా ॥ సాయి ॥

దీనదయాళుడు నీవె వుండగ
ఈ దీనుడికి కష్టము లేలా ॥ 2 ॥

నా భక్తిలో లోపములా దేవా
నా శ్రద్ధలో లోటున్నదా దేవా
నిన్నె నిండుగ నమ్మతి దేవా ॥ 2 ॥

నీటిని ముంచిన పాలన ముంచిన
భారం నీదిక దేవా దేవా
నా భారం నీదెగ దేవా దేవా ॥ సాయి ॥

నమ్మిన భక్తుల కేల పరీక్షలు
నిలబడెదమో లేదా అనుమానమా ॥ 2 ॥

నా నడతలో నటనున్నదా దేవా
నా మాటలె అసత్యములా దేవా

నిన్నె నిండుగ నమ్మతి దేవా ॥ 2 ॥



నీటిని ముంచిన పాలన ముంచిన
భారం నీదిక దేవా దేవా
నా భారం నీదెగ దేవా దేవా ॥ సాయి ॥

పిలిచిన పలికె పరమాత్ముడవె
తలచినను కనిపించావు ఏలా ॥ 2 ॥

నా మనసు నిలకడ లేనిద దేవా
నిజ భక్తి లేనిదనా పూజ దేవా
నిన్నె నిండుగ నమ్మతి దేవా

నీటిని ముంచిన పాలన ముంచిన
భారం నీదిక దేవా దేవా
నా భారం నీదిక దేవా దేవా ॥ సాయి ॥

# 564.సాయిగంగ

శిరిడినివాసి వైకుంఠవాసి
కైలాసగిరి దారి శ్రీహరి శివశంకర శ్రీ సాయి ॥ 2 ॥

జయ జయ రామ్ సాయిరామ్
సాయిరామ్ సాయిశ్యామ్ ॥ 2 ॥ ॥ శిరిడి ॥

ఒకటే కులమని ఒకటే మతమని
మానవులెల్లా ఒకటే ఒకటని ॥ 2 ॥

మానవత్వమెగా కులమతమేనని ॥ 2 ॥

ధుని వెలిగించిన ఫకీరు బాబా

శరణం కోరితిగా బాబా
కరుణయె చూపవయ

జయ జయ రామ్ సాయిరామ్
సాయిరామ్ సాయిశ్యామ్

పాపులనైన పావనం చేసె
పతితపావని గంగవు నీవే ॥ 2 ॥

గరళం మ్రింగన గంగాధరుడే ॥ 2 ॥
ఊదిని ఇచ్చె ఫకీరు బాబా

శరణం కోరితిగా బాబా
కరుణయె చూపవయ

జయ జయ రామ్ సాయిరామ్
సాయిరామ్ సాయిశ్యామ్ ॥ శిరిడి ॥

నమ్మినవారికి వరమైనావట
ద్వారకమాయె శరణన్నావట ॥ 2 ॥

నీదరి చేరిన భక్తులకెల్లా ॥ 2 ॥
భారము మోసిన ఫకీరుబాబా

శరణం కోరితిగా బాబా
కరుణయె చూపవయ



జయ జయ రామ్ సాయిరామ్
సాయిరామ్ సాయి శ్యామ్

## 565. కాపాడుతావు

ఎందరిని కాపాడినావుగా
ఇంకెందరినో కాపాడుతావుగా ॥ 2 ॥

మాకై నీవెంత బాధ పడ్డావోగా
మా బాగుకోసం పాటు పడెవోగా

ప్రేమంటె కరుణంటే నీవె సాయి
దాన దయాగుణం త్యాగివి నీవేసాయి ॥ 2 ॥

ఆనాటి నీ అభయమేనుగా
అండడండలై నిలిచె ఈనాడుగా ॥ 2 ॥

మాకై నీవుండిన శిరిడియె శరణ్యముగా
మా బాధ నివారణ ఆ మందిరమెగా

ప్రేమంటె కరుణంటే నీవే సాయి
దాన దయాగుణం త్యాగివి నీవే సాయి ॥ 2 ॥ ॥ ఎందరిని ॥
నిన్నె నిండుగ నమ్మితి దేవా

ఆనాడు నీ అడుగుజాడలే
జగత్ గురు పాదములేగా ఈనాడుగా
మాకై ధ్యానించిన గురుస్థానమె సన్నిధిగా
మా పాలిట పెన్నిధి ఆ గురుస్థానమెగా

ప్రేమంటె కరుణంటే నీవే సాయి
దాన దయాగుణం త్యాగివి నీవే సాయి ॥ 2 ॥ ॥ ఎంద ॥

ఆనాడు వెలిగించిన నీ ధునియేగా
ఆరని జ్యోతిగ వెలుగాయె ఈనాడుగా ॥ 2 ॥

మాకై నీవిచ్చిన చిటికెడు ఊధియెగా
సర్వరోగ నివారిణై మహిమనె చూపెగా

ప్రేమంటె కరుణంటే నీవే సాయి
దాన దయాగుణం త్యాగివి నీవే సాయి ॥ 2 ॥ ॥ ఎంద ॥

## 566. అనుకో తలచుకో

అనుకోరా అనుకోరా
సాయి సాయని అనుకోరా
సాయి చరణమె తలచుకోరా

కష్టమైన నష్టమైనా సాయినే తలువరా
సాయి నాకు ఉన్నాడని ధైర్యముతో నడవరా ॥ 2 ॥

వెనుతిరిగి చూడకు ఓ నరుడా
సాయినారాయణుడిని తలుచుకోరా ॥ అను ॥

సాధనెంత చేసినా సాధించనది ఒకటిరా
సాయిని మెప్పించుట నీ తరం కాదు కదరా ॥ 2 ॥



సాయి పరీక్షెంతో కఠినమురా
గెలిచావో సాయి నీ తోడురా ॥ అను ॥

సాయి ఎంత కఠినమైన సాధువేకదరా
సాయినెంత స్మరియిస్తే ఎంతో కరిగిపోవురా ॥ 2 ॥

స్మరణలో సాయినె గెలుచుకోరా
జయించావో సాయి నీతోడురా ॥ అను ॥

యోగిమాయ అంతేరా బోధపడదుకదరా
సాయి విశ్వయోగిరా పిలిచిన పలికేనురా ॥ 2 ॥

మనసారా తలచి సాయి అనరా
నీ మనసుతో సాయిని మురిపించరా

## 567.త్రిమూర్త్యాత్మకం

హే త్రిగుణేశ్వరా త్రిమూర్త్యాత్మక
హే త్రిశక్తి త్రిలోకేశ్వర ॥ 2 ॥

ఈశ్వర ఈశ్వర సాయీశ్వర ॥ 2 ॥
సచ్చిదానంద బ్రహ్మ సాయి సద్గురునాథా దేవా ॥ హే త్రిగు ॥

పూర్ణ బ్రహ్మ స్వరూప దత్త
ఔదుంబర అవధూత దత్త ॥ 2 ॥

శ్వేతాంబర నీలాంబర దిగంబర ॥ 2 ॥

జయ జయ గురునాయక
అనంత బ్రహ్మాండనాయక ॥ హే ॥

వేదవేదాంత విద్వాంసపండిత
ప్రతిభావంత గుణఘనసాగర ॥ 2 ॥

కమలాకర కరుణాకర సుధాకర ॥ 2 ॥
జై గురుదత్తాత్రేయ సాయి

సచ్చిదానందా స్వామి ॥ హే ॥
సృష్టి స్థితి లయకారక రూప
అత్రి అనసూయాసుపుత్ర ॥ 2 ॥
ఆది అనంత అవతార పురుషా ॥ 2 ॥
దిగంబర దిగంబర దత్తశ్రీగురు
దత్తాత్రేయనమః ॥ హే ॥

# 568.స్వామి సమర్ధ (సాయిసమర్ధ)

చూడరా చూడరా సమర్థ స్వామినిచూడరా ॥ 2 ॥
దత్తుని అవతారమురా
దర్శనమిచ్చాడురా
అక్కల్‌కోట స్వామిగా అవతరించినాడురా ॥ చూడరా ॥

విశాలమైన నుదురుతో
నెఱసిన కనుబొమ్మలతో
విశాలమైన నుదురుతో ॥ 2 ॥

గులాబీపువ్వుల మృదువుగా
ముద్దొచ్చె బాలుడిగా ॥ చూడరా ॥

కస్తూరి తిలకంతో
కనులవిందు రూపముతో
కస్తూరి తిలకంతో ॥ 2 ॥

బంగారు కాంతి వన్నెలతో
పండు వెన్నెల కాంతితో ॥ చూడరా ॥

మెడపైన స్ఫటికమాల
తులసీ రుద్రాక్షమాల
మెడపైన స్ఫటికమాల ॥ 2 ॥

ఆ బొజ్జ స్వామి చూడు
ముద్దుగ నవ్వేను చూడు ॥ చూడరా ॥



# 569. కురిసేన నాపై

నీ కరుణ కాంతులే కురిసేన నాపైన
ఏమి ఏరుగని జీవి బ్రతికేన ఈ భువిపై

ఓ సాయి నిన్నెగా పూజించెవాడిగా
ఏడ నీ పూజైన ఆడ నిను వేడేగా ॥ నీ కరుణ ॥

ఏడైన నీ మహిమ మారుమ్రోగే దేవా
మాయ చూపావంటా సాయి యనె వారింట ॥ 2 ॥

కురిసేగ కరుణవాన నిన్ను నమ్మినోళ్ళింట
ఏది నా యింట జల్లు జాలి చూపవేమంట ॥ నీ కరుణ ॥

ఏ చోట నీ నామం వినిపించెనో దేవా
మారు రూపములోన ఆ ఇంట నీవంట ॥ 2 ॥

నీ దీవెనా కాంతి ఇంటిల్ల వెలుగంటా
ఏది నా ఇంటి వెలుగు కలుగదా దయంటా ॥ నీ కరుణ ॥

ఏ పూట నీ పూజ మాననీ వారింట
ఆ ఇంటి వారంట సౌఖ్యులేనంట ॥ 2 ॥

నీ పూజఫలమెగా ఆ ఇంట ఫలితములె
ఏదినా ఇంట ఫలం ఫలించెనా ఈ జన్మ ॥ నీ కరుణ ॥

# 570. నేనేమి కోరను

చేతులు జోడించి నిను వేడినాను
నే చేతులు జోడించి నిను వేడినాను

నీ చరణములె తప్ప నేనేమి కోరను
నీ చరణపూజయె ఆశించినాను ॥ చేతులు ॥

చూపున్నది నాకున్నది నిను చూడ
మాటన్నది నాకున్నది నిను తలువ ॥ 2 ॥

లోటున్నది నాకున్నది అనుకుంటే
లేనిది ఉందని కోరుట నేరం ॥ చేతులు ॥

సాయి అనినా వినిపించునుగా
నా కరములె జోడించి నిన్ను మ్రొక్కెనుగా ॥ 2 ॥

ఆశన్నది నాకున్నది అనుకుంటే
అత్యాసయెగా అది ఒక నేరం ॥ చేతులు ॥

నడకన్నది నాకున్నది నీ దయతో
నిను చూడాలనె మనసే ఉన్నది ॥ 2 ॥

ధనమన్నది కావాలనుకుంటే
నీ పాదసేవయె దొరుకున సాయి ॥ చేతులు ॥



# 571. మా సాయి దైవం

నింగిలో దేవుడు నేలపైన దేవుడు
ఇంటిలోన దేవుడు ఇలవేల్పుడు

ఇందుగలడందు గలడు సాయిదేవుడు ॥ 2 ॥ ॥ నింగి ॥

ఎల్లలు మెచ్చెటి చల్లని దైవము
మా సాయి దైవము
మల్లెల తెలుపు కన్నా తెల్లనైన మనసు
మా సాయి మనసు ॥ 2 ॥

మనస్సులో దేవుడిగా
దేవుడే మనిషిగా
మా మనసుల్లో నిలచిన మహాత్ముడేగా సాయిగా ॥ 2 ॥
ఆ పరమాత్ముడె సాయిగా ॥ నింగి ॥

కళ్ళకు అద్దుకొని ఆరాధించె దైవము
మా సాయి దైవము
ఆర్తిగ వేడుకుంటె ఆర్తి తీర్చె దైవము
మా సాయి దైవము ॥ 2 ॥

మాలోని ఒకడిగా ఆ ఒక్కడే సాయెగా
మా యజమానియేగా ఆ మహాత్ముడె సాయిగ ॥ 2 ॥
ఆ పరమాత్ముడె సాయెగా ॥ నింగి ॥

అంతట నిండిన అనంతకోటి దైవం
మా సాయి దైవం
అందరి నొకటిగా ఒక్కటిగా చూసెన
మా సాయి దైవం ॥ 2 ॥

సాయంటె దేవుడెగ దేవుడంటె సాయెగ
మహిమాన్వితుడెగా ఆ మహాత్ముడె సాయెగ ॥ 2 ॥
ఆ పరమాత్ముడె సాయెగ ॥ నింగి ॥

# 572. పల్లకి సేవ

వేలజనులు వేచినారుగా సాయి
వేవేల జనులు వేచినారుగ సాయి
నీరాక కోసం, నీ పల్లకి సేవ కోసం ॥ 2 ॥

వేయికనులతో వేచినారుగా
సాయి సాయంటూ జైకొట్టినారుగా ॥ 2 ॥ ॥ వేల ॥

పల్లకి చూడాలనేగా
పల్లకి మొక్కాలనేగా
పల్లకి తాకాలనేగా
పల్లకి మోయాలనేగా

తపించె వారు ఎందరోగా సాయి
తన్మయించె వారెందరోగా సాయి ॥ 2 ॥ ॥ వేల ॥

పల్లకి పూలకోసం
పూల పల్లకి దీపాల కోసం
సాయి పాదుకల కోసం
సాయి పాదపూజ కోసం
సాయి నీ కోసం వేచినారుగా
రేయి గడిపేరు నీ స్మరణతోనేగా ॥ 2 ॥ ॥ వేల ॥

పాటలె పాడాలనెగా
ఆటలె ఆడాలనెగా
దండాలెట్టాలనెగా
మొక్కులె మ్రొక్కాలనెగా

కాచుకొని ఉన్నారుగా ఓ సాయి
నీ గుడివాకిటి నిలిచారుగా మా సాయి ॥ 2 ॥ ॥ వేల ॥



# 573. అంతా సాయి

అందరిలోనా సాయి
మన అందరిలోన సాయి
మన అందరికీ సాయి
మరి ఎందరికైనా సాయి

అనంతకోటికి సాయి
అణువణువైన సాయి
అది అనంతమె సాయి ॥ అందరి ॥

గగనమె సాయి – భువనమె సాయి
అగ్నియు సాయి – వాయువు సాయి

జలమె సాయి – జగమె సాయి
సాయి సాయి – అంతయు సాయి ॥ అందరి ॥

అందమె సాయి – ఆనందమె సాయి
ప్రకృతి సాయి – దైవాకృతి సాయి

మంచియె సాయి – పుణ్యమె సాయి
సాయి సాయి అంతయు సాయి ॥ అందరి ॥

ధర్మమె సాయి – సత్యమె సాయి
సేవయె సాయి – మాధవుడె సాయి

కోవెల సాయి – ప్రశాంతియె సాయి
సాయి సాయి అంతయు సాయి ॥ అందరి ॥

# 574. మన్నించు మరియొకసారి

మన్నించు – మన్నించు మరియొకసారి ॥ 2 ॥
ఈ దేహమింతేగా నేరాలె చేసెగ
పాపాలె చేసాక దేహీ అనేగా ॥ 2 ॥

సాయీ నీవెంతో కరుణామాయివి
పాపులనైన ప్రేమించేవాడివి
ఆపదలో వుంటె రక్షించే వాడివి
మా తప్పులెన్నో మన్నించేవాడివి ॥ మన్నించు ॥

మొక్కేది నీకు మోసాలే చేయనని
మాటిచ్చెద నీకు సత్యమే పలికెదనని ॥ 2 ॥

నే చెప్పేది ఒకటిగా చేసేది మరియొకటి
మన్నించవా నన్ను మరియొకసారి ॥ మన్నించు ॥

నిలకడ లేదుగా నిజభక్తితోగా
నిను నమ్మినను సందేహములేలా ॥ 2 ॥

నే తలిచేది నిన్నెగ తలవంచేది ఒకరికా
మన్నించెవా నన్ను మరియొకసారి ॥ మన్నించు ॥

సుఖదుఃఖములలోన నిను వదలకూడదని
కడు గొప్పగా అంటి నే నందరితోన
అనుకున్నదన్నట్లు నిరూపించలేదుగా
మన్నించెవా నన్ను మరియొకసారి ॥ మన్నించు ॥



# 575. రక్షించిగ రావా !

రక్షించగ రావా మా సాయి
మమ్ము రక్షించగ రావా మా సాయి

రక్షించగ రక్షించగ రక్షించగ రావా ॥ 2 ॥ ॥ రక్షించగ ॥

సురక్షితమైన స్థానం నీ పాదం
ఆ పాదాలకె వందనం అభివందనం ॥ 2 ॥

అనుదినము పూజించె అదె పాదం
నీ పాదలనె నమ్ముకున్న పాదదాసులం
రక్షించగ రక్షించగ రక్షించగ రావా ॥ 2 ॥ ॥ రక్షించగ ॥

అతిశక్తిమయం అభయహస్తం
ఆ దీవించె హస్తమే శరణం శరణం ॥ 2 ॥

ప్రతిజీవి ఆశించె అదె హస్తం
ప్రతి కార్యాన్ని కరుణించె అదె హస్తం
రక్షించగ రక్షించగ రక్షించగ రావా ॥ 2 ॥ ॥ రక్షించగ ॥

అత్యంత ప్రేమమయం నీ చూపె
ఆ చూసె నీ రెండు కళ్ళే కరుణామయం ॥ 2 ॥

ప్రతి ప్రాణి పెరిగేగా నీ దృష్టితో
నీ దివ్యదృష్టి వెలుగాయె జగమంతా
రక్షించగ రక్షించగ రక్షించగ రావా ॥ 2 ॥ ॥ రక్షించగ ॥

## 576. ఆహా!

మనసంత హాయి అనిపించెగా
మన సాయి నెల్ల ధ్యానించెగా
ధ్యానించగ కనిపించెగా ॥ 2 ॥
పరమాత్మ సాయి కరుణించెగా ॥ మన ॥

ఆహా హాయనిపించెగా
ఆలోచనలె మళ్ళించెగా ॥ 2 ॥

మరిపించెగా తుళ్ళించెగా ॥ 2 ॥
మదిలోన సాయినె ధ్యానించగా ॥ మన ॥

ఆహా! భళారె చిత్రముగా
అపురూపసాయి స్వరూపమేనా ॥ 2 ॥

పొదగంటిగా అర్చించగా
ఆనంద సాయినె దర్శించెగా ॥ మన ॥

ఆహా ఎంతటి వింతయెగా
మన సాయి లీలనె తలుపగా ॥ 2 ॥

తపియించెగా ఆశించెగా ॥ 2 ॥
మదిలోన మళ్ళి చూడాలనెగా ॥ మన ॥





## 577. పట్టనీ నీ పాదం

నిన్నెంతగా మొక్కనీ నన్నె దేవా
నీ పాదములె పట్టనీ నన్నె దేవా

నాకింక దిక్కు నీవెగ దేవా
నాకింత చోటు ప్రసాదించు దేవా

నే పట్టిన పాదం విడువను దేవా
నీ పాదంకడ నే పడివుంట సాయి ॥ నిన్నె ॥

బ్రతుకంత నీ కోసం జీవించని దేవా
బ్రతికేది నీ కోసం అనిపించని దేవా ॥ 2 ॥

నా కింక కోర్కెలు లేవుగా దేవా
మునుముందు నిన్నెప్పుడు కోరద్దు దేవా

నే పట్టిన పాదం విడువను దేవా
నీ పాదంకడ నేపడివుంట సాయి ॥ నిన్నె ॥

సుఖశాంతి పొందెను నీ పాదముల కడ
పదిలంగ కనుగొంట నీ దాసుడైగా ॥ 2 ॥
పాదాలు పూజిస్తూ పడివుంటా దేవా
ప్రతిరోజు నీ పాదం ముద్దాడుతా దేవా

నే పట్టిన పాదం విడువను దేవా
నీ పాదాల కడ నే పడివుంటా సాయి ॥ నిన్నె ॥
ననుదాగిపోని నీ పాదములకడ
నే దూరమూపోని ఈ మాయ యుగముకి
భూగోళమైన శరణన్నె నీ చరణం
ఏ గోళమైన స్మరించేది నీ పాదం
నేపట్టిన పాదం విడువను దేవా
నీ పాదాల కడనే పడివుంటా సాయి

# 578. నా జీవితం

నన్నెంతగ బాధించెనో సాయి
నా జీవితం ఆనాటి జీవితం ॥ 2 ॥

కష్టాల కడలిలోన - కన్నీటి గాథతోన ॥ 2 ॥
కడు భయంకరమైన అజ్ఞాన పొరలతోన ॥ నన్నె ॥

చీకటిలో చిరుదీపం కనిపించెనోగా
చేరువైన కొలది వెలుగెంతో చూపెగా

ఆ వెలుగే నీవని తెలిసేగా సాయి
నా జీవితానికి వెలుగైనదిగ సాయి

నీ మేలిక మరువనిది ఏ జన్మకైనా ॥ 2 ॥ ॥ నన్నె ॥

అజ్ఞాన నిదురలోన కనిపించినావుగా
నా దారి ఏమిటో చూపించినావుగా

ఆ దారియె నీ దారని తెలిసేగా సాయి
నా జీవితానికి మలుపైనదిగా సాయి

నీ మేలిక మరువనిది ఏ జన్మకైనా ॥ 2 ॥ ॥ నన్నే ॥

పలికే వారేలేని ఈ పాడులోకమున
పిలిచిన పలికేనని నిరూపించినావుగా

నీ పలుకే నమ్మి నిలిచానుగ దేవా
మనసారా సాయి అని తలిచానుగ దేవా

నీ మేలిక మరువనిది ఏ జన్మకైనా ॥ 2 ॥ ॥ నన్నె ॥



# 579. ఎటుచూసినా నీవే

ఎటుచూడగా నీవె కనిపించెగ
నే ఎటు చూడగా నీవె కనిపించెగ
సర్వాంతర్యామీ .... శ్రీ సాయి స్వామీ ॥ 2 ॥
సచ్చిదానందా - స్వామీ సమర్థ ॥ ఎటు ॥

కను తెరచినా నీవె కనుమూసినా నీవె
కలలోన నీవె కదిలె రూపమె నీదె ॥ 2 ॥

కరుణాంతరంగ ఆత్మారాముడే నీవె
నా అంతర్యామి సాయినీవె ॥ 2 ॥
సాయి నీవె సాయి నీవె ॥ ఎటు ॥

నేలపైనా నీవె గోడపైన నీవె
అడుగడుగు నీవె అగుపించె రూపమె ॥ 2 ॥

హే దీనబాంధవా ఆది పురుషుడు నీవె
నా దేవ దేవుడుసాయి నీవె ॥ 2 ॥
సాయి నీవె సాయి నీవె ॥ ఎటు ॥

నా ఇంట నీవే నా వెంట నీవె
కనురెప్ప నీవె కునుకైన తీయవె ॥ 2 ॥
హే శిష్టరక్షణ విలక్షణా అవతారా

నా ప్రాణనాథుడే సాయి నీవె
సాయి నీవె సాయి నీవె ॥ ఎటు ॥

# 580. దత్తసాయి

శ్రీపాద వల్లభ - శ్రీనరసింహ
మాణిక్య ప్రభువా - స్వామి సమర్థ ॥ 2 ॥

కలిసినారు ఒకటిగా శిరిడి సాయిగా ॥ 2 ॥
కలియుగ దైవముగా కనిపించెగ సాయిగా ॥ శ్రీ పాద ॥

హరిహర బ్రహ్మముగా అవతరించెగా
అందుకె అంతటి అందం సుందరమెగా ॥ 2 ॥

సుందర శాంతాకారుడు, శ్రీసాయెగా ॥ 2 ॥
సాయి సాక్షాత్తు దత్తాత్రేయుడేగా ॥ శ్రీ పాద ॥

శ్రీ పాదుడు నరసింహుడు మాణిక్యుడు సమర్థుడు
కలసిన శక్తివంతుడు సాయి ఈశ్వరుడు ॥ 2 ॥
ఈశ్వర పరబ్రహ్మమంటే శ్రీసాయెగా ॥ 2 ॥
శ్రీసాయి సాక్షాత్తు దత్తాత్రేయుడేగా ॥ శ్రీ పాద ॥

ఆది పరాశక్తిగా ప్రజ్వలిల్లెగా
అనంతకోటికే దేవుడు అయ్యాడుగా ॥ 2 ॥

కొలువాయె అవధూతలె శ్రీసాయెగా ॥ 2 ॥
శ్రీసాయి సాక్షాత్తు దత్తాత్రేయుడేగా ॥ శ్రీ పాద ॥



# 581. ఆరాధించిన

ఆరాధించినా సాయి ఆరాధించనా ॥ 2 ॥

నా పంచప్రాణాలె నీవె
పరమాత్మ రూపమె నీవె ॥ 2 ॥

పంచేంద్రియాలతో అభిషేకం
నీ నామస్మరణతో అభిషేకం ॥ ఆరాధన ॥

ఆనందభాష్పాలె పుష్పములు
నాకంటి కన్నీరె పన్నీరు ॥ 2 ॥

నీ దివ్య చరణకమలములకు
తలవంచి మ్రొక్కగా అర్చనలె ॥ ఆరాధన ॥

నా భక్తి శ్రద్ధలె పూజలుగా
సాయి ఆరాధనె పరమార్థముగా
నీ దివ్యరూపం తిలకించుటయే
కనుమూసిమ్రొక్కేది ఒక సేవే ॥ ఆరాధన ॥

పులకించె నా ఒళ్ళె నివేదనం
ధ్యానించె మనసెగా తులసిదళం ॥ 2 ॥

నీ దివ్య నామమె స్మరియించుట
నిత్య పూజలె నీకుగా ఓ దేవా ॥ ఆరాధన ॥

## 582. ప్రశ్న (సాయిని ప్రశ్నించడం)

ఏవయ్య సాయి - ఇంత విడ్డూరము ఏమి ॥ 2 ॥
కాలుపైన కాలువేసుకుని కూర్చొని చూస్తున్నావేమి
నీ మౌనానికి అర్థమేమి ॥ 2 ॥ ॥ ఏవయ్య ॥

మానవజన్మమె మహత్తరము అంటివి
మానవులెల్ల మహాత్ములె అంటివి ॥ 2 ॥
మానవులంతా మారెగ
నరకాన్ని చూపెగ
దివినుండి భువికి నరకాన్ని దించెగా
నరకాన్ని దించెగా

॥కాలుపైన కాలు వేసుకొని కూర్చొని చూస్తున్నావేమి
నీ మౌనానికి అర్థమేమి ॥ 2 ॥ ॥ ఏవయ్య ॥

ధర్మమె నడిచెనా నాల్గు పాదాలతో
నరులె నరికె పాదాలే ఏనాడో ॥ 2 ॥
నీతిలేని అవినీతులె రాజ్యాలేలెగా
రామరాజ్యం మారె రాబందురాజ్యంగా
రాబందు రాజ్యంగా

॥కాలుపైన కాలు వేసుకొని కూర్చొని చూస్తున్నావేమి
నీ మౌనానికి అర్థమేమి ॥ 2 ॥ ॥ ఏవయ్య ॥

శ్రద్ధా భక్తి మారె వ్యాపారమయ్యెగా
మంచి నశించెగా దుర్మార్గమె గెలిచెగా ॥ 2 ॥



మానవత్వం వుంటె వెలవేసినారుగా
ధనమున్నా చాలట దైవమిక
ఎందుకట ॥ 2 ॥

దైవమింక ఎందుకట

॥కాలుపైన కాలు వేసుకొని కూర్చొని చూస్తున్నావేమి
నీ మౌనానికి అర్థమేమి ॥ 2 ॥ ॥ ఏవయ్య ॥

కలియుగ మింతేనా
నరులె అసురులేనా
శాంతినె హతమార్చె
నరులె నరహంతకులా ॥ 2 ॥

నరనరాలలోన భక్తి లేనేలేదుగా
నరదేహము అంత స్వార్థముతో నిండెగా ॥ 2 ॥
స్వార్థముతో నిండెగా
॥కాలుపైన కాలు వేసుకొని కూర్చొని చూస్తున్నావేమి
నీ మౌనానికి అర్థమేమి ॥ 2 ॥ ॥ ఏవయ్య ॥

# 583. 15 పుష్పాలు

ఒకటవ పుష్పం సాయికీ
రెండవ పుష్పం సాయికి
మూడవ పుష్పం సాయికీ
మూడు మూర్తుల సాయికీ

ప్రతినామానికి ఒక పుష్పం
ప్రతిసారి సాయంటు ॥ 2 ॥

శతనామావళి పూజలు చేస్తే
ఎంత ఆనందమో
మరి ఎంత అనుభూతియోగా

నాల్గవ పుష్పం సాయికీ
ఐదవ పుష్పం సాయికి
ఆరవ పుష్పం సాయికి
ఏడవ పుష్పం సాయికీ

ఏడురోజులె గడిచెనని
గురువారం వచ్చెనని
సద్గురు సాయిని స్వాగతం పలుకుతె

ఎంత ఆనందమో
మరి ఎంతటి అనుభూతియోగా

ఎనిమిదో పుష్పం సాయికీ
తొమ్మిదవ పుష్పం సాయికి



పదో పుష్పం సాయికీ
పదుకొండవ పుష్పం సాయికి

పందకొండు వత్తుల హారతితో
పలురకరకాల ఫలములతో
పువ్వులతో నవ్వులతో
సద్గురుసాయికి స్వాగత పలికితె
అనుభూతియోగా – ఎంత ఆనందమో

పన్నెండవ పుష్పం సాయికి
పదమూడవ పుష్పం సాయికి
పదునాల్గవ పుష్పం సాయికి
పదిహేనవ పుష్పం సాయికి

15వ అధ్యాయమునె
ప్రతిరోజు పఠియించి
సాయి సచ్చరిత పారాయణలో
సద్గురుసాయికి స్వాగతం పలికెతె
ఎంత ఆనందమో మరి ఎంతటి అనుభూతియోగా
ఎంత ఆనందమో

# 584. సమాధానం (సాయి జవాబు)

ఎన్నెన్ని ప్రశ్నలింక వేసినా
నా సమాధానం ఒకటె

నమ్ముకొమ్మన్నా నిన్నె

రాజాధిరాజు నేను యోగిరాజు నేను
అఖిలాండకోటికె పరమాత్ముడనె నేను ॥ 2 ॥

ఐన రాయిపైన కూర్చున్న రాజ్యాలే కోరకున్న
కాలుపైన కాలేసి జరిగేది చూస్తున్నా ॥ ఎన్నెన్ని ॥

లోకమంత మారిన మారను నేను
మారె లోకానికి భయపడకు
నన్ను నమ్మి నిలబడు

దివినుండి భువికి నరకాన్నిదించిన
నరులెల్ల అసురులై నరకాన్ని చూపినా ॥ 2 ॥

ఐనా పరమాత్మను నేనున్నా
నేనుండగ భయమేల ॥ ఎన్నెన్ని ॥

ధర్మాన్నె హతమార్చెవారున్న
నీవు ధర్మాన్నె పాటించు
ధర్మరక్షకుడ నేనున్నా

అవనీతులె రాజ్యాలు ఏలుతున్నగాని
అమాయకుల నాదుకొనె వాడిని నేనున్నా ॥ 2 ॥



ఓర్పునే పెంచుకో సహనాన్నె వుంచుకో ॥ 2 ॥ ॥ ఎన్నె ॥

నువ్వు నమ్మిన భక్తినే విడువకుమా

భక్తితోనె జయించుమా
దైవమున్నాడని చూపు

ధనమున్న లేకున్నా నన్ను నీవు వదలకు
సమయానికి ఆదుకొనెవాడిని నేనేగా ॥ 2 ॥

కలికాలమెయైనా మరి ఏ కాలం ఐనా
కనిపెట్టేవాడిని నేనేగా నీకుగా

## 585. తలువగనె కన్నీరు

తలువగనె కన్నీరు కారెగా
నిను తలువగనె కన్నీరు కారెగా
తలచి తలచి నను తనివి తీరదుగా
సాయి రూపమెల్ల ధ్యానించగా
సాయి నామమెల్ల స్మరియించగా
సాయినామమె వినిపించగా
సాయి చిత్రమె కనిపించగా ॥ తలువగనె ॥

సాయి నడిచిన నేల చూడ
సాయి తిరిగినా తోట చూడ
సాయి మెచ్చిన గురుస్థానం చూడ
సాయి నిలిచిన మసీదు చూడ
కన్నీరు కారె చూడగా – తలువగ కన్నీరు కారె చూడ ॥ తలువగనె ॥

సాయి వెలిగించిన ధుని చూడ
సాయి పూలు వేసిని బావి చూడ
సాయి నిదురించిన చావడి చూడ
సాయి కూర్చున్న రాయిని చూడ
కన్నీరు కారె చూడగా – తలువగ కన్నీరు కారె చూడ ॥ తలువగనె ॥

సాయి కొలువున్న మందిరం చూడ
సాయిని చూడవచ్చిన భక్తుల చూడ
సాయి నిదురించిన సమాధిని చూడ
సాయి సమాధిని కప్పిన పూల చూడ
కన్నీరు కారె చూడగా – తలువగ కన్నీరు కారె చూడ ॥ తలువగనె ॥



## 586. నా హృదయం (శిరిడీ)

నిన్ను స్మరియించే నా స్వరమునకే
మనసారా అభివందనము
సాయిని తలిచే నా హృదయముకే
మరి ఒకసారి వందనము

ఓ సాయీశ శిరిడినివాసా
నా హృదయమె ఒక శిరిడియేగా ॥ 2 ॥

ఎదుట నీ రూపం చూసిన ఆనందం
నీ చరణానికె పాదాభివందనం ॥ 2 ॥

నీ చరణములె నమ్మినవారి
ఆ సాధకులకె వందనము

ఓ సాయీశ శిరిడినివాసా
నా హృదయమె ఒక శిరిడియేగా ॥ 2 ॥
పలికె నామం పరమాత్మునినామం
ఆ నామానికి మరియొక వందనము ॥ 2 ॥
సాయికోటినె వ్రాసేవారి పాదాలకె నా వందనము ॥ నిను ॥

ఓ సాయీశ శిరిడి నివాసా
నా హృదయమె ఒక శిరిడియేగా ॥ 2 ॥

సచ్చరితామృతం చదివిన సుకృతం

ఆ చరితముకె నా హృదయాంజలి ॥ 2 ॥

సాయి చరితం తీర్చినవారి
పాదాలకే నా వందనము

ఓ సాయీశ శిరిడినివాసా
నా హృదయమె ఒక శిరిడియేగా ॥ 2 ॥ ॥ నిను ॥

## 587. సాయినారాయణ

గోవింద సాయి గోవింద సాయి
సాయి నారాయణ ॥ 2 ॥

నారాయణ సాయి నారాయణ సాయి
సాయి నారాయణ ॥ 2 ॥

శ్రీహరి సాయి శ్రీ హరి సాయి
శ్రీ సాయి హరి ॥ 2 ॥

రంగసాయి శ్రీరంగసాయి
పాండు రంగ సాయి ॥ 2 ॥

మాధవసాయి మాధవ సాయి
సాయి మాధవ ॥ 2 ॥

కేశవసాయి కేశవసాయి
సాయికేశవ ॥ 2 ॥
శ్రీనివాస సాయి శ్రీనివాస సాయి
సాయి నివాస ॥ 2 ॥



వాసుదేవ సాయి వాసుదేవ సాయి
సాయి వాసుదేవ ॥ 2 ॥

పద్మనాభసాయి పద్మనాభసాయి
సాయి పద్మనాభ ॥ 2 ॥

పండరినాథ పండరినాథ
శిరిడినాథ ॥ 2 ॥

దామోదర సాయి దామోదర సాయి
సాయి దామోదర ॥ 2 ॥

దత్తాత్రేయ సాయి దత్తాత్రేయ సాయి
సాయి దత్తాత్రేయ ॥ 2 ॥

## 588. సాయిమాత ( మా అమ్మ)

సాయిమాత సాధుమాత
సాధకులు జగన్మాత

జననీ జనకులేగ సాయి ॥ 2 ॥
జగము నేలె ఈశ్వర సాయి ॥ సాయి ॥

సద్గురువేగా గురుమాత
మాయని మమత చూపె మాత ॥ 2 ॥

ప్రేమకు మారు పేరే మాత ॥ 2 ॥
కరుణ తల్లియె సాయీమాత ॥ సాయి ॥

ద్వారకమాయి దయమాత
తారతమ్యమె ఎరుగని మాత ॥ 2 ॥

తల్లీ దైవం ఒకటన్న రూపం ॥ 2 ॥
మాతృమూర్తియె సాయి మాత ॥ సాయి ॥

శిరిడిమాత శక్తిమాత
ఆది అనంతానికే మాత ॥ 2 ॥

గురువు దైవం ఒకటైన మాత ॥ 2 ॥
మాతేశ్వరి శ్రీసాయిమాత ॥ సాయి ॥



## 589. మాధవుడు (శ్రీసాయె)

మానవకోటికె మాధవుడు శ్రీసాయినాథుడె దేవుడు
దేవుడు - దేవుడు - దేవుడూ ॥ 2 ॥
ఈ దేవుడు దయగల దేవుడు ॥ మానవ ॥

కోటి జీవులకు ఒకడే
ఓదార్చె దేవుడు అతడే
కోటిసమస్యలకొకడె
తీర్చె భగవానుడె అతడె

అనంతమైన జగమునె
పరిపాలించె ఆ దేవుడె
దేవుడు - దేవుడు - దేవుడూ ॥ 2 ॥
ఈ దేవుడు దయగల దేవుడు ॥ మానవ ॥

దేవ దేవుడు ఒకడే
దీవించేవాడు అతడే

దారిచూపేది ఒకడే
శరణంటె పలికేది అతడే

బ్రహ్మాండమంత అతనిదే
ఆ దేవుడె అందరి దేవుడె
దేవుడు - దేవుడు - దేవుడూ ॥ 2 ॥
ఈ దేవుడు దయగల దేవుడు ॥ మానవ ॥

దీనదయాళుడు ఒకడే
మానవులకు దేవుడు అతడే
అందరి దేవుడు అతడే
అల్లామాలిక్ శ్రీసాయే

ఆర్తిగ పిలిచిన పలికే
పరమాత్ముడు ఒకడే సాయి
దేవుడు – దేవుడు – దేవుడూ ॥ 2 ॥
ఈ దేవుడు దయగల దేవుడు ॥ మానవ ॥

## 590. అనాలి వినాలి (నామం)

అనాలి  నామం వినాలి నామం
సాయీ నామమే శ్రీసాయినామమే

ఏ వేళలోనైన ఏ వారికైనా
శాంతి ప్రసాదించె అదే నామమేగా ॥ అనాలి ॥

ఒంటరినైనా ఓటమిలోనైన
ఓదార్చు నామమే శ్రీసాయినామమే

స్మరియిస్తే శాంతం – మరిచేవు కర్మ
కర్తవు కావని కర్తయె సాయని

తెలిసేగ తెరిచేగ నీ కనులేగా ॥ అనాలి ॥
కన్నీటిలోన కడుబాధలోన



వెన్ను తట్టె నామమే శ్రీ సాయినామమే
స్మరియస్తే శాంతం మరిచేవు దుఃఖం
నాది ఏదిగ అంతా సాయెగా

తెలిసేగ తెరిచేగ నీ కనులేగా ॥ అనాలి ॥
ఆనందానికి ఆరోగ్యానికి
శరణన్న నామమే శ్రీసాయినామమే

ఆనందానికి ఆరోగ్యానికి
శరణన్న నామమే శ్రీసాయినామమే

స్మరియిస్తే శాంతం – కనిపించు స్వర్గం
సాయి స్మరణమె ఒకటే ధ్యేయం

తెలిసేగ తెరిచేగా నీ కనులేగా ॥ అనాలి ॥

# 591. బహుపరా

సాయి సాయి - సాయిదేవ
దేవ దేవ - బహుపరా ॥ 2 ॥

ఈశ్వరా నమామీశ్వర ॥ 2 ॥
ఈశ్వరేచ్ఛ నీవేగా ॥ సాయి ॥

శిరిడిపుర శంభోనాథ
శంకరా అభయంకరా ॥ 2 ॥

నాద బ్రహ్మ నటరాజా ॥ 2 ॥
ప్రణవనాథ పార్వతీశ ॥ సాయి ॥

కండోబా భవానీనాథ
కాలభైరవ సాయి ॥ 2 ॥

నాగజట ఝూటధారి ॥ 2 ॥
హరహర శ్రీశంభోసాయి ॥ సాయి ॥

జ్యోతిర్లింగ జంగమయ్య
ఊధిదాత బైరాగీ ॥ 2 ॥

భోళనాథ సాయినాథ ॥ 2 ॥
పరమ పురుష ఈశ్వరా



# 592. మంత్రపుష్పం

మంగళ హారతులె గోనుమా
కర్పూర హారతులె గైకొనుమా ॥ 2 ॥

నీ నామం స్మరియిస్తే
మంత్ర పుష్పమేగ ఓ సాయి ॥ 2 ॥

బాబా అనుకున్నామో లోకానికే రక్షయేగా ॥ 2 ॥
॥ మంగళ ॥

హృదయం నీకై అర్పించితి
నా హృదయం నీకై అర్పించితి

నా హృదయమె నివేదనం
ఈ దేహ ధ్యేయం నీ స్మరణం

నా స్మరణం ఆలకించుమా
నీ చేతి కరుణ చూపించుమా ॥ మంగళ ॥

అందెన హారతి ఓ సాయి
ఆనంద నీరాజన సాయి
ఈ నిరీక్షణయె నీ కోసం
అనుక్షణం చూసె నా కనులె సాక్షి

ఆవేదన ఆలకించుకోమా
నీ ప్రేమసాగరం పొంగించవా ॥ మంగళ ॥

నీరాజనకోరె నిరాండబరి
సిరులను కోరవుగ యోగిపుంగవా
మనసున చూసె మా మంచి దేవా
నా మనసున ఆత్మ నీవె సాయి

ఆత్మదర్శనం కోరితిగా
నా కోరికనె మన్నించుమా ॥ మంగళ ॥

## 593. కాకాడారతి

వేలవేల దీపాలతో రేయంతా వెలిగించి
ద్వారకామాయినె దండలతో నింపి

నా స్వామి సాయి పాదములె పట్టి
సాయి నామస్మరణతో మేలుకొని

మేలుకొలుపు పాడాలి నా సాయికి
కాకాడారతినె ఇవ్వాలి నా సాయికి ॥ వేల వేల ॥

చమురునిండుకున్నా
నా కున్నాడుగ సాయిగా

సాయినామం స్మరియిస్తే
దీపాలె వెలిగెగా

నమ్ముకున్నవారికి నమ్మినంతగ



సాయిచూపెగ లీలలె ఇది నిజముగా

మేలుకొలుపు పాడాలి నా సాయికి
కాకడారితినె ఇవ్వాలి నా సాయికి ॥ వేల ॥

గాలివాన రావాలన్న
సాయి ఆజ్ఞ కావాలిగ

సాయినామం స్మరియిస్తే
ప్రళయానికె భయమేగా

పట్టుకున్న పాదాలే రక్షయేగా
సాయిచరణాలె అందరికి శరణమేగా

మేలుకొలుపు పాడాలి నా సాయికి
కాకాడారతులనె ఇవ్వాలి నా సాయికి ॥ వేల ॥

నిదురనె మరవాలిగ
ఎదురుగ నిలవాలిగ
స్మరియించె నామం వదలకుండాలిగా

మెలుకువతో సాయి నన్ను చూడాలిగా
సాయి నా హారతినె అందుకోవాలిగా

మేలుకొలుపు పాడాలి నా సాయికి
కాకాడారతినె ఇవ్వాలి నా సాయికి ॥ వేల ॥

# 594. ఆవోసాయి

వేల జనులకోసం వెలిసినావు దేవా
మహారాష్ట్రలోన శిరిడిపురములోన

ఆవో సాయి అన్నా మహల్సాతో
శ్రీసాయిగ మారిన మహాత్ముడా

నాటినుండి నేటిదాకా నీ లీలలేగా
అనంతమైన శక్తి నీవే సాయినాథా

సాయినాథా ... సాయినాథా... ॥ 2 ॥ ॥ వేల ॥

చాంద్‌పాటిల్‌తోనా శిరిడీ చేరినావుగా
వేపచెట్టు నీడలోన ధ్యానం చేసావుగా

గురుస్థానమై సద్గురువే నీవై
గురు శుక్ర వారమున ధూపం వేసిన

కోరిన వరములెల్ల కొంగున ముడివేసి
నీ చుట్టు తిరిగినారో కోర్కెలన్ని తీరెగా

సాయినాథా... సాయినాథా ॥ 2 ॥ ॥ వేల ॥

శ్యామాకె మామవట - నానాకి దేవుడట
దీనులకె తల్లివట - అనాథులకె తండ్రివంటి

మసీదుమాయి ద్వారకామాయివై
రోగనిరోధానికె ఊధియె - ఔషధమై



నాడు వెలిగించిన ధుని
నేటికి వెలిగేనుగా

వేలజనుల కష్టాలే ధునిలోన కాలేగ
సాయినాథా.... సాయినాథా.... ॥ 2 ॥॥ వేల ॥

భిక్షాటన చేసినావు దక్షిణనె అడిగినావు
దానమునె చేసినావు పరమార్థమునె చూపినావు
పండరీపురి పాండురంగ సాయివై
మురళీధారి చక్రధారి కృష్ణుడవై
నీ సమాధి నుండి సమాధానం పలికావు
నిన్ను నమ్మినోళ్ళ ఇంట నీవే వున్నావు

సాయినాథా ... సాయినాథా... ॥ 2 ॥॥ వేల ॥